


www.voodyam.com
Estd :1999


# వుదయం

గురువారం, అక్టోబర్ 23, 2025 | గుంటూరు | సంపుటి : 12 | సంచిక : 249 | వెల : రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM TELUGU DAILY

/VOODAYAM Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




# ఆక్వా రంగ అభివృద్ధికి మంత్రి లోకేష్ కృషి అభినందనీయం



అమరావతి ,అక్టోబర్ 22(వుదయం ప్రతినిధి): రాష్ట్ర ఆక్వా రంగాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లేందుకు మంత్రి

- ఆస్ట్రేలియాతో ఆక్వా బంధం ఏపీ రైతులకు కొత్త అవకాశాలకు నాంది
- ఏపీ ఆక్వా ఉత్పత్తుల నాణ్యత పెంపు, ఎగుమతులకు మంత్రి లోకేష్ ప్రాధాన్యం
- అమెరికా అధిక సుంకాల నేపథ్యంలో కొత్త అంతర్జాతీయ మార్కెట్లు అన్వేషించే లోకేష్ దృష్టి ప్రశంసనీయం
- ఆస్ట్రేలియాలో ఏపీ ఆక్వా రైతుల అభివృద్ధి దిశగా మంత్రి లోకేష్ ఆలోచనలకు మంత్రి అచ్చెన్నాయుడు అభినందనలు

నారా లోకేష్ చేస్తున్న కృషి అభినందనీయం అని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఆస్ట్రేలియాతో ఆక్వా బంధం కొత్త అవకాశాలకు నాంది కానుందని ఆయన అన్నారు. అమెరికా విధించిన అధిక సుంకాల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఏపీ ఆక్వా ఉత్పత్తులకు కొత్త మార్కెట్లు కల్పించాలనే లోకేష్ దూరదృష్టి ప్రశంసనీయం అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఏపీ ఆక్వా రైతుల అభివృద్ధి దిశగా ఆలోచించిన మంత్రి లోకేష్ నిబద్ధతను ఆయన అభినందించారు. ఆక్వా ఉత్పత్తుల నాణ్యత పెంపు, నిల్వ సామర్థ్యం, ప్రాసెసింగ్, కోల్డ్ చైన్, ప్యాకేజింగ్ రంగాల్లో ఆధునిక సాంకేతికతకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల రైతులకు లాభం చేకూరుతుందని తెలిపారు.ఏపీ సీ ఫుడ్ బ్రాండ్‌కి అంతర్జాతీయ గుర్తింపు తేవాలన్న మంత్రి లోకేష్ సంకల్పం రాష్ట్రానికి గౌరవం తెస్తుందని అన్నారు. రాష్ట్రానికి 1,000 కిలోమీటర్ల విస్తీర్ణం గల సముద్రతీరం ఆక్వా పరిశ్రమకు బలమైన ఆధారమని, ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడంలో ప్రభుత్వం చురుకుగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధి, పరిశోధన, సాంకేతిక రంగాల్లో మంత్రి లోకేష్ చూపుతున్న ప్రగతిశీల ఆలోచనలను ప్రశంసిస్తూ, వెస్ట్రన్ సిడ్నీ వర్సిటీతో సంయుక్త పరిశోధన కార్యక్రమాలకు తీసుకుంటున్న చర్యలు ఆహ్వానించదగినవని అన్నారు. రైతులకు స్మార్ట్ ఫార్మింగ్ టెక్నాలజీ అందించే చర్యలు ప్రశంసనీయం అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం పెట్టుబడుల వర్షం కురుస్తోందని, ఆక్వా రంగం అభివృద్ధి ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.




## కడప జైలుకు వచ్చిన ఎన్ఐఏ అధికారులు.

కడప, అక్టోబర్ 22, (వుదయం ప్రతినిధి) : రాయచోటిలో అరెస్ట్ అయినటువంటి ఉగ్రవాది అబూబకర్ భార్య సైరాబానును పీటీ వారెంట్‌పై వారం రోజుల కస్టడీకి అధికారులు తీసుకుని వెళ్లారు.జూల్కె 1వ తేదీన రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధికి, మహమ్మద్ అలీని ఐబీ తమిళనాడు అధికారులు అరెస్టు చేశారు. అంతేకాకుండా ఇద్దరు ఉగ్రవాదుల భార్యలను అరెస్ట్ చేసి కడప జైలుకు పోలీసులు తరలించారు. కడప జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్న అబూబకర్ సిద్ధికి భార్య సైరాబాను, మహమ్మద్ అలీ భార్య షమీం ను బుధవారం అబూబకర్ సిద్ధికి భార్య సైరాబానును కస్టడీకి తీసుకున్న ఎన్ఐఏ అధికారులు అంతేకాకుండా సైరాబానును విజయవాడకు ఎన్ఐఏ అధికారులు తీసుకెళ్లారు.

## లాజిస్టిక్స్ రంగం అభివృద్ధికి ప్రణాళికలు

**– దుబాయ్ పర్యటనలో సీఎం చంద్రబాబు**

అమరావతి:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు యూఏఈలో తన తొలిరోజు పర్యటన ప్రారంభించారు. దుబాయ్‌లోని భారత కాన్సుల్ జనరల్ సతీష్ కుమార్ శివన్, అబుదాబీలోని డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ అమర్నాథ్‌లతో సమావేశమయ్యారు. ప్రధాని మోదీ చొరవ వల్లే దేశంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని సీఎం అన్నారు. భారతదేశం బ్రాండ్‌ను.. ప్రధాని ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారని ప్రశంసించారు. ప్రధాని మోదీ పర్యటించినన్ని దేశాలు మరే ఇతర ప్రధాని పర్యటించలేదని చెప్పారు.రెండు దేశాల మధ్య వాణిజ్యం – పెట్టుబడులు పెరగడానికి ప్రధాని కృషే కారణమని కొనియాడారు. దుబాయ్ సహా యూఏఈ దేశాల్లోని వివిధ రంగాలకు చెందిన సంస్థలు, ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై ఈ భేటీలో చర్చించారు. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్, పెట్రో కెమికల్స్, పోర్టులు, లాజిస్టిక్స్, ఏవియేషన్, ఇండస్ట్రియల్ పార్కులు, రియల్ ఎస్టేట్, డేటా సెంటర్లు, ఆతిథ్య రంగం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను చంద్రబాబు వారికి వివరించారు. ఆంధ్రప్రదేశ్ కు ఉన్న 1054 కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపట్టినట్టు వెల్లడించారు. ఏపీలో లాజిస్టిక్స్ రంగాన్ని అభివృద్ధి చేసేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్టు తెలిపారు. యూఏఈలోని వివిధ దేశాలకు చెందిన సావరిన్ ఫండ్స్ నుంచి ఏపీలో పెట్టుబడులు పెట్టే అంశంపై ప్రత్యేకంగా చర్చించారు.

# తునిలో మైనర్ బాలికపై అత్యాచారయత్న ఘటనపై "మహిళా కమిషన్" సీరియస్

- ఆ కీచకుడి భరతం పట్టండి..
- కాకినాడ ఎస్పీని కోరిన మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ
- బాలికల భద్రతకు విరుద్ధంగా పనిచేస్తే ఏ స్థాయివారైనా వదలొద్దంటూ ఆదేశాలు



అమరావతి ,అక్టోబర్ 22(వుదయం ప్రతినిధి): కాకినాడ జిల్లా తునిలో మైనర్ గురుకుల విద్యార్థినిపై జరిగిన అత్యాచారయత్న ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బంధువునంటూ విద్యార్థినిని పాఠశాల నుంచి తోటల్లోకి తీసుకెళ్ళి వేధించిన కీచకుడి ఉదంతం బుధవారం సోషల్ మీడియాలో దుమారం రేగింది. దీనిపై తక్షణమే స్పందించిన మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ కాకినాడ జిల్లా ఎస్పీతో ఫోన్ లో మాట్లాడారు. ఆ కీచకుడి భరతం పట్టాలని కోరారు. ఈ ఉదంతంపై కమిషన్ సుమోటోగా కేసును స్వీకరిస్తున్నట్లు కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ చెప్పారు. కేసు దర్యాప్తును వేగవంతంగా నిర్వహించాలని, నిందితుడిపై పోక్సో చట్టం కింద కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మైనర్ బాలికలపై ఇలాంటి హేయమైన చర్యలకు పాల్పడిన ఏ స్థాయి వారైనా వదలకుండా కఠినంగా శిక్షించాల్సిందేనని చెప్పారు. బాధిత బాలికకు తక్షణ రక్షణ, వైద్య సహాయం, చట్టపరమైన మద్దతు అందించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి ఆదేశాలు జారీ చేశారు. ఘటనపై పూర్తి నివేదికను 48 గంటల్లోగా కమిషన్‌కు సమర్పించాలంటూ జిల్లా పోలీసు శాఖకు నోటీసు జారీ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా గురుకుల పాఠశాలల్లో భద్రతా చర్యలను కఠినతరం చేయాలని రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సొసైటీ( ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఈఐఎస్)కు లేఖల ద్వారా సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా రాయపాటి శైలజ మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు, బాలికల భద్రతకు విరుద్ధమైన ఏ చర్యలైనా కమిషన్ సహించదని, నిందితులకు కఠినమైన శిక్ష విధించేలా న్యాయ ప్రక్రియను పర్యవేక్షిస్తామని ఆమె స్పష్టం చేశారు.

## ప్రభుత్వ కార్యక్రమాలపై 75.1 శాతం ప్రజలు సంతృప్తి

**మంత్రి పార్థసారథి**

అమరావతి: కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రానికి రూ. 7.65 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి అన్నారు. పరిశ్రమల ఏర్పాటు ద్వారా 7.28 లక్షల ఉద్యోగాలను కల్పించినట్లు తెలిపారు. అమరావతిలో మంత్రి మీడియాతో మాట్లాడారు."ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు ఆర్టీజీఎస్ ద్వారా ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటున్నాం. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై 75.1 శాతం ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని సర్వేలో తేలింది. ఇప్పటి వరకు పట్టణ ప్రాంతాల్లో 50 వేల ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. మరిన్ని ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అర్బన్ ప్రాంతాల్లో వచ్చే నెల 5 వరకు అర్హుల ఎంపిక ప్రక్రియ కోసం సర్వే చేపడుతున్నాం. పట్టణాల్లో ఇళ్లు లేని పేదలు వచ్చేనెల 5వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చు

ప్రభుత్వంలో ఎక్కడైనా, ఏదైనా తప్పు జరిగినప్పుడు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అనడంలో తప్పులేదు. కొన్ని పత్రికలు కావాలనే తప్పుడు రాతలు రాస్తున్నాయి. ప్రైవేటు మెడికల్ కళాశాలల్లో పీపీపీ విధానం అమలుపై వైకాపా నిరసనలను తీవ్రంగా ఖండిస్తున్నాం" అని మంత్రి పార్థసారథి అన్నారు.



వుదయం

గురువారం, అక్టోబర్ 23, 2025

## కొమరం భీమ్ పోరాట స్ఫూర్తితో ఆదివాసి హక్కుల సాధన కోసం పోరాటాలు కొనసాగించాలి.




చింతూరు , అక్టోబర్ 22 వుదయం న్యూస్ : ఏజెన్సీలోని ఆదివాసీలు హక్కులు కాపాడుకోవడం కోసం ఆదివాసి పోరాటయోధులు జల్ జంగిల్ జమీన్ హమారా నినాద సృష్టికర్త కొమరం భీమ్ పోరాట స్ఫూర్తితో హక్కుల సాధన కోసం ప్రతి ఆదివాసీ ఉద్యమించాలని సిపిఎం జిల్లా నాయకులు సిసం సురేష్ పిలుపునిచ్చారు. బుధవారం నాడు చింతూరు పార్టీ కార్యాలయంలో అమరజీవి ఆదివాసి ఉద్యమ నాయకుడు కొమరం భీమ్ 125వ జయంతిని పురస్కరించుకుని కొమరం భీం చిత్రపటానికి మండల సీనియర్ నాయకులు మడకం చిన్నయ్య పూలమాల వేశారు అనంతరం పాల్గొన్న కార్యకర్తలను ఉద్దేశించి జిల్లా కమిటీ సభ్యులు సిసం సురేష్ మాట్లాడుతూ ఉమ్మడి అదిలాబాద్ ఆసిఫాబాద్ జిల్లా జోడేఘాట్ ప్రాంతంలో 1901లో జన్మించిన కొమరం భీమ్ ఆనాడు బ్రిటీష్ ప్రభుత్వం నైజాం ప్రభుత్వం ఏజెన్సీలోని ఆదివాసులపై చేస్తున్న దుర్మార్గపు దోపిడీలపై ప్రజలను ఐక్యం చేసి పోరాటం చేసిన మహా నాయకుడు ఏజెన్సీ ప్రాంతంలోని జల్ జంగిల్ అమరా అంటూ బ్రిటిష్ నైజాం సర్కార్లు గడగడ లాడించి ఆదివాసులు హక్కుల కోసం నినదించిన నాయకుడు అని అన్నారు. పాలకులు ఏజెన్సీ ప్రాంతంలోని ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ పెద్దలకు దోచి పెట్టాలని ఏజెన్సీ ప్రాంతంలోని సహజ వనరులను చట్టాలకు విరుద్ధంగా కట్టబెడుతున్నారని అంతేకాకుండా ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించే దాంట్లో సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తూ ఏజెన్సీ చట్టాలను నీరుగా చర్యలు చేపట్టారని మన హక్కుల సాధన కోసం పోరాటయోధుడు కొమరం భీమ్ ఆశయాల సాధనకై పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు పోడియం లక్ష్మణ్ రమేష్ కారం మనోజ్, కూర సత్యనారాయణ, కలుముల ముత్తయ్య , కట్టం బాబురావు, నాగేశ్వరరావు, జానీ, కట్టం గంగమ్మ, సింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ముున్సిపల్ కార్మికుల ధర్నా




కర్నూలు అక్టోబర్ 22 వుదయం న్యూస్ బ్యూరో: ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర సమితి పిలుపుమేరకు సమ్మె సన్నాహక దశల వారి ఆందోళన కార్యక్రమాలలో భాగంగా కర్నూల్ నగర పాలక సంస్థ ప్రజా ఆరోగ్య విభాగంలో పనిచేయుచున్న పారిశుద్ధ కార్మికులు ఏఐటియుసి కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఉదయం కర్నూల్ నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పులగం మద్దిలేటి అధ్యక్షతన వహించారు. ధర్నా అనంతరం నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణకు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప మాట్లాడుతూ ప్రజలకు ఉచితలను ,పథకాలను , అందించడంలో ముందున్న రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలపై శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలన్నారు. మరణించిన అవుట్సోర్సింగ్ కార్మికుల స్థానంలో వారి పిల్లలకు ఔట్సోర్సింగ్ విధానంలో పనుల్లోకి తీసుకోవాలన్నారు. మరణించిన కార్మికులకు ఎక్స్గ్రేషియా డబ్బును తక్షణం విడుదల చేయాలన్నారు. 12వ పిఆర్సి ని ప్రకటించి మధ్యంతర భృతి ని 30% ప్రభుత్వం ఇవ్వాలన్నారు. నగర విస్తీర్ణాన్ని బట్టి కార్మికుల నిష్పత్తిని పెంచాలన్నారు. పర్మనెంట్ కార్మికులకు పెండింగ్ బకాయిలు సత్వరం విడుదల చేయాలన్నారు. ఈనెల 25న బైకు ర్యాలీలు, 27న ఆర్జెడి కార్యాలయం ముట్టడి, 29 ,30వ తేదీలలో విజయవాడ సిడిఎంఏ కార్యాలయం ఎదుట దీక్షలలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు.. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటియుసి నగర సెక్రెటరీ జి చంద్రశేఖర్ , ఉప ప్రధాన కార్యదర్శి ,టి. రామాంజనేయులు , బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు నల్లన్న, మున్సిపల్ నాయకులు మాణిక్యం, ఎల్లప్ప, ఏసన్న, సాలు, బాబూలాల్ స్వాములు, సయ్యద్ భాష బాలరాజు ,సునీత ,లక్ష్మీదేవి, మహేశ్వరి, రామేశ్వరీ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు, మత్స్యకారులకు సూచనలు

### ♦ మత్స్యశాఖ అధికారుల సూచనలు

నెల్లూరు, అక్టోబరు 22, వుదయం న్యూస్:భారీ వర్షాల కారణముగా ఆక్వారైతులకు, సముద్ర మత్స్యకారులకు నష్టాలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు భారీ వర్షాలు, అల్పపీడనముల వలన సంభవించే ఈదురు గాలులతో కూడిన వర్షాలకు తీసుకొనవలసిన జాగ్రత్తలను నెల్లూరు మత్స్యశాఖ, వారు ఈ క్రింది విధముగా సూచించినారు. సముద్ర మత్స్యకారులకు సూచనలు:సముద్రములో ఉద్రిక్తత, అలల తీవ్రత అధికముగా ఉన్నప్పుడు వాతావరణ శాఖ సూచనలను ఎప్పటి కప్పుడు తెలుసుకుంటూ వేటకు వెళ్లవలెను. వేట నిలుపుదల హెచ్చరికలు జారీ అయినచో మత్స్యకారులు తమ తను వలలను, తెప్పలను సురక్షిత ప్రాంతాలకు తరలించవలెను. పెద్దబోట్లును కృష్ణపట్నం, జువ్వలదిన్నె హార్బర్ల యందు నిలుపుకొనవలెను. గాలులు, భారీ వర్షములు ఉన్నప్పుడు రేకు షెడ్డులు, గుడిసెలలో ఉండరాదు, సైక్లోన్ షెల్టర్ లకు వెళ్లవలెను. కిరసనాయిలు దీపాలు, లాంతర్లు, ఛార్జింగ్ లైట్లు, సరిపడ త్రాగునీరు, వంట గ్యాసు, వంట దినుసులు నిల్వ చేసుకొనవలెను. ఎప్పటికప్పుడు సాగర మిత్రలు, గ్రామ మత్స్య సహాయకులు, రెవెన్యూ, మెరైన్ పోలీసు శాఖ వారి సలహాలు సూచనలను పాటించవలెను.ఆక్వారైతులకు సూచనలు:భారీ వర్షాలకు గుంటలలో నీటి మట్టం పెరిగి కట్టలు తెగకుండా, నీరు పొర్లిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకొనవలెను. ఎక్కువ సాంద్రత వున్నచో చేపలు, రొయ్యల సంఖ్యను తగ్గించవలెను. చేపలు, రొయ్యలలో ఆకలి మందగించును కాబట్టి దాణా తగ్గించి ఇవ్వవలెను. రొయ్యల చెరువులలో డి.వో సమస్యరాకుండా ఏరేటర్లు వాడవలెను, జనరేటర్లు సిద్ధంగా ఉంచుకొనవలెను. బ్యాక్టీరియా, వైరస్ వ్యాధులు ప్రభలకుండా తగు జాగ్రత్తలు తీసుకొనవలెను. రొయ్యలు తగు సైజులో వున్నచో పాక్షిక పట్టుబడులు చేయవలెననీ నెల్లూరు మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు తెలియజేశారు.లల– జిల్లా కలెక్టర్ హిమాన్ష శుక్లాలలనెల్లూరు, అక్టోబర్ 22, వుదయం న్యూస్:లగత నాలుగు రోజులుగా భారీ వర్షాలు నెల్లూరు నగరాన్ని అతలాకుతలం చేస్తున్నప్పటికీ నగర పాలక సంస్థ అధికారులు అన్ని ముందస్తు చర్యలు తీసుకుని ఎటువంటి ఇబ్బందులు లేకుండా నగర ప్రజలకు సేవలు అందిస్తున్నారని జిల్లా కలెక్టర్ హిమాన్ష శుక్లా కొనియాడారు.చిన్న వర్షానికే ఇబ్బందులు పడే నగర ప్రజలకు ఉపశమనం కలిగిస్తూ, నగర పాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ నందన్ ఆధ్వర్యంలో అధికారులు పగలు, రాత్రి లేకుండా కష్టపడి పని చేశారు. పది డివిజన్లలో సిబ్బందిని 3 షిఫ్ట్ లుగా విభజించి మురుగునీరు, పారిశుద్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చర్యలు చేపట్టారు. వర్షపు నీరు నిలిచే ప్రాంతాలైన అభిరామ్ హోటల్ సెంటర్, వి ఆర్ సి సెంటర్, లీలామహల్ సెంటర్, లక్కీ షాపింగ్ మాల్ సెంటర్, సండే మార్కెట్ తదితర ప్రాంతాల్లో మురుగునీటి కాలువల శాశ్వత నిర్మాణాలను తాత్కాలికంగా తొలగించి డ్రైనేజి సిస్టం ను సరిచేశారు. దాంతో పడిన నీరు పడినట్లుగా కాలువలు ద్వారా వెళ్లాయి. అదేవిధంగా నగరంలోని ఆత్మకూరు బస్టాండ్, విజయమహల్ గేట్, రామలింగాపురం, మాగుంట లే అవుట్ ప్రాంతాల్లోని అండర్ పాస్ ల వద్ద బయటి ప్రాంతాల నీరు చేరకుండా డైవర్షన్ చర్యలు తీసుకున్నారు. దాంతో నగరంలోని తూర్పు, పశ్చిమ ప్రాంతాల ప్రజలు ఎటువంటి ఆటంకం లేకుండా తమ దైనిందిత కార్యకలాపాలు సాగించారు. అదేవిధంగా నగరం లోని ప్రధాన కాలువల్లో సిల్ట్ తీసివేయడంతో వర్షపు నీరు సాఫీగా సాగింది. గతంలో చిన్నపాటి వర్షానికి ఇబ్బందులు పడే ప్రజలు ప్రస్తుత భారీ వర్షాలకు ఎటువంటి ఇబ్బందులు లేకపోవడం తో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ నందన్ సేవలను స్ఫూర్తి గా తీసుకుని అధికారులందరూ విపత్తు సమయంలో చొరవ తో పనిచేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## కారంపూడి ఎంపీపీపై నెగ్గిన అవిశ్వాసం

కారంపూడి: గుంటూరు జిల్లా కారంపూడి ఎంపీపీ వేకల శారదాపై పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. ఎంపీపీపై తెలుగుదేశం పార్టీ అవిశ్వాసం పెట్టగా 11 మంది ఎంపీటీసీలు సమావేశంలో పాల్గొని తీర్మానించారు. ఎంపీపీ అవిశ్వాసాన్ని ఒప్పిచర్ల రెండో ఎంపీటీసీ శ్రీను ప్రతిపాదించగా, గాదవారిపల్లె ఎంపీటీసీ సైదా రెడ్డి బలపరిచారు. సభ్యుల ఆమోదం తెలిపారు.

## మొక్కజొన్న పంటకు కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి.

### ♦ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బొజ్జా దశరథరామిరెడ్డి.



కర్నూలు అక్టోబర్ 22 వుదయం ?న్యూస్ బ్యూరో :రాయలసీమ జిల్లాల్లో మొక్కజొన్న పంటకు కనీస మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజారపు అచ్చనాయుడు రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు, తీవ్ర ఇబ్బందులపై అచ్చనాయుడు మెయిల్ ద్వారా బొజ్జా లేఖను పంపారు. ఈ సందర్భంగా నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జా ప్రకటనను విడుదల చేస్తూ..?ఈ ఖరీఫ్ సీజన్లో రాయలసీమ ప్రాంతంలోని అనేక మండలాల్లో రైతులు విస్తారంగా మొక్కజొన్నను సాగు చేశారు. అయితే, ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పంట దిగుబడి సగానికి తగ్గిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయిన విషయాన్ని లేఖలో పేర్కొన్నారు.?ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్నకు క్వింటాలుకు రూ. 2400 కనీస మద్దతు ధర యం ఎస్ పి ప్రకటించినప్పటికీ, మార్కెట్లో రైతులకు కేవలం రూ. 1500 నుండి రూ. 1800 కంటే ఎక్కువ ధర లభించడం లేదని బొజ్జా దశరథరామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి పంట పండించిన రైతులు ఈ పరిస్థితుల్లో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, ఇది వారి ఆర్థిక స్థితిని మరింత దెబ్బతీస్తుందని ఆయన లేఖలో పేర్కొన్నారు.రైతాంగం చేసిన కృషికి న్యాయం జరుగాలంటే ప్రభుత్వం తక్షణమే ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ప్రతి మండల స్థాయిలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, కనీస మద్దతు ధరకు మొక్కజొన్నలను సేకరించే చర్యలను ప్రభుత్వం వెంటనే చేపట్టాలి అని డిమాండ్ చేశారు.?కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో ఆలస్యం జరిగితే, రైతులు నిల్వ సదుపాయాలు లేక, నష్టం భయంతో తక్కువ ధరలకు పంటను అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందనీ, తద్వారా రైతాంగం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.?రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని, రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు కింజరపు అచ్చంనాయుడు వెంటనే చర్యలు తీసుకొని, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కనీస మద్దతు ధరను అమలు చేయాలని దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## పిల్లల చేత వెట్టి చాకిరి చేపిస్తున్న టీచర్లు



అట్లూరు, అక్టోబర్ 22,(వుదయం ప్రతినిధి) అట్లూరు మండలంలోని కస్తూరిబా గాంధీ హైస్కూల్ లో బాలికల పిల్లల చేత వెట్టి చాకిరి చేపిస్తున్న టీచర్లు కసువు దొబ్బించడం గ్రౌండ్ లో మొక్కలు పీకించడం, స్కూల్లంతా మొత్తం క్లీన్ చేయాలి అని పిల్లలను బెదిరిస్తున్నారు అని అక్కడ ఉన్న ప్రజలు వాపోతున్నారు. విద్యార్థులను చదువు నేర్పించాలి. కానీ విద్యార్థినిలతో ఎట్టి చాకిరి చేస్తున్నారని ఈ టీచర్లకు అలవాటుగా మారిందని అక్కడున్న ప్రజలు ప్రశ్నిస్తున్నారు. టీచర్లపై పిఓ, కలెక్టర్, విద్యాశాఖ అట్లూరు మండలం కస్తూరిబా బాలికల హైస్కూల్ టీచర్ల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని అక్కడ ఉన్న ప్రజలు డిమాండ్ చేశారు.

## రైలు క్రింద పడి వ్యక్తి మృతి

యర్రగుంట్ల, అక్టోబర్ 22, (వుదయం ప్రతినిధి) కడప జిల్లా యర్రగుంట్ల రైల్వే స్టేషన్ కు కిలోమీటర్ దూరంలో మంగళవారం రాత్రి ఓ వ్యక్తి రైలు క్రింద పడి మృతి చెందాడు. ధర్మవరం నుంచి మచిలీపట్నం వెళు ్తన్న రైలు క్రింద పడి గురు కిరణ్ అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎర్రగుంట్ల రైల్వే ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపారు. మృతుడు స్థానిక మండలంలోని చిలమకూరు గ్రామం కు చెందిన గురుబ్రహ్మం కుమారుడిగా గుర్తించి కేసు నమోదు చేశారు.

## భారీ వర్షాలు.. లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే

బాలాయపల్లి: వెంకటగిరి, బాలాయపల్లి, డక్కిలి మండలాల్లో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఇక్కడి కైవల్య నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. బాలాయపల్లి మండలం నిండలి గ్రామసమీపంలో నది కాజ్వే మీద నుంచి ప్రవహిస్తుండడంతో డక్కిలి, బాలాయపల్లి మండలాల గుండా వెళ్లే మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఒక్క రోజు వ్యవధిలో గూడూరు డివిజన్లో కెల్లా వెంకటగిరి, బాలాయపల్లి మండలాల్లో అత్యధికంగా 12 సెంటీ మీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పట్టణంలోని లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు.

## బీసీ రిజర్వేషన్లు పై వైసీపీకి మాట్లాడే హక్కు లేదు



కర్నూలు అక్టోబర్ 22 వుదయం న్యూస్ బ్యూరో :కర్నూలు లోని నాగేశ్వరరావు యాదవ్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీసీ సంఘం దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షుడు షణ్ముఖంతో పాటు బీసీ నేతలు పాల్గొన్నారు. ఈసందర్భంగా నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై బీసీలు ఆందోళనలు చేసి 42 శాతం రిజర్వేషన్లు సాధించారని కొందరు కుట్ర చేసి రిజర్వేషన్లు అందకుండా చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీలకు 26 శాతం నుంచి 34 శాతానికి రిజర్వేషన్లు పెంచారని తెలిపారు. వైసీపీ నాయకులు బీసీ రిజర్వేషన్లపై అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడంతో పాటు కొన్ని అమలు చేశారన్నారు.షణ్ముఖం మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అవిర్భావమే బీసీల అభివృద్ధి కోసం అన్నారు. కూటమి ప్రభుత్వం లో బీసీలకు పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో బీసీ నేతలు రాంబాబు, సుజాత, కృష్ణాజీరావు, శివన్న, గణేష్, బీసన్న ఈశ్వరయ్య, రాజశేఖర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ఏడవ రోజు ముగింపు కార్యక్రమం



కడప అక్టోబర్ 22 వుదయం న్యూస్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల వైఎన్ఆర్ కడప ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు వారం రోజులపాటు రైల్వే కాలనీ మేరీ నగర్ నందు 16.10. 25 నుండి 22.10.25 వరకు వారం రోజులపాటు ఒక్కొక్క రోజు ఒక ప్రోగ్రాం కాలనీ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది. వారం రోజులు అనంతరము ఈరోజు ముగింపు కార్యక్రమము జరిగినది. ఈ క్యాంపులో ఉత్తమ ఎన్ఎస్ఎస్ వాలంటరీగా కళాశాలకు చెందిన ముగ్గురిని ఎంపిక చేయడం జరిగినది ఎస్ మహమ్మద్ గఫార్, ఎం కులాయిరెడ్డి, హర్షవర్ధన్ ఎంపిక కావడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ టి జ్ఞానేశ్వరి హాజరు ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థుల గురించి ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ వారం రోజు పాటు ఎంతో కష్టపడి పనిచేసి కళాశాలకు తినకూడ సిటీ లెవెల్ లో మంచి పేరు తెచ్చినందుకు విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలపడం అయినది. ఎన్ఎస్ఎస్ ఉత్తమ వాలంటరీగా ఎంపికైన ప్రిన్సిపల్ గా ప్రిన్సిపల్ చేతుల మీదుగా మెమొంటో, సర్టిఫికెట్స్, వీరి గాకుండా పిల్లలందరికీ సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగినది, ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ చెప్పలి రాజారావు, సీనియర్యాపకులు హబీబుల్లా, శ్రీరాములు రెడ్డి, చంద్రమౌళి, యోగేశ్వర్ రెడ్డి, అమృతరాజు, సుధాకర్ రాజా, లైబ్రరీ రామసుబ్బయ్య, ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పశువైద్య కాలేజీలో పోలీస్ కళా-జాగృతి బృందం నాటక ప్రదర్శన



ప్రొద్దుటూరు, అక్టోబర్ 22, (వుదయం ప్రతినిధి) జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు బుధవారం ఉదయం ప్రొద్దుటూరు గ్రామీణ-పిఎస్ పరిధిలోని ప్రభుత్వ పశువైద్య కాలేజీలో "పోలీస్ కళా-జాగృతి బృందం'' ఇన్ఛార్జ్ జి.నరసరావ్ వారి బృందం ఆధ్వర్యంలో ''ఓయువతా... మేలుకో" పాటల మరియు నాటక ప్రదర్శన ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ప్రొద్దుటూరు గ్రామీణ సి.ఐ నాగభూషణం మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం వల్ల ప్రజలకు వచ్చే ఆరోగ్య సమస్యలు, సమాజంలోని రుగ్మతలు వాటివలన కలిగే అనర్థాల గురించి వివరించారు. మత్తు పదార్థాల ఆచూకీ తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972 కి కాల్ చేసి తెలియ జేయాలన్నారు. ప్రొద్దుటూరు ఫ్యాక్షన్ జోన్ సి.ఐ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా వుంటూ మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నేరవేర్చి ఉన్నత శిఖరాలకు ఎదగాలని హితవు పలికారు.ప్రొద్దుటూరు ట్రాఫిక్ సి.ఐ రాజగోపాల్ మాట్లాడుతూ ట్రాఫిక్ పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉంటూ హెల్మెట్ తప్పనిసరిగా దరించాలన్నారు.అలాగే ప్రొద్దుటూరు గ్రామీణ ఎస్.ఐ అరుణ్ రెడ్డి విద్యార్దులతో "యువతా మేలుకో–మత్తు నుండి తేరుకో, డ్రగ్స్ వద్దు–జీవితం ముద్దు, మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం–భవిష్యత్తును కాపాడుకుందాం అని నినాదాలు చేయించారు.కాలేజ్ ఇన్ఛార్జ్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, నేటి సమాజంలో యువత– విద్యార్థులు "డ్రగ్స్"కు దూరంగా ఉండి భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. "పోలీసు కళా–జాగృతి బృందం'' ప్రదర్శన విద్యార్థులను విశేషంగా అలరించింది.ఈకార్యక్రమంలో కడప ఫ్యాక్షన్ జోన్ ఎస్.ఐ. సుబ్రహ్మణ్యం, నార్కోటిక్స్ ఏ.ఎస్.ఐ. మల్లయ్య, ఈగల్ టీమ్ అయూబ్, కాలేజ్ అధ్యాపకులు వారి సిబ్బంది, మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు కించే శకుంతలకు డాక్టరేట్ ప్రధానం



చింతూరు ,అక్టోబర్ 22 వుదయం న్యూస్: చింతూరు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల రసాయనిక శాస్త్ర విభాగాధిపతి కించే శకుంతల, ప్రతిష్టాత్మకమైన హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం,స్కూల్ ఆఫ్ కెమిస్ట్రీ నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. . హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో రసాయనిక శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ సముద్ర నిల్ పాల్ మార్గనిర్దేశకత్వంలో "సింథసిస్ ఆఫ్ నికెల కాంప్లెక్స్ విత్ యన్,ఓ అండ్ ఓ,యన్,ఓ – డోనార్ లైగాండ్స్ అండ్ అండ్ థైర్ కేటాలైటిక్ అప్లికేషన్స్" అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టాను పొందారు. ఈ పరిశోధన మూలంగా చవకైనా ఉత్ప్రేరకాలు ఉపయోగించి పర్యావరణ అనుకూలమైన సింథటిక్ మార్గాల ద్వారా బైవైరెల్స్ మరియు క్వినాజోలినోన్స్ వంటి ఔషధాలకు సంబంధించిన ముఖ్యమైన సమ్మేళనాలను అభివృద్ధి చేయడం మరియు క్లిష్టమైన ఆరోగ్య సంరక్షణ సవాళను పరిష్కరించడమే కాకుండా రసాయన పరిశోధనలో సుస్థిరమైన పద్ధతులను కూడా ప్రోత్సహిస్తుంది. డాక్టరేట్ పొందిన శకుంతలను చింతూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రత్న మాణిక్యం, సహచర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ప్రశంసించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా శకుంతల మాట్లాడుతూ తమది వ్యవసాయ కుటుంబం తండ్రి కించే మత్స్యరాజు, తల్లి కించే చిన్న తల్లి దంపతుల కుమార్తెగా తానెంతో గర్వపడుతున్నానని, ఈ పరిశోధనలో తనకు సహకరించిన ప్రొఫెసర్. సముద్రనిల్ పాల్, తన భర్త అద్దంకి సుధాకర్, సోదరి విజయభారతి– డాక్టర్.డాల్ పడాల్ సోదరుడు కించే రవికుమార్, కుటుంబ సభ్యులందరికీ శకుంతల కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయం – అంతర్జాతీయం

## సద్గురు ఫేక్ వీడియోలపై ఢిల్లీ హైకోర్టు సీరియస్



న్యూఢిల్లీ: ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, ఈశా ఫౌండేషన్ వ్యవస్థాపకులు సద్గురు జగ్గీ వాసుదేవ్‌కు సంబంధించి యూట్యూబ్ లో ప్రచారమవుతున్న నకిలీ, కృత్రిమ మేతో మార్ఫింగ్ చేసిన వీడియోలను వెంటనే గుర్తించి తొలగించాలని ఢిల్లీ హైకోర్టు గూగుల్‌ను ఆదేశించింది. సద్గురు ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉన్న ఈ కంటెంట్‌ను అడ్డుకోవడానికి అందుబాటులో ఉన్న సాంకేతిక సాధనాలన్నింటినీ ఉపయోగించాలని మంగళవారం స్పష్టం చేసింది. ఈశా ఫౌండేషన్, సద్గురు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోరాతో కూడిన ఏకసభ్య ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యంగా, సద్గురును అరెస్ట్ చేశారంటూ సృష్టించిన ఒక ఫేక్ వీడియోతో సహా మోసపూరిత యాడ్స్‌పై తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఇలాంటి తప్పుడు కంటెంట్ పునరావృతం కాకుండా ఒక శాశ్వత యంత్రాంగాన్ని రూపొందించడానికి ఈశా ఫౌండేషన్‌తో కలిసి పనిచేయాలని గూగుల్‌కు సూచించింది. ఇలాంటి ఉల్లంఘనల గురించి ఈశా ఫౌండేషన్ ప్రతిసారీ ఫిర్యాదు చేయాల్సిన అవసరం లేకుండా, గూగుల్ తన టెక్నాలజీని ఉపయోగించి వాటంతట అవే గుర్తించి తొలగించాలని 2021 ఐటీ నిబంధనలను కోర్టు గుర్తు చేసింది. ఈ విషయంలో ఏవైనా సాంకేతిక పరిమితులు ఉంటే అఫిడవిట్ దాఖలు చేయవచ్చని గూగుల్‌కు తెలిపింది. గతంలో మే 30న కూడా హైకోర్టు ఇలాంటి ఆదేశాలు జారీ చేసినప్పటికీ, సద్గురుపై తప్పుడు ప్రచారం ఆగలేదని, పైగా మరింత పెరిగిందని ఈశా ఫౌండేషన్ తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సద్గురు అరెస్ట్ అయ్యారనే తప్పుడు వార్తలతో వేలాది మంది ప్రజలు గందరగోళానికి గురై తమను సంప్రదిస్తున్నారని ఫౌండేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై స్పందించిన గూగుల్ తరఫు న్యాయవాది, తమ దృష్టికి వచ్చిన లింకులను తొలగిస్తున్నామని, ఈ సమస్య పరిష్కారానికి ఈశా ఫౌండేషన్‌తో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని కోర్టుకు తెలిపారు. ఆర్థిక మోసాలకు పాల్పడటానికి, సబ్‌స్క్రయిబర్లను పెంచుకోవడానికి కొందరు వ్యక్తులు సద్గురు ఫొటోలు, వీడియోలను మార్ఫింగ్ చేసి వాడుతున్నారని ఈశా ఫౌండేషన్ ఆరోపించింది. ప్రజలు ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, యూట్యూబ్‌లో కనిపించే నకిలీ యాడ్స్ లేదా వీడియోలను 'స్కామ్' లేదా 'తప్పుదోవ పట్టించేవి'గా ఫ్లాగ్ చేసి రిపోర్ట్ చేయాలని కోరింది.

## జపాన్‌కు తొలి 'లేడీ' లీడర్.. ప్రధాని పీఠం దక్కించుకున్న సనే తకాయిచి



జపాన్ రాజకీయ చరిత్రలో మంగళవారం నూతన అధ్యాయం మొదలైంది. దేశ చరిత్రలోనే మొట్ట మొదటి మహిళా ప్రధానిగా 64 ఏళ్ల సనే తకాయిచి నియమితులయ్యారు. చైనా పట్ల కఠిన వైఖరి, సంప్రదాయవాద భావాలు కలిగిన నాయకురాలిగా పేరున్న తకాయిచి.. చివరి నిమిషంలో సంకీర్ణ ఒప్పందాన్ని కుదుర్చుకోవడం ద్వారా ప్రధాని పదవిని చేపట్టారు. బ్రిటన్ మాజీ ప్రధాని మార్గరెట్ థాచర్‌ను ఆదర్శంగా భావించే తకాయిచి.. అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలిగా అక్టోబర్ 4న ఎన్నికయ్యారు. అయితే ఎల్డీపీలో నెలకొన్న అవినీతి కుంభకోణం, తకాయిచి కఠిన సంప్రదాయ భావజాలం కారణంగా.. ఎల్డీపీకి దశాబ్దాలుగా మద్దతుగా ఉన్న మిత్రపక్షం కోమెయిటో పార్టీ ఆరు రోజులకే సంకీర్ణం నుంచి తప్పుకుంది. దీంతో తకాయిచి ప్రభుత్వం ప్రమాదంలో పడింది. అయితే సోమవారం సాయంత్రం జపాన్ ఇన్నోవేషన్ పార్టీతో సంకీర్ణ ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా ఆమె మెజారిటీని దక్కించుకున్నారు. పార్లమెంటులో జరిగిన తొలి రౌండ్ ఓటింగ్‌లోనే అనూహ్యంగా ఆమెకు మెజారిటీ దక్కడంతో ప్రధానిగా నియమితులు అయ్యారు. అయితే ఉభయ సభల్లోనూ సంయుక్తంగా మెజారిటీ లేకపోవడం వల్ల ఈ ప్రభుత్వం మైనారిటీ గవర్నమెంట్‌గా కొనసాగనుంది. గత ఐదేళ్లలో జపాన్‌కు ఐదో ప్రధాని కావడం గమనార్హం. కొత్త ప్రధానిగా తకాయిచి ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. వచ్చే వారం అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పర్యటించనున్నారు. ఇటీవల మిత్ర దేశాలపై కూడా ఎడాపెడా టారిఫ్‌లు విధిస్తున్న ట్రంప్.. జపాన్‌ను కూడా విడిచిపెట్టలేదు. మరోవైపు రష్యా ఇంధన దిగుమతులను ఆపాలని, జపాన్ తన సైనిక వ్యయాన్ని పెంచాలని ట్రంప్ డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అమెరికాతో దౌత్య సంబంధాలకు అధిక ప్రాధాన్యం ఇస్తానని తకాయిచి తెలిపారు. చైనాను ప్రబల శత్రువుగా భావిస్తారు తకాయిచి. అయితే ప్రధాని పదవిని దక్కించుకునే క్రమంలో ఆమె చైనా పట్ల తన వైఖరిని కొంతవరకు తగ్గించుకున్నట్లు తెలుస్తోంది. జపాన్ సైనికీకరణకు గుర్తుగా భావించే యషుకుని ఆలయాన్ని ఆమె తరుచూ సందర్శిస్తుంటారు. అయితే గత వారం ఆ దేవాలయ సందర్శనకు కూడా దూరంగా ఉన్నారు.

## శబరిమల ఆలయంలో బంగారం వివాదం హైకోర్టుకు మధ్యంతర నివేదిక




కొచ్చి: శబరిమల ఆలయంలో బంగారం వివాదం కేసుపై దర్యాప్తు నిర్వహిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తన మధ్యంతర నివేదికను కేరళ హైకోర్టుకు మంగళవారం సమర్పించింది. ఈ కేసు విచారణను ఈ నెల ప్రారంభంలో ఎస్పి ఎస్.శశిధరణ్ నేతృత్వంలోని సిట్‌కు హైకోర్టు అప్పగించిన సంగతి తెలిసిందే. నివేదికను సీల్డ్‌కవర్‌లో శశిధరణ్ కోర్టు అందచేశారు. మంగళవారం ఈ కేసు విచారణను జస్టిస్ రాజా విజయరాఘవన్, జస్టిస్ కెవి జయకుమార్‌లతో కూడిన ధర్మాసనం నిర్వహించింది. ఈ విచారణ సందర్భంగా కోర్టులోకి సాధారణ ప్రజలను, మీడియాప్రతినిధులను అనుమతించలేదు. శబరిమల ఆలయంలోని బంగారు పూత పోసిన ద్వారపాలకులు రాగి విగ్రహాల బరువు 2019 నుంచి 4.5 కేజీలు తగ్గడంపై వివాదం ఏర్పడింది. దీనిపై సిట్ విచారణ నిర్వహిస్తుంది. ఎలక్ట్రోప్లేటింగ్ కోసం విగ్రహాలను చెన్నైకు చెందిన వ్యాపారవేత్త ఉన్నికృష్ణన్ పొట్టికి పంపిన తరువాత విగ్రహాల బరువు తగ్గిన విషయాన్ని ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు (టిడిబి) విజిలెన్స్ విభాగం గుర్తించింది. దీనిపై కేసు నమోదు చేయాలని, సిట్‌ను ఏర్పాటు చేయాలని హైకోర్టు ఆదేశించింది. 'అదృశ్యమైన' బంగారానికి సంబంధించిన రికార్డులు, ఇతర ఆధారాల కోసం ఉన్నికృష్ణన్ పొట్టి నివాసంలో శనివారం సోదాలు నిర్వహించింది. ఈ వివాదంలో ఉన్నికృష్ణన్ పొట్టి, మరో తొమ్మిది మందిని దోషులుగా సిట్ భావిస్తోంది. ఉన్నికృష్ణన్ పొట్టి 2004 నుంచి 2008 వరకూ ఆలయంలోని ఒక పూజారికి సహాయకుడిగా పనిచేశారని, ఆయనకు విగ్రహాల్లోని బంగారు పూత గురించి తెలుసునని సిట్ వెల్లడించింది. కాగా, ఈ విగ్రహాలను 1998లో పారిశ్రామికవేత్త విజరు మాల్యా విరాళంగా ఇచ్చారు.

## వాషింగ్టన్‌తో అణు చర్చలు ఉండవు



అణు చర్చలు ప్రారంభిద్దామంటూ అమెరికా అధ్య క్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన ప్రతి పాదనను ఇరాన్ సుప్రీం నేత అయతొల్లా అలీ ఖమేనీ తోసిపుచ్చారు. ఈ ఏడాది జూన్‌లో జరిపిన వైమానిక దాడిలో ఇరాన్ అణు స్థావరాలను ధ్వంసం చేశామంటూ ట్రంప్ చేసిన వాదనను ఖండిస్తూ 'అలా కలలు కంటూనే ఉండండి' అని ఎద్దేవా చేశారు. తనతో కుదుర్చుకునే ఒప్పందం ఫలితాన్ని అమెరికా ముందుగానే నిర్దేశిస్తోందని, బెదిరింపులకు దిగుతోందని ఆయన ఓ ప్రకటనలో ఆరోపించారు. ఇరాన్, అమెరికా దేశాలు ఐదు విడతలుగా పరోక్ష అణు చర్చలు జరిపాయి. అయితే జూన్‌లో 12 రోజుల పాటు అమెరికా జరిపిన వైమానిక దాడులతో అవి నిలిచిపోయాయి. ఆ సమయంలో ఇజ్రాయిల్, అమెరికా దళాలు ఇరాన్ అణు స్థావరాలపై బాంబు దాడులు జరిపిన విషయం తెలిసిందే. 'ఒప్పందాన్ని తానే రూపొందిస్తానని ట్రంప్ అంటారు. అయితే బలవంతంగా రుద్దినప్పుడు, దాని ఫలితాన్ని ముందుగానే నిర్ణయించినప్పుడు అది ఒప్పందం ఎలా అవుతుంది? అది బలవంతంగా రుద్దడం లేదా బెదిరించడం అవుతుంది' అని ఖమేనీ సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇరాన్‌తో శాంతి ఒప్పందంపై చర్చిస్తే బాగానే ఉంటుందని గత వారం ఇజ్రాయిల్ పార్లమెంటును ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ట్రంప్ వ్యాఖ్యానించారు. దీనిపై ఖమేనీ స్పందిస్తూ 'ఇరాన్ అణు పరిశ్రమపై బాంబు దాడులు జరిపి దానిని ధ్వంసం చేశామని అమెరికా అధ్యక్షుడు గొప్పగా చెప్పారు. మంచిదే. అలాగే కలలు కంటూ ఉండండి' అని ఎత్తిపొడిచారు. ఇరాన్‌కు అణు స్థావరాలు ఉన్నా లేకున్నా అమెరికాకు ఏం పని అని నిలదీశారు. ఇలా జోక్యం చేసుకోవడం సరికాదని, తప్పని హితవు పలికారు. తప్పుడు అంచనాలతో ఇరాన్ ప్రజల నైతిక స్థైరాన్ని ట్రంప్ దెబ్బ తీసేందుకు ట్రంప్ ప్రయత్నిస్తు న్నారని ఆరోపించారు. 'ఎలాంటి ఆయుధాలు ఉపయోగించ కుండా, సైన్యాన్ని దింపకుండా వ్యూహాత్మక లక్ష్యాలను సాధించు కోవడానికి యుద్ధం చేసే శత్రువు ప్రజలను ఒత్తిడికి గురిచేస్తాడు. తమ సామర్థ్యంపై నమ్మకం కోల్పోయేలా చేస్తాడు. ఆక్రమిత పాలస్తీనాలో నిరాశకు గురైన యూదుల్లో స్థైరాన్ని నింపి, వారిలో ఆశలు కలిగిం చేందుకు ట్రంప్ ప్రయత్నించారు. అందుకోసం ఎన్నో ఉత్తుత్తి మాటలు చెప్పారు. ఓ విదూషికుడిలా మారారు. ఆక్రమిత పాలస్తీనాలో అమెరికా అధ్యక్షుడి పర్యటనపై ఇది నా అభిప్రాయం' అని తెలిపారు. పన్నెండు రోజుల పాటు ఇరాన్ జరిపిన దాడిలో ఇజ్రాయిల్ దళాలు ఊహించలేని, కోలుకోలేని దెబ్బ తిన్నాయని ఖమేనీ చెప్పారు. 'ఆ ఎదురు దెబ్బలను వారు ఊహించలేదు. ఆశలు వదులుకున్నారు. ఆ నిరాశా నిస్పృహల నుంచి వారిని బయటపడేసేందుకు ట్రంప్ ఆక్రమిత పాలస్తీనాలో పర్యటించారు.

## ట్రంప్ - పుతిన్ సమావేశం వాయిదా



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ల మధ్య జరగాల్సిన సమావేశం వాయిదా పడింది. హంగేరీ రాజధాని బుడాపెస్ట్‌లో ఈ భేటీ జరగాల్సి ఉండగా, ప్రస్తుతం నిరవధికంగా వాయిదా వేసినట్లు అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. ఇరుదేశాల అధ్యక్షుల భేటీకి ముందుగా అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్‌ల మధ్య చర్చలు జరగాల్సి ఉంది. కానీ ఈ సమావేశం కూడా వాయిదా పడిందని వైట్‌హౌస్ వర్గాలు వెల్లడించాయి. అధ్యక్షుల భేటీకి ముందు నిర్మాణాత్మక చర్చల కోసం ఈ సమావేశం ఉద్దేశించబడిందని రష్యా పేర్కొంది. ఇరు దేశాధ్యక్షుల భేటీ వాయిదాకు గల స్పష్టమైన కారణాలు తెలియ రాలేదు. అయితే, ఉక్రెయిన్ యుద్ధం పరిష్కారంపై అమెరికా–రష్యా అధ్యక్షుల మధ్య భేదాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. యుద్ధానికి శాంతియుత పరిష్కారం కనుగొనే దిశగా సహకార చర్చలు జరపాలన్న రూబియో ప్రతిపాదనపై ఇరుదేశాల మధ్య విభిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయని సమాచారం. క్రెమ్లిన్ వర్గాలు ఈ అంశంపై స్పందిస్తూ, ఇరుదేశాల విదేశాంగ మంత్రుల మధ్య 'నిర్మాణాత్మకమైన చర్చలు' జరిగాయని పేర్కొన్నాయి. ఉక్రెయిన్‌లో శాంతి సాధనకు ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలు ఇప్పటివరకు ఫలించలేదని తెలిపాయి. ఇటీవల ఫోన్ సంభాషణలో ట్రంప్, పుతిన్‌లు హంగేరీలో భేటీ కావాలని నిర్ణయించుకున్నా, ఉక్రెయిన్ వివాదంపై అభిప్రాయ భేదాల కారణంగా సమావేశం తాత్కాలికంగా నిలిచిపోయింది. అయితే, జెలెన్‌స్కీతో వైట్‌హౌస్‌లో ట్రంప్ చేసిన చర్చలు మాత్రం సానుకూలంగా జరిగాయని అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ పేర్కొంది.

## గాజా ఒప్పందానికి ఇజ్రాయిల్ తూట్లు

పశ్చిమాసియాలో శాంతి స్థాపన ఎండమావిగానే మిగిలి పోతుందా? అక్కడ సమీప భవిష్యత్తులో శాంతి పవనాలు వీచే అవకాశాలే లేవా? తాజా పరిణామాలను గమనిస్తే ఈ ప్రశ్నలకు అవుననే సమాధానం వస్తుంది. ఈ నెల 10వ తేదీన హమాస్, ఇజ్రాయిల్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. ఇజ్రాయిల్ దళాల ఉపసం హరణ, బందీలు–ఖైదీల మార్పిడి కూడా మొదలైంది. అంతా సజావుగా సాగుతోందని అనుకుంటున్న సమయంలో ఇజ్రాయిల్ మళ్లీ గాజాపై విరుచుకుపడుతోంది. వైమానిక దాడులు, కాల్పులు కొనసాగిస్తోంది. దీంతో కాల్పుల విరమణ ఒప్పందం భవిష్యత్తు అనిశ్చితిలో పడింది. ఒప్పందాన్ని మళ్లీ పట్టాలెక్కించడానికి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దూతలు దూతలు తమ దౌత్యాన్ని తిరిగి ప్రారంభించారు. కాల్పుల విరమణ ఒప్పందం అమలులోకి వచ్చినప్పటి నుంచి ఇజ్రాయిల్ దళాలు జరుపుతున్న వైమానిక దాడుల్లో ఇప్పటి వరకూ వంద మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పో యారు. గడచిన 24గంటలకాలంలో గాజాలోని ఆస్పత్రులకు 13మృతదేహాలను చేర్చారు. ఇజ్రాయిల్ దాడిలో గాయాలపాలైన ఎనిమిది మందికి చికిత్స అందిస్తున్నారు. ఇంతకాలం సహాయ శిబిరాలలో తలదాచుకొని, ఆనందంతో తిరిగి స్వస్థలాలకు చేరుకుంటున్న వారిపై కూడా ఇజ్రాయిల్ సైనికులు అమానుషంగా కాల్పులు జరుపుతున్నారు. అల్–షాఫ్ ప్రాంతంలో తాజాగా జరిగిన కాల్పుల్లో నలుగురు పాలస్తీనియన్లు చనిపోయారు. అయితే ఈ ఘటనపై ఇజ్రాయిల్ వితండ వాదం చేస్తోంది. తుఫా సమీపంలోని షుజాయేలో పాలస్తీని యన్లు కాల్పుల విరమణ సరిహద్దును దాటి తన దళాల వైపు వచ్చారని, తన సైనికులను హెచ్చరించారని చెబుతోంది. కాగా సరిహద్దు సరిగా కన్పించకపోవడంతో గాజా వాసులు గందరగోళంలో పడిపోతున్నారు. ఆ ప్రాంతంలో ఎక్కడ చూసినా శిథిలాల కుప్పలు కన్పిస్తుం డడంతో సరిహద్దును గుర్తించడం కష్టంగా ఉంది. ఒప్పందం ప్రకారం ఈ సరిహద్దుకు ఆవల ఇజ్రాయిల్ దళాలు మకాం వేశాయి.

## దీపం వెలిగించి వేడుకలను ప్రారంభించిన అమెరికా అధ్యక్షుడు



అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్‌లో దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాల్గొని, దీపం వెలిగించి భారత ప్రజలకు, ప్రవాస భారతీయులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన భారత ప్రధాని నరేంద్ర మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. మోదీ గొప్ప వ్యక్తి అని, తనకు అత్యంత ఆప్తమిత్రుడని కొనియాడారు. ఈ వేడుకల్లో ట్రంప్ మాట్లాడుతూ భారత ప్రజలందరికీ మా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ రోజే నేను మీ ప్రధాని మోదీతో ఫోన్‌లో మాట్లాడాను. మా మధ్య వాణిజ్య సంబంధాలపై గొప్ప సంభాషణ జరిగింది. పాకిస్థాన్‌తో యుద్ధం వద్దనే అంశం కూడా మా మధ్య చర్చకు వచ్చింది. వాణిజ్యంతో పాటు యుద్ధం లేకుండా చూడటం చాలా మంచి విషయం అని వెల్లడించారు. ప్రధాని మోదీతో తన స్నేహం గురించి చెబుతూ, ఆయన గొప్ప వ్యక్తి. ఇన్నేళ్లలో నాకు మంచి మిత్రుడయ్యారు అని అన్నారు. దీపావళి పండుగ ప్రాముఖ్యతను ట్రంప్ ప్రత్యేకంగా వివరించారు. చీకటిపై వెలుగు, అజ్ఞానంపై జ్ఞానం, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా మనం ఈ దీపాన్ని వెలిగిస్తాం. శత్రువులను ఓడించి, అడ్డంకులను తొలగించి, బంధీలకు విముక్తి కల్పించిన పురాతన గాథలను ఈ పండుగ గుర్తు చేస్తుంది" అని తెలిపారు. దీపపు జ్వాల మనకు వివేక మార్గాన్ని చూపుతుందని, కష్టపడి పనిచేయాలని, దేవుడి ఆశీస్సులకు కృతజ్ఞతలు చెప్పాలని గుర్తు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకల్లో ట్రంప్ ప్రభుత్వంలోని పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వీరిలో ఎఫ్‌బీఐ డైరెక్టర్ కశ్ పటేల్, ఓడీఎన్ఐ డైరెక్టర్ తులసి గబార్డ్, వైట్‌హౌస్ డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ కుష్ దేశాయ్, అమెరికాలో భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా, భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ తదితరులు ఉన్నారు. ప్రముఖ భారత–అమెరికన్ వ్యాపారవేత్తలు కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ వేడుకలు అమెరికా–భారత్ మధ్య బలమైన సాంస్కృతిక సంబంధాలకు నిదర్శనంగా నిలిచాయి.

## గీత దాటితే.. ఏరి పారేస్తాం

గాజా ప్రాంతంలో కాల్పుల విరమణ ఒప్పందంపై పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమాస్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కఠిన హెచ్చరికలిచ్చారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే, హమాస్ పై వేగంగా, తీవ్రంగా, దారుణంగా చర్యలు తీసుకుంటామని స్పష్టంగా తెలిపారు. మిడిల్ ఈస్ట్‌లో అమెరికాకు మద్దతు ఇచ్చే అనేక దేశాలు హమాస్ పై సైనిక చర్యలకు సిద్ధంగా ఉన్నాయని ట్రంప్ హెచ్చరించారు. "హమాస్ తోక జాడిస్తే, వారిని అంతం చేయడానికి మిడిల్ ఈస్ట్ దేశాలు ఏకపక్షంగా మద్దతు ఇస్తాయి" అని ఆయన చెప్పారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ, "మిడిల్ ఈస్ట్‌లోని అనేక దేశాలు గాజాకు వెళ్లి హమాస్‌ను అంతం చేసేందుకు సన్నద్ధంగా ఉన్నాయి. హమాస్ ఇలానే విఘటకంగా వ్యవహరిస్తే, కాల్పుల విరమణను ఉల్లంఘించడం సహించలేము. గత వెయ్యేళ్లలో ఈ స్థాయిలో మిడిల్ ఈస్ట్ దేశాలు ఏకసమస్యాకృతితో హమాస్‌పై కదిలిన ఉదాహరణ లేదు. ఈ సానుకూల పరిణామాన్ని కొనసాగించాలి" అని ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇక అమెరికా ప్రతినిధులు జేడీ వాన్స్ మరియు స్టీవ్ విట్‌కాఫ్ ఈ మధ్యలో ఇజ్రాయెల్ వెళ్లి శాంతి ఒప్పందంపై సమావేశం నిర్వహించనున్నారు. ఈ క్రమంలో ట్రంప్ వ్యాఖ్యలు మరింత ప్రాధాన్యత పొందాయి.

## వైట్ హౌస్ ఈస్ట్‌వింగ్ కూల్చివేత

నో కింగ్స్ అంటూ ప్రపంచవ్యాప్తంగా అమెరికా అధ్యక్షుడికి వ్యతిరేక నిరసనలు ఉధృతమవుతున్నా.. ట్రంప్ తీరు అస్సలు మారటం లేదు. తన కలల ప్రాజెక్టు కోసం వైట్‌హౌస్‌లోని పురాతన కట్టడాన్ని కూల్చేశారు. ఇప్పుడు అక్కడ బాల్‌రూమ్ నిర్మాణానికి ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా వైట్‌హౌస్‌లో ఈస్ట్‌వింగ్ విభాగంలో కూల్చివేతలు ప్రారంభమయ్యాయి. స్వయంగా ట్రంపే ఈ విషయాన్ని ట్రూత్ సోషల్ వేదికగా తెలిపారు. సోమవారం ఈ ఈస్ట్‌వింగ్ లోని ప్రవేశ ద్వారం, కిటికీలను సిబ్బంది కూల్చేశారు. శ్వేతసౌధంలో 25 కోట్ల అమెరికన్ డాలర్ల వ్యయంతో ట్రంప్ ఈ బాల్‌రూమ్ (నృత్యశాల) నిర్మిస్తున్నారు. ఇది వైట్‌హౌస్‌లో ట్రంప్ చేపట్టనున్న అతిపెద్ద నిర్మాణ కార్యక్రమం. దీన్ని ఈస్ట్‌వింగ్ ప్రాంతంలో నిర్మి స్తున్నారు. ఇక్కడ 999 మంది కూర్చొనేందుకు వీలుగా ప్లాన్ చేశారు. ఈ బాల్‌రూమ్ నిర్మాణం 150 ఏండ్లకు పైగా అమెరికా అధ్యక్షుల కల అని ట్రంప్ పేర్కొన్నారు. ఈప్రాజెక్టులో తన సొంతడబ్బును పెట్టుబడిగా పెట్టినట్టు తెలిపారు. దీనికి సంబంధించి అమెరికన్ పన్ను చెల్లింపుదారులకు ఎలాంటి ఖర్చు ఉండదన్నారు. ఇక, ఈ నిర్మాణం కోసం అనేక మంది ఉదార దేశభక్తులు, గొప్ప అమెరికన్ కంపెనీలు స్వతహాగా నిధులు సమకూరుస్తున్నా యన్నారు. ఇది వైట్‌హౌస్ నిర్మాణానికి అను సంధానంగా ఉన్నప్పటికీ.. దీనికి శ్వేతసౌధంతో సంబంధం లేదని తెలిపారు. వైట్‌హౌస్ రెండు శతాబ్దాలుగా అమెరికా అధ్యక్షుడి చారిత్రక నివాసంగా ఉంది. ఈస్ట్ వింగ్‌ను 1902లో నిర్మించారు.

## అమిత్‌షాకు తేజస్వియాదవ్ కౌంటర్



పాట్నా: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై ఆర్జేడీ నేత తేజస్వియాదవ్ విరుచుకుపడ్డారు. ఇటీవల ఇంటర్వ్యూలో హోంమంత్రి అమిత్ షా.. బీహార్‌లో పారిశ్రామికాభివృద్ధికి.. భూమి కొరతే ప్రధాన అడ్డంకిగా ఉందని వ్యాఖ్యానించారు. ఆయన న్యూస్ నెట్‌వర్క్ ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈవిధమైన వ్యాఖ్యలు చేశారు. ఈ వీడియో కూడా సోషల్‌మీడియాలో వైరల్ అవుతుంది. అమిత్‌షా వ్యాఖ్యలపై తేజస్వి స్పందించారు. 20 సంవత్సరాలు బీహార్‌లో ప్రభుత్వాన్ని నడిపిన తర్వాత కూడా హోంమంత్రి సాకులు చెబుతున్నారు. గుజరాత్‌లో మాత్రమే కంపెనీలు ఏర్పాటు చేస్తున్నారు. కానీ ఆ కంపెనీల్లో పనిచేసే కార్మికులు మాత్రం బీహార్‌కు చెందినవారు. బీహారీలు ఇకపై మోసపోకండి అని తేజస్వి యాదవ్ ఆ రాష్ట్ర ప్రజలకు సూచించారు.

## ఆపరేషన్ సిందూర్‌కు ఆ శ్రీరామచంద్రుడే స్ఫూర్తి

న్యూఢిల్లీ: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ పౌరులను ఉద్దేశించి ప్రత్యేక లేఖను విడుదల చేశారు. ఈ సందర్భంగానే దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. తన లేఖలో రామమందిరం నిర్మాణం, ఆపరేషన్ సిందూర్, మావోయిస్టుల లొంగుబాటుతో పాటు అనేక కీలక అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా అయోధ్యలో శ్రీరాముడి ఆలయం నిర్మాణమైన తర్వాత జరుపుకుంటున్న రెండో దీపావళి ఇది అని ప్రధాని మోదీ తన లేఖలో పేర్కొన్నారు. "ధర్మాన్ని ఎల్లప్పుడూ కాపాడాలని శ్రీరాముడు మనకు బోధించారు. అంతేకాక, అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని కూడా ఆయనే ప్రసాదిస్తారు" అని ఆయన తెలిపారు. కొద్ది నెలల క్రితం ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'కు శ్రీరాముడే ప్రధాన స్ఫూర్తి అని మోదీ పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత ధర్మాన్ని సంరక్షించడంతో పాటు పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి విజయవంతంగా ప్రతీకారం తీర్చుకున్నామని ఆయన స్పష్టం చేశారు. అలాగే ఈ దీపావళికి మరో ముఖ్యమైన ప్రత్యేకత ఉందని ప్రధాని తెలిపారు. మావోయిస్టుల హింస నుంచి విముక్తి పొందిన అనేక జిల్లాల్లో, మారుమూల ప్రాంతాలలో కూడా ఈరోజు దీపావళి వెలుగులు నిండుగా ప్రకాశిస్తున్నాయని చెప్పారు. "మన దేశ రాజ్యాంగంపై విశ్వాసంతో.. అనేక మంది హింసా మార్గాన్ని విడిచిపెట్టి, జనజీవన స్రవంతిలోకి తిరిగి వచ్చిన ఘటనలను మనం ఇటీవల చూశాం. తమ ఆయుధాలను వీడి, శాంతియుత జీవితాన్ని గడపడానికి వారు ముందుకు రావడం దేశానికి ఒక గొప్ప విజయం" అని మోదీ ఈ సందర్భంగా వారికి స్వాగతం పలికారు. ఈ శుభసందర్భంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఆర్థిక నిర్ణయాలను కూడా ప్రధాని తన లేఖలో గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీ రేట్లను తగ్గించడం ద్వారా దేశ ప్రజలకు పెద్ద మొత్తంలో లబ్ధి చేకూరిందని.. తద్వారా పండుగల సందర్భంగా వారికి ఆర్థిక భారం తగ్గిందని ఆయన వివరించారు. ప్రతి ఒక్కరూ స్థానికంగా తయారైన వస్తువులను కొనుగోలు చేసి, తద్వారా స్థానిక పరిశ్రమలను, స్వయం సహాయక బృందాలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా దేశంలోని అన్ని భాషలను, సంస్కృతులను గౌరవించాలని కోరారు. పండుగలు, పర్వదినాలు ఉన్నా లేకపోయినా నిత్యం పరిశుభ్రతను పాటించాలని సూచించారు.

హృదయం



# సంపాదకీయం

## బీసీ రిజర్వేషన్లపై రాజకీయ సంకల్పం ఏదీ?

కొందరు మనసులో అనుకున్నదీ, మరికొందరు బయటికి అన్నదే జరిగింది. ఇరుపక్షాల వాదనలూ విన్న తెలంగాణ ఉన్నత న్యాయస్థానం స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు 42 శాతం స్థానాలు కేటాయిస్తూ జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు అమలుపై తాత్కాలిక నిషేధం విధించి, ఆ వ్యాజ్యాన్ని ఆరు వారాల తర్వాత వింటామంది. అలాగే రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన నోటిఫికేషన్ కూడా తాత్కాలికంగా నిలిపి వేసింది. ఈ తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన వ్యాజ్యాన్ని సర్వోన్నత న్యాయస్థానం కూడా కొట్టివేసింది. ఐతే, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం రాతపూర్వక మధ్యంతర ఉత్తర్వులు రాకుండానే, రాజకీయ పక్షాల మధ్య అమీతుమీ మొదలైంది. ప్రస్తుతానికి సర్వోన్నత న్యాయస్థానం రాష్ట్ర ప్రభుత్వ వ్యాజ్యాన్ని విచారణకు స్వీకరించడానికి నిరాకరించింది, తక్షణ కర్తవ్యంగా ప్రభుత్వం 25% కేటాయింపులతోటే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి, కావాలనుకుంటే న్యాయస్థానాలలో పోరాటం కొనసాగించవచ్చు. అధికార పక్షం, మంత్రులు తమ ప్రకటనలలో ప్రధాన ప్రతిపక్షాలైన భారతీయ జనతా పార్టీ, భారత రాష్ట్ర సమితి 42 శాతం రిజర్వేషన్ రాకుండా అడ్డుకున్నాయన్నారు. ఆరు గ్యారంటీలు మాదిరిగానే కాంగ్రెస్ 42 శాతం బీసీ రిజర్వేషన్‌పై డ్రామాలాడుతున్నదని, కాంగ్రెస్, బీజేపీ కలిసి బీసీలను మోసం చేస్తున్నారని, బీఆర్ఎస్ విమర్శ. జీవో సంఖ్య- 9 అమలు ఉన్నత న్యాయస్థానం తాత్కాలికంగా నిలిపి వేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని బీజేపీ అభియోగం. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉండడంతోనే రిజర్వేషన్లు అమలు కావడం లేదని సీపీఎం ఆరోపణ. ప్రస్తుతానికి సర్వోన్నత న్యాయస్థానం రాష్ట్ర ప్రభుత్వ వ్యాజ్యాన్ని విచారణకు స్వీకరించడానికి నిరాకరించింది, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. 1992లో ఇందిరా సాహ్నీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (మండల్ కేసు)లో సుప్రీంకోర్టు అసాధారణ పరిస్థితుల్లో తప్ప దేశంలో రిజర్వేషన్లు 50 శాతం దాటరాదని తేల్చి చెప్పింది. దీంతో అప్పటి వరకు 69 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తోన్న తమిళనాడు ప్రభుత్వానికి చుక్కెదురైంది. మేల్కొన్న ప్రభుత్వం రాష్ట్రంలోని విద్య, ఉద్యోగా ల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు 69 శాతం రిజర్వేషన్లు యథావిధిగా అమలు చేసేందుకు 1994లో ప్రత్యేక చట్టం చేసింది. అదే సంవత్సరం కేంద్రం 76వ రాజ్యాంగ సవరణ చేసి, ఆ చట్టాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్పించడంలో సఫలమైంది. ఈ షెడ్యూల్‌లో చేరిన చట్టాలపై న్యాయస్థానాల సమీక్ష కుదరదు. వెనుకబడిన తరగతులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం స్థానాలు కేటాయించడానికి ఉద్దేశించిన బిల్లు శాసనసభలలోని అన్ని రాజకీయ పక్షాలు ఆమోదించాయి. తగువంతా ఇందుకు ఖ్యాతి ఎవరి ఖాతాలో వేసుకోవాలన్నదే. ప్రజా క్షేమమే పరమావధి అనుకున్న సందర్భంలో అట్లాంటి అహంభావపూరిత ఆలోచన సరికాదు. మనం రెండు ముఖ్యమైన విషయాలు మరచిపోరాదు. ఉన్నత న్యా యస్థానం మధ్యంతర ఉత్తర్వుల ద్వారా వెనకబడిన తరగతులకు స్థానిక సంస్థలలో కేటాయింపులు నిలుపుదల చేయలేదు. ఎన్నికల నిర్వహణలో జోక్యం కలగజేసుకోలేదు. కేవలం ఆ కేటాయింపుల శాతాన్ని 25కు కుదించింది. కావాలనుకుంటే రాష్ట్ర ప్రభుత్వం పాత కేటాయింపుల ప్రకారం ఎన్నికలకు వెళ్లవచ్చని సూచించింది. సర్వో న్నత న్యాయస్థానం కూడా ఇదే అభిప్రాయం వ్యక్తపరచింది. ఇప్పటికైనా మించి పోయింది లేదు. ప్రధాన రాజకీయ పక్షాలన్నీ స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల వారికి 42 శాతం కేటాయింపులకి అనుకూలమే కాబట్టి, తాము అభ్యర్థులను ప్రకటించే సమయంలోనే వెనుకబడిన తరగతులకు 42% కేటాయించవచ్చు. అలాచేయడం వలన న్యాయస్థానం విధించిన గడువు లోగా ఎన్నికల నిర్వహణ సుగమవుతుంది. ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల వివిధ పథకాలకు కేంద్రం నుంచి రావా ల్సిన నిధులకు కోతపడే ప్రమాదం తప్పుతుంది. ఇప్పటికే, ఈ కారణంగా ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోయాయి. అంతేకాదు. 'తొందరపడి ఒక కోయిల ముందే కూసినట్టు', స్థానిక సంస్థల ఎన్నికల విషయం ఉన్నత న్యాయస్థానం ముందుండగానే, నోటిఫికేషన్ జారీ చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఒడ్డున పడేసినట్టవుతుంది. ఇక్కడో పిట్ట కథ చెప్పాలని ఉంది. కృష్ణార్జునులు మారు వేషాలతో ధర్మరాజు దగ్గరికి వెళ్లి, ఏదో కార్యం నిమిత్తం ఎండిన చందనపు కలప కావాలన్నారంట. కొన్ని రోజు లుగా నిరంతరం కురుస్తున్న వానల వల్ల సేవకులు ఎంత వెతికినా అలాంటి కలప లభ్యం కాలేదు. దాంతో వారిని మన్నించమని కోరి, వర్షం ఆగిన తర్వాత ఆ కలప పంపుతానన్నాడు యుధిష్టిరుడు. బావ మరుదులు ఈసారి కర్ణుడు దగ్గరికి వెళ్లారు. అంతా వెనకటి కథే. కానీ చివరనో మలుపు. కర్ణుడు బాణాలు ప్రయోగించి, తన ఇంటి ద్వారాల నుండి, కిటికీల నుండి కలపను సేకరించి వారికిచ్చాడట.

తక్షణ కర్తవ్యంగా ప్రభుత్వం 25% కేటాయింపులతోటే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి, కావాలనుకుంటే న్యాయస్థానాలలో పోరాటం కొనసాగించవచ్చు. సెప్టెంబర్, 2023 లోనే పార్లమెంట్ ఆమోదం పొందిన మహిళలకు చట్ట సభలలో స్థానాల కేటాయిపు బిల్లు, అమలులోకి రాబోతున్నది 2029 ఎన్నికల నుండే కదా.

# "అకాల మృత్యు హరుడు... ధర్మపురి యముడు"



"భూషణవికాస శ్రీధర్మ పుర నివాస దుష్ట సంహార నరసింహ దురితదూర" అనే మకుటంతో భక్తాగ్రేసరులు శేషప్ప రాసిన నరసింహ శతక పద్యాల మాధుర్యాన్ని ఆస్వాదించని, తెలుగువారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. భారతీయ ప్రాచీన ఆర్ష విద్యా సభ్యతా సంస్కృతులకు పట్టు కొమ్మగా, హైందవ సనాతన సంప్రదాయాలకు నెలవుగా, అనాది కాలంగా హైందవ ధర్మ ప్రచారం కేంద్ర బిందువుగా, పవిత్ర గోదావరి నదీ తీరాన వెలసి, ఆస్తిక ప్రపంచానికి వరదాయిగా, భక్తి ముక్తి ప్రదాయినిగా విరాజిల్లుతున్నది సుప్రసిద్ధ గోదావరి తీరస్థ తీర్థమైన ప్రాచీన ధర్మపురి క్షేత్రం. తెలుగునేలపై సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా, దక్షిణ కాశీగా, నవ నారసింహ క్షేత్రాలలో ఉత్కృష్టమైనదిగా, హరి హర క్షేత్రంగా, పౌరాణిక, ఐతిహాసిక చారిత్రక ప్రాధాన్యతను సంతరించు కున్నది క్షేత్ర రాజ్యం. బ్రహ్మాండ, స్కందాది పురాణాలలో, ధర్మపురి క్షేత్ర ప్రాశస్త్యం నిక్షిప్తమై ఉంది. ఈ క్షేత్ర దేవస్థాన అంతర్గతంగా ఉన్న యమధర్మరాజు మందిరం, విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. భారతావనిలోనే అరుదుగా, అపురూపంగా, క్షేత్రంలో వెలసిన "యమధర్మరాజును దర్శిస్తే", "యమపురి" ఉండబోదని ప్రతీతి. హిరణ్యకశిపుని సంహరించిన అనంతరం ఉగ్ర నరసింహ స్వామిని శాంతింప చేసేందుకు, బ్రహ్మాది దేవతలు పుణ్య తీర్థం, పవిత్ర క్షేత్రము అయిన ధర్మపురిలో తపో, యజ్ఞ, ధ్యానం ఆది సత్కర్మలను ఒనరించినట్లు స్థల పురాణాలు స్పష్టం చేస్తున్నాయి. ఒకానొక సమయాన యమధర్మరాజు, తన లోకమునందు అనేక శారీరక బాధలను అనుభవించుచున్న పాపులను గాంచి, నిట్టూర్పులు విడిచి, తనలో తాను విచారిం చెను. పుణ్యాత్ములను దర్శించిన చో పుణ్యము, పాపాత్ములను చూచినచో పాపమే లభించునని, నిత్యము పాపులను దర్శించుట వల్ల, తనకు పాప సంచయమే కలుగుతున్నదని, తనయందు స్వయంకృత పాపం అనునది ఏమాత్రము లేకున్ననూ, పాపుల నిత్య దర్శనంతో మనశ్శాంతి కలగడం లేదని తలంచి, మనశ్శాంతిని పొందుటకు పుణ్యక్షేత్ర దర్శన ప్రయాణోన్ముఖుడై, సమస్త క్షేత్రములను తిరిగెను. చివరకు ధర్మపురికి రాగా ఈ క్షేత్రమున గోదావరి నది స్నానము ఆచరించ గానే, యమునకు మనశ్శాంతి కలిగెనని, పాపాత్ముల దర్శన దోషములు తొలగెగని, బ్రహ్మాండం, స్కాంద పురాణాంతర్గత "ధర్మపురి క్షేత్ర మహాత్మ్యం" ఆధారంగా నైమిశారణ్యంలో సూత పౌరాణికుడు, శౌనకాది మహర్షులకు వివరించినట్లు నారదుడు పృథు మహారాజుకు క్షేత్ర మహిమను తెలిపినట్లు వివరించ బడింది. యమధర్మరాజు నరసింహుని మందిరానికి ఏగి, చేసిన పూజలకు ప్రసన్నుడైన నరసింహుడు, యమధర్మరాజును తన సన్నిధిలో నివసించమని తెలిపెనని పురాణాల ఆధారం. యముడు గోదావరిలో స్నానమాచరించిన స్థలమునకు "యమ కుండము" అని పేరు కలిగినట్లు, అచట స్నానమాచరించి, నరసింహుని పూజించు వారికి యమ లోక బాధలు కలుగకుండా ఉండు న్నట్లు, సర్వ పాప విముక్తి కలుగునట్లు, నరసింహుడు వరం ఇచ్చినట్లు, యమ ధర్మరాజు తన అంశ రూపమును, నరసింహ మందిర పురో భాగమున నిలిపెనని, పురాణాలు స్పష్టం చేస్తున్నాయి. దేవస్థానంలో యోగానంద నరసింహ ప్రధానాలయం ముందు భాగాన, ఉంది యమ ధర్మ రాజ మందిరం. కోరలతో, యమ దండాన్ని ధరించిన భీకరాకార ఆరు అడుగుల భారీ విగ్రహం ఇందుంది. "దక్షిణాదిభి ముఖీ గంగా, యత్ర దేవో నృకేసరి, తత్ర శ్రీర్విజయోర్భూతి: కాశ్య యశ్వత గుణం భవేత్", అని అని దక్షిణ అభి ముఖియై ప్రవహిస్తున్న గోదావరి తీరస్థమైన, ధర్మపురి క్షేత్రం విశిష్టతను కలిగి ఉన్నది. వేరే ఎక్కడ కాన రాని విధంగా, ధర్మపురి క్షేత్రం వద్ద గోదావరి దక్షిణ వాహినిగా ప్రవహిస్తు న్నది. అష్టదిక్పాలకులలో ఒకరైన యముడు, దక్షిణ దిశకు అధిపతి. అంతేకాక గ్రహాల దృష్ట్యా, కుజుడు దక్షిణ దిశకు అధిపతి. కుజ గ్రహానికి మూలాధిపతి నరసింహుడు అని పరాశరుడు బృహత్ పరాశర హోరా శాస్త్రం నందు నుడివి ఉన్నాడు. కనుక ధర్మపురిలో దక్షిణ వాహినిగా ఉన్న గౌతమి యందు దక్షిణాభిముఖులై, స్నానాలు ఆచరిస్తే నరసింహాని దర్శిస్తే, నరక బాధలు ఉండవని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్న ధర్మపురిలో వెలసిన యమ ధర్మరాజును దర్శించే భక్తుల సంఖ్య, నానాటికీ అధికమ వుతున్నది. ఇటీవల సంభవిస్తున్న అనూహ్య ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా, అకాల మృత్యు నివారణకై అధర్వణ వేదంలో పేర్కొనబడిన "ఆయుష్య సూక్తం" ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే భరణి నక్షత్రం, చతుర్దశి తదితర ప్రత్యేక దినాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గురు వారం యమ ద్వితీయ సందర్భంగా, అభిషేకం, ఆయుష్య సూక్తం, యమ సూక్త మంత్రం, పురుష సూక్తం, శ్రీసూక్తం, జ్వర హర స్తోత్ర పఠనాలు, రోగ నివారణ సూక్తాలు పూజలు, యమాష్టకాది నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# భారత స్వాతంత్ర్యోద్యమ ధృవతార: బహదూర్ షా జఫర్.



ప్రతి యుగం తన ముగింపులో ఒక కొత్త ఆరంభానికి జన్మనిస్తుంది. అలాంటి నవయుగాన్ని ఆవిష్కరించిన మహనీయుల్లో బహదూర్ షా జఫర్ ఒకరు. ఈయన 1775 అక్టోబర్ 24న ఢిల్లీలో జన్మించారు. మహమ్మద్ షా చక్రవర్తి వంశానికి వారసుడైన జఫర్ , మొగల్ సామ్రాజ్యపు చివరి చక్రవర్తిగా చరిత్రలో నిలిచిపోయాడు. ఆత్మగౌరవ ప్రతీక బహదూర్ షా జఫర్. బహదూర్ షా జఫర్ సింహాసనం అధిరోహించిన 1837 నాటికి మొఘల్ సామ్రాజ్యం కేవలం ఢిల్లీ పరిసరాలకే పరిమితమై ఉండేది. బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ దేశమంతా తన పరిపాలనను విస్తరించి, భారత రాజవంశాలను బానిసలుగా మార్చింది. కానీ జఫర్ చక్రవర్తి రాజకీయంగా బలహీనుడే అయినప్పటికీ, మానసికంగా చాలా బలవంతుడు, స్వతంత్రుడూను.

ఆయన దృక్పథంలో రాజ్యం అంటే కేవలం అధికారం కాదు, అదొక బాధ్యత, ఒక నైతిక కర్తవ్యం. ఆరోజుల్లో ఢిల్లీలోని ఆయన రాజభవనం సంగీత, సాహిత్య, కవిత్వ సాంస్కృతిక చైతన్య కేంద్రంగా ఉండేది. స్వయంగా ఆయన కూడా కవి, ఆధ్యాత్మిక స్వభావం కలిగినవాడు. పీడన, అణచివేత, బానిసత్వానికి వ్యతిరేకంగా ఆయన కవిత్వం ఆత్మ గౌరవ స్వేఛ్ఛాగీతం ఆలపించేది. 1857: చరిత్రలో కొత్త అధ్యాయం. 1857లో ప్రారంభమైన సైనిక విప్లవం, కేవలం సిపాయిల తిరుగుబాటు మాత్రమే కాదు. అది దశాబ్దాలుగా సాగుతున్న దోపిడీ, అవమానం, మతహననం, అణచివేతలకు వ్యతిరేకంగా, స్వాతంత్ర్యంకోసం ఎగసిన ప్రజల ఉగ్ర ప్రతిస్పందన. ఈ తిరుగుబాటుకు ఒక నాయకత్వం కావలసి వచ్చింది. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పిడికిలి బిగించిన సైనికులు, ఢిల్లీకి చేరుకుని, బహదూర్ షా జఫర్‌ను తమ చక్రవర్తిగా ప్రకటించారు. అప్పుడు ఆయన వయస్సు 82 సంవత్సరాలు. శరీరం బలహీనమైనా, మనసు మాత్రం నూతనోత్తేజంతో జ్వలిస్తూనే ఉంది. ఆయన మొదట సైనికుల పిలుపు పట్ల సందిగ్ధతతో ఉన్నప్పటికీ, చివరికి 'ఇది నా వ్యక్తిగత యుద్ధం కాదు, జాతి యుద్ధం' అని ముందుకొచ్చాడు. జాతి ఐక్యతకు ప్రతీకజఫర్ చక్రవర్తి నాయకత్వం స్వాతంత్ర్య యుద్ధానికి ఒక కొత్త మానసిక దిశ ఇచ్చింది. ఆయన రాజభవనంలో హిందూ, ముస్లిం సైనికాధికారులు కలసి వ్యూహాలు రూపొందించారు. జాతీయ ఏకత్వాన్ని కాపాడేందుకు జఫర్ తన బలహీన సామ్రాజ్యాన్ని ప్రతీకాత్మకంగా ఒక జాతీయ ప్రభుత్వంగా మార్చారు. ఢిల్లీలోని మసీదులు, దేవాలయాలు స్వాతంత్ర్యోద్యమ నినాదాలతో మారుమ్రోగాయి. ' దేశంతోపాటు ధర్మాన్ని కూడా రక్షించుకుందాం' అన్న నినాదం ప్రతి వీధిలో ప్రతిధ్వనించింది. ఆ క్షణంలో హిందూ, ముస్లిం, సిక్కు, పంజాబీ, పఠాన్ అందరూ ఏక కంఠంతో నినదించారు. ఈ ఐక్యతే 1857 విప్లవానికి ఆత్మగా మారింది. బ్రిటిష్ సైన్యం ఢిల్లీని ముట్టడించినప్పుడు, జఫర్ చక్రవర్తి తన వయస్సును, బలహీనతను లెక్క చేయకుండా సైనికులను ఉత్తేజ పరుస్తూ వారికి ప్రేరణగా నిలిచాడు. ఆయన రాజభవనం నుండి వెలువడిన ఆదేశాలు కేవలం రాజకీయంగా కాకుండా, ధార్మికంగా, నైతికంగా జాతి ఉద్దీపనకు కారణమయ్యాయి.' ఈ భూమి మనది,

దాన్ని రక్షించుకోవడం మన ధర్మం' అని ఆయన ప్రకటించారు. ఈ ప్రకటనను.., 'కుల మతాలకు అతీతంగా హిందూ, ముస్లిం సైనికుల్ని కార్యోన్ముఖుల్ని చేసిన ఒక మంత్ర దండంలా ఆకాలపు బ్రిటిష్ పత్రికలు అభివర్ణించాయి. 'నాదేశ హిందూ, ముస్లిం సోదరులారా.. లేవండి. మేల్కొనండి. దేవుడు మనకు ప్రసాదించిన అనేక అనుగ్రహాల్లో స్వేఛ్ఛాస్వాతంత్ర్యాలు అత్యతవిలువైనవి' అంటూ ఆయన చేసే ఉద్వేగభరిత ప్రసంగాలను, రగిలించే ఉద్యమస్ఫూర్తిని పయామె ఆజాదీ నిర్భయంగా పతాక శీర్షికల్లో ప్రచురించేది. పతనం, నిర్బంధంఅయితే ఢిల్లీ పతనంతో విప్లవం నీరసించిపోయింది. బ్రిటిష్ సైనికుల దాడిలో అనేక మంది దేశభక్తులు హతమయ్యారు. జఫర్ కుటుంబ సభ్యులను ఆయన కళ్లముందే బ్రిటిష్ ముష్కరులు హతమార్చారు. అతడిని విచారణ పేరుతో పదవీచ్యుతుణ్ణి చేశారు. సింహాసనం నుంచి దించేసి, రంగూన్ (ప్రస్తుత మయన్మార్) జైలులో నిర్బంధించారు. అక్కడ ఆయనకు సమాధి కోసం స్థలం కూడా దొరకలేదు. ఆ బాధను ఆయన తన కవిత్వంలో ఇలా వ్యక్తం చేశారు జఫర్ :'కిత్నా హయ్ బద్ నసీబ్ జఫర్ , దఫన్ కే లియే దోగజ్ జమీన్ భీ న మిలీ కోయె యార్ మె.' ఈ కవితా పంక్తి ఒక చక్రవర్తి ఆవేదనా భరిత దుఃఖాన్ని ప్రతిబింబిస్తుంది. జఫర్ వారసత్వంబహదూర్ షా జఫర్ 1862 నవంబర్ 7న మరణించాడు. దాంతో ఆయన సామ్రాజ్యమే పతనమైంది తప్ప, స్వాతంత్ర్య స్ఫూర్తి కాదు. ఆయన నాయకత్వం లేకపోయినా, 1857 విప్లవం భారత జాతీయ చైతన్యానికి పునాది వేసింది. 1947లో భారతదేశం స్వతంత్రం పొందిన రోజు, అనేకమంది చరిత్రకారులు 'బహదూర్ షా జఫర్ ఆత్మ ఈ స్వాతంత్ర్యానికి సాక్షిగా నిలిచిఉంది' అని రాశారు. జఫర్ సాహిత్యం, త్యాగం, ఆత్మ గౌరవ విలువలు దేశ స్వాతంత్ర్యోద్యమానికి దీర్ఘకాల స్ఫూర్తిగా నిలిచాయి. ఆయన సాహిత్యం చెబుతున్నదేమిటంటే, 'దేశం బలహీనపడేది ఆయుధాలు కోల్పోయినప్పుడు కాదు, ఆత్మగౌరవం కోల్పోయినప్పుడు.' ఇది నేటి తరానికి ఒక బలమైన సందేశం1857 విప్లవం అణచివేత తరువాత కూడా బహదూర్ షా జఫర్ పేరు భారత జాతి గుండెల్లో సజీవంగానే ఉంది. ఆ కాలంలో బ్రిటిష్ ప్రభుత్వం ఆయనను దేశద్రోహిగా ప్రకటించినా, అదే పేరు తరువాత భారత జాతీయోద్యమంలో స్ఫూర్తి చిహ్నంగా మారింది. 1905లో బెంగాల్ విభజన వ్యతిరేక ఉద్యమం మొదలైనప్పుడు, జఫర్ కవిత్వంలోని 'జమీన్ – ఎ – హింద్ పర్ అల్లాహ్ కా ఫజల్ హై' అనే పంక్తులు స్వాతంత్ర్య గీతాలుగా పాడబడ్డాయి. ఆయన పేరు తిరుగుబాటుకు కాకుండా ధర్మసంకల్పానికి ప్రతీకగా మారింది. భారత జాతీయ కాంగ్రెస్ ప్రారంభ దశల్లోనూ జఫర్ జ్ఞాపకం ఒక ఆత్మీయ గౌరవంగా నిలిచింది. బాల గంగాధర తిలక్, మౌలానా ఆజాద్, జవహర్‌లాల్ నెహ్రూ వంటి నేతలు 1857 యుద్ధాన్ని భారత జాతీయ చైతన్యానికి 'మొదటి జ్వాల' గా పేర్కొనగా, ఆ జ్వాలకు రూపం ఇచ్చినవాడు బహదూర్ షా జఫర్ అని పేర్కొన్నారు. ఆయన చూపిన ఐక్యతా దృక్పథం, హిందూ, ముస్లింలను ఒకే జెండా కిందికి చేర్చిన ఆ భావజాలం తరువాతి దశాబ్దాల స్వాతంత్ర్య ఉద్యమానికి బాటలువేసింది. నేటి తరానికి సందేశం. నాటికాలంలో, స్వాతంత్ర్యం అంటే కేవలం రాజకీయ స్వేచ్ఛ కాదు, అది విలువల పరిరక్షణ కూడా. అధికారం, రాజ్యం చేతిలో లేకపోయినా, ఆత్మగౌరవం చేతిలో ఉండాలని బహదూర్ షా జఫర్ జీవితం మనకు నేర్పుతుంది.

కులం, మతం, జాతి అనే సరిహద్దులు చెరిపేసి, 'ముందు దేశం, భక్తి తరువాత' అన్న సజీవ స్ఫూర్తిని నింపిన అనుపమాన దేశ భక్తుడు జఫర్. 1857 విప్లవస్ఫూర్తి ఆయనతోనే ఆగిపోలేదు. అది నేటికీ భారతజాతి రక్తనాళాల్లో ప్రవహిస్తూనే ఉంది. ఆయన పేరు చరిత్రలో తొలి స్వాతంత్ర్య సమర యోధుడిగా నిలిచిపోయింది. ఆయన చూపిన మార్గమే ఈ భూమి పట్ల ప్రేమకు, త్యాగానికి చిరస్మరణీయ స్ఫూర్తి.



యండి. ఉస్మాన్ ఖాన్

# పర్వతాల దయ్యం - అందమైన మంచు చిరుతపులి



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

మంచు పర్వతాలకు అందాలను అద్దే జంతువులుగా "మంచు చిరుత పులులు" లేదా "స్నో లిపర్డ్స్"లు మన మనసులను దోచుకుంటూనే ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా మంచు చిరుత పులుల సంఖ్య గణనీయంగా తగ్గుతూ, జీవ వైవిధ్యానికి విఘాతంగా నిలుస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా వీటి సంఖ్య 3,920 నుంచి 6,590 వరకు మాత్రమే ఉన్నడాన్ని గమనించారు. వీటి వీటి వాస్తవ సంఖ్యను నిర్ధారించడం కష్టమే అయినప్పటికీ అంచనాలు వేయడం కొనసాగుతున్నది. ప్రపంచ దేశాల్లో మంచు చిరుతల సంఖ్య అత్యధికంగా చైనా (2,000 – 2,500)లో ఉండగా, మంగోలియా రెండవ స్థానంలో నిలిస్తున్నది. ఈ రెండు దేశాలతో పాటు ఇండియా, అఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్, భూటాన్ లాంటి మరో 12 దేశాల్లో కూడా ఈ జంతువులు మనుగడ సాగిస్తున్నాయి. అంతర్జాతీయ మంచు చిరుత పులుల దినోత్సవం : "అంతర్జాతీయ ప్రకృతి పరిరక్షణ సంఘం (ఐయూసిఎన్)" అధ్యయనాల ప్రకారం మంచు చిరుత పులుల మనుగడ ప్రశ్నార్థకంగా మారినుందని హెచ్చరిస్తున్నది. అంతరించే జీవ జాతుల జాబితాలో చేరడానికి దగ్గరగా ఉందని, ఈ జంతువులను పరిరక్షించుకోని యెడల రానున్న తరాలకు ఇవి కనిపించకుండా పోతాయని, కేవలం ఫోటోల్లో లేదా వీడియోల్లో మాత్రమే చూడాల్సి వస్తుందని విన్నవిస్తున్నారు. ఈ గంభీరమైన విషయాన్ని గుర్తించిన ఐరాస జనరల్ అసెంబ్లీ, వీటిని పరిక్షించుకోవడానికి కృషి చేయాల్సిన అవసరం ఏర్పడిందని తెలుపుతూ ప్రతి ఏట 23 అక్టోబర్ 23 రోజున "అంతర్జాతీయ మంచు చిరుత పులుల దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ ది స్నో లిపర్డ్స్)" పాటించారని ప్రపంచ దేశాలను కోరుతున్నది.

మంచు చిరుత పులులు తగ్గడానికి కారణాలు: కాల క్రమంలో మంచు చిరుతల సంఖ్య తగ్గడానికి ప్రధాన కారణాలుగా ప్రతికూల వాతావరణ మార్పులు, ఎముకలు/వెంట్రుకల కోసం అక్రమ వేటలు, సహజ ఆహారం అందక పోవడం, మానవ తప్పిదాలతో వీటి సంఖ్య తగ్గడం, వీటి ఆవాసాలు క్రమంగా కుచించుకుపోవడం లాంటివి ఉన్నాయి. అత్యధిక ఎత్తులపై మంచు పర్వతాల్లో నివసించగల మంచు చిరుతలు గర్జించలేవు. ఇవి ఒక రాత్రి పూట 25 మైళ్ల వరకు పరుగు తీయగలవు. వీటికి ఆహారంగా బ్లూ షీప్స్, ఐబెక్స్, హిమాలయన్ తెహర్, మర్మోట్, పీకా, హేర్స్, స్మల్ రొడెంట్స్ లాంటివి ఉపయోగపడుతున్నాయి. మంచులో కలిసి పోగల చర్మం వీటికి రక్షణగా నిలుస్తున్నది. దాదాపు 30 అడుగుల వరకు పైకి దూకగలుగుతుంది. దాదాపు 18 ఏండ్లు జీవించగలడా మంచు చిరుత పులులు అరుదైన, అందమైన, అమాయక జీవులుగా మానవ ఆవాసాలకు దూరంగా మంచు పర్వతాల్లో సంచరిస్తున్నాయి. అయినప్పటికీ మానవ వాంఛనీయ లేదా అవాంఛనీయ తప్పిదాలతో వీటి సంఖ్య తగ్గడం రాబోయే జీవ వైవిధ్య ప్రమాదాన్ని సూచిస్తున్నది. వీటి మనుగడకు అవసరమైన నీరు, ఆహారం, ఆరోగ్యకర జీవనాలను కల్పిస్తూ వీటి శ్రేయస్సుకు పాటుపడదాం.

రేపటి తరాలకు వీటిని అరుదైన ఆస్తులుగా బహుకరిద్దాం.

# కె. జి.బి.వి ని తనిఖీ చేసిన కలెక్టర్



**మహబూబ్ నగర్ 22 వుదయం** కె. జి.బి.వి ని తనిఖీ చేసిన కలెక్టర దేవరకద్ర మండలం కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను బుధవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్. ముందుగా పాఠశాలలో ఆవరణను పరిశీలించి. పాఠశాల ఆవరణం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం కు అంచనాలు రూపొందించి ప్రతిపాదనలు పంపాలని పంచాయతీ రాజ్ ఈ ఈ ని ఆదేశించారు. 10 వ తరగతి తెలుగు మీడియం తరగతి గదికి వెళ్ళి విద్యార్థులతో మాట్లాడారు మెనూ, ఆహార నాణ్యత ఎలా ఉంది విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పదవ తరగతి వార్షిక పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత శాతం సాధించాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. కేజీబీవీలో ఉన్న తరగతి గదులను, కంప్యూటర్ లాబ్ వంట గదులను, స్టోర్ రూమ్, తనిఖీ చేశారు. కేజీబీవీ స్టోర్ రూమ్ లో ఉన్నటువంటి వస్తువుల నాణ్యత, స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం కూడా పరిశీలించారు. సాంబార్లో సొరకాయ, క్యారెట్ లేకుండా , నీళ్ల లాగా చేయడం గమనించి కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు ఫుడ్ కమిటీ ప్రతి రోజు పరిశీలించాలని మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. మెనూ పాటించక నాణ్యమైన భోజనం అందించక నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ వెంట స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు. దేవరకద్ర మంలం కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను బుధవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్. ముందుగా పాఠశాలలో ఆవరణను పరిశీలించి. పాఠశాల ఆవరణం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం కు అంచనాలు రూపొందించి ప్రతిపాదనలు పంపాలని పంచాయతీ రాజ్ ఈ ఈ ని ఆదేశించారు.

# పాగుంట ఆలయంలో భక్తుల నిలువు దోపిడీ



**గద్వాల అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి)** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం కెటిదొడ్డి మండలంలోని వెంకటాపురం గ్రామంలోని పాగుంట శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో టెంకాయల అమ్మకటకు గడిచిన సంవత్సరం ఎనిమిది లక్షల ముప్పై వేలకు టెండరువేయగా ఈ సంవత్సరము ఏడు లక్షల ఎనవై అయిదు వేల రూపాయలకు టెండరు వేసి గడిచిన సంవత్సరము కన్న టెండరు తక్కువతో తీసుకున్న టెండరు దారు టెంకాయలు తక్కువగా విక్రయించ వలసి ఉండగా, గడిచిన సంవత్సరము కంటే ఎక్కువగా విక్రయించి భక్తుల నిలువు దోపిడీ చేయిస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. గడిచిన సంవత్సరము జోడి టెంకాయలు ఎనబై రూపాయలకు విక్రయిస్తుండగా, ఈ సంవత్సరము నూటా నలభై రూపాయలకు జోడి విక్రయిస్తున్నారని భక్తులు వాపోతున్నారు. చాలా ఎక్కువగా విక్రస్తున్నారని భక్తులు అడుగగా పూజా సామాగ్రి అన్నీ కలిపి ఇస్తున్నాము అంతకన్నా తక్కువగా ఇవ్వలేము ఎవ్వరికీ చెప్పుకుంటావో చెప్పుకో అని తల తిక్క జవాబులు ఇస్తున్నారని వ్యాపారస్థులు చెపుతున్నారని. దేవాళయాల దగ్గర ప్రయివేట్ టెండర్ వ్యక్తుల దోపిడీలకు పట్ట పగ్గాలు లేవని వీరిని పట్టించుకొనే అధికారులే లేరని భక్తులు వాపోతున్నారు. దేవాధాయ శాఖ అధికారులు నిమ్మకు నీరెట్టినట్లు వ్యవహరిస్తున్నారని భక్తులు వారి ఆవేదనను వ్యక్తపరిచారు. హైదరాబాద్ రేంజ్ దేవాధాయశాఖ అధికారులు వీరిపై చర్యతీసుకోవాలని,కళ్ళు మూసుకొని వ్యవహరిస్తున్న ఈఓ ను వెంటనే సస్పెంట్ చేయాలని భక్తులు ఆరోపిస్తున్నారు. శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి పేరు చెప్పుకొని బ్రతికేదానికన్నా శవాలపై చిల్లర ఎరుకొని బ్రతకాలి కానీ ఇదేమి బ్రతుకు అని భక్తులు తమ ఆవేదనను తెలుపుతున్నారు. గద్వాలకు చెందిన ఒక భక్తుడు తన కుటుంబ సమేతంగా పాగుంట శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు వెళ్లి కొబ్బరికాయలను కొనుటకై శాప్కు వెళ్లి విచారించాగా ఒక్క టెంకాయ 70 రూపాయలు చెప్పగా, ఎందుకు అంత ధర అని అడుగగా మేము మీకు పూజా సామాగ్రి అన్ని కలిపి ఇస్తామని జవాబు ఇచ్చారని, ఆ విషయమై గడిచిన సంవస్సరములో వేసిన టెండరు దారును ఈ విషయమై విచారించగా డేబై రూపాయల నుండి ఏనబై రూపాయలవరకు జోడి టెంకాయల సెట్ ను ఇచ్చేవారమణి జావాబు ఇచ్చారని భక్తులు తెలియజేశారాణి చెప్పడం జరిగింది. ఈ విషయమై టెంకాయలు విక్రయిస్తున్న వ్యాపారాస్తున్ని ఒక టెంకాయ మాత్రమే ఇవ్వండని అడిగినప్పుడు అలా కుదరదు అన్నీ కలిపి తీసుకోవాల్సిందేనని చెప్పడంతో వాగ్వాదం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు శాంతియుతంగా స్వామి దర్శనానికి వెళ్తన్న సమయంలో గొడవలు ఎందుకని భావించారు. వారు వాదనను ఆపి రెండు కొబ్బరికాయలకు రూ. 140 చెల్లించారు. ఇది జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రానికి చెందిన భక్తుని సమస్య మాత్రమే కాదు. ప్రతిరోజూ ఆలయానికి వచ్చే వందల మంది భక్తులు కూడా అధికధరలతో దోపిడీకి గురవుతున్నారు. ఆలయంలో జరుగుతున్న కుంభకోణం గురించి ఆలయ అధికారులకు తెలిసినా తెలియనట్లు వ్యవహరిస్తున్నారు. దేవస్థానం నిర్ణయించిన ధరలు ఈ విధంగా ఉండాలని, పూజా సామాగ్రి అంటే అగర్బత్తీలు, పువ్వులు కుంకుమతో కలిపి రూ.40కి విక్రయించాలని టెండారులో ఉండగా. ఒక్కో టెంకాయ ధర కనీసం 30 సెంటీమీటర్ల వ్యాసార్థంతో ఉండాలి. భక్తులు విడిగా కొబ్బరికాయ అడిగితే రూ.40కు విక్రయించాలనేది దేవస్థానం నిబంధనల్లో స్పష్టంగా ఉంది. అయినా అవేమీ అమలుకు నోచుకోవడం లేదు. టెంకాయ అమ్మకాలకు వేలంపాట నిర్వహించినప్పుడే నిబంధనలు పొందు పర్చారు. ధరల పట్టికను ఆలయ ప్రాంగణంలోని ప్రతి దుకాణంలో ఏర్పాటు చేయాలి అదనంగా భక్తులకు బురిడీ కొట్టిస్తూ అదనపు ధరలు ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారు. నిర్దేశించిన ధరలకే విక్రయించాలని ఆలయం నిర్దేశించిన ధరలకే అమ్మాలని ఆలయ ఈఓ పురేందర్ కుమార్ అన్నారు. అధికంగా తీసుకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. భక్తులు టెంకాయ అడిగితే అంత వరకే ఇవ్వాలని తెలిపారు. అదనంగా పూజా సామాగ్రి అంటగట్టకూడదు. ఈ విషయాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటాం అని తెలియజేశారు.

# క్వారీల్లో కాంటాల కిరికిరి లారీ డ్రైవర్లకు తప్పని తిప్పలు.?



**జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 22(వుదయం ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మహాదేవపూర్ మండలంలో ఏర్పాటైన ఇసుక క్వారీల్లో కాంటాల కిరికిరి నెలకొని లారీ డ్రైవర్లతో పాటు లేబర్ అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో మహాదేవపూర్ మండల వ్యాప్తంగా పదుల సంఖ్యలో ఏర్పాటైన ఇసుక క్వారీలో సమస్యలు లేకుండా వేబ్రిడ్జిలు ఏర్పాటు చేసి అధికారుల పర్యవేక్షణలో ఇసుక క్వారీల నిర్వహణ సాగింది అని ప్రజలనుకుంటున్నారు ఇదిలా ఉంటే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం మండలంలో ఏర్పాటు చేసిన ఇసుక క్వారీల్లోని ఓ క్వారీలో మూడు ప్రైవేటు కాంటాలు వెలిశాయి. దీంతో వే బ్రిడ్జుల యజమానులు ఎవరికివారు తమ వద్ద తూకం వేసుకొని వేబిల్లులు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తుండడంతో సమయానికి తూకం కాక గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని లారీ డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఎలాంటి ఇబ్బందులు లేకుండా గతంలో క్వారీల నిర్వహణ సాగిందని దీంతో అటు కూలీలకు చేతి నిండా పని దొరికింది ఇటు లారీ డ్రైవర్లు సమయానుకూలంగా క్వారీల నుండి బయలుదేరారు అని స్థానిక ప్రజలు తెలిపారు ఈ ప్రాంతంలో ఇసుక క్వారీలు బంద్ కావడంతో కొందరికి ఉపాధి లేకుండా పోయిందని ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ ఇసుక క్వారీలను ఏర్పాటు చేయడంతో పని దొరుకుతుందనే ఆశతో ఉన్న కూలీలకు కాంటాల యాజమానులు చేసే కిరికిరితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. క్వారీల్లో టీజీఎండిసి ద్వారా మాత్రమే ఏర్పాటైన కాంటాలలో తూకం వేసి వే బిల్లులు అందించి పారదర్శకంగా నిర్వహించాల్సిన క్వారీల్లో ప్రైవేటు వ్యక్తుల ద్వారా ఏర్పాటైన కాంటాలకు అనుమతులు ఉన్నాయా అంటూ ప్రజల్లో ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇసుక క్వారీలో కాంటాల యజమానుల మధ్య సమన్వయ లోపంతో దూర ప్రాంతాల నుండి వచ్చే లారీ డ్రైవర్లు క్వారీల్లో పనిచేసే కూలీలకు అనేక రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అధికారులు కాంటాల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చారా లేక మామూళ్లు గా వ్యవహరిస్తున్నారా అంటూ పలు రకాల ప్రశ్నలు తలెత్తుతున్నాయి ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఇసుక క్వారీలలో పర్యవేక్షించి కూలీలకు లారీ డ్రైవర్లకు సమస్యలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ సమావేశం జయప్రదం చేయండి.

## టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిని కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..



**రాయపర్తి అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి):** ఇటీవల కాలంలో విదేశీ పర్యటన విజయవంతంగా ముగించుకుని స్వదేశానికి తిరిగి విచ్చేసిన మనందరి ప్రియతమ నాయకురాలు టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్‌రెడ్డిని, ఎంమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రభుత్వ పథకాలు ప్రజల్లో వస్తున్న స్పందన రాయపర్తి మండల సమస్యలపై నాయకులతో సుధీర్ఘంగా చర్చించి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిసహకారంతో సమస్యల పరిష్కరణ కృషి చేస్తానాని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, టిపిసిసి మాజీ కార్యదర్శి బిళ్ళ సుధీర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడో, ఎందరో అభాగ్యులు బలికానున్నారో

### గుంతల రోడ్డు మరమ్మత్తులు జరిగేనా.. ప్రమాదాలను అరికట్టెనా?



**నర్సంపేట అక్టోబర్ 22 వుదయం ప్రతినిధి** నర్సంపేట పట్టణంలోని నల్లబెల్లికి వెళ్లే ప్రధాన రహదారి మాదన్నపేట రోడ్డు బస్టాండు మొదలుకొని పట్టణ శివారు వరకు కిలోమీటర్ మేర గుంతల రోడ్డు లో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బంది లకు గురవుతున్నారు. ఈ రోడ్డులో ఆటోలలో, కారులో నిత్యం ప్రయాణిస్తున్న వారు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రయాణిస్తున్న సమయంలో ఒళ్ళు హూనం అవుతుందని తద్వారా వాహనాలు కూడా తరచూ రిపేర్ల వస్తున్నాయని ఆటో డ్రైవర్లు వారు రోజు మొత్తం ఆటో నడిపి చేసిన సొమ్మంతా రిపేర్లకే పెట్టవలసి వస్తుందని వాపోతున్నారు. గత రెండు సంవత్సరాల కాలం నుండి ఈ రోడ్డును పట్టించుకున్న నాధుడు లేడని ప్రతిరోజు ఇద్దరూ లేక ముగ్గురు వాహనదారులు బండ్లపై నుండి కిందపడి ప్రమాదాలకు గురవుతున్నారని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. వర్షాకాలంలో భారీగా ఏర్పడిన గుంతల్లో నీరు చేరి ఎక్కడ ఏ గుంత ఉందో తెలియక వాహనదారులు నీరు చేరిన గుంతల్లో పడిన సందర్భాలు కూడా ఉన్నాయని ప్రజలు అనుకుంటున్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టిం చుకునే నాధుడే కరువయ్యాడని నర్సంపేట శాసనసభ్యులు మీరైనా స్పందించి మమ్మల్ని బాధల నుండి విము క్తులను చేయాలని ప్రజలు మొరపెట్టుకుంటున్నారు. నర్సంపేట పట్టణం గ్రామపంచాయతీ నుండి మున్సి పాలిటీకి ఎదిగిన కోట్ల నిధులు సమ కోరుతున్న పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ సరిలేనందున ప్రజలకు ఇబ్బం దులు గురవుతున్నారని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి గుంతల రహదారిని సరిచేసి ప్రమాదాలను అరికట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల వాలంటీర్ల ప్రత్యేక శీతాకాల శిబిరం



**మహబూబ్ నగర్ 22 అక్టోబర్ వుదయం** తెలంగాణా గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల ఆధ్వర్యంలో మల్లెబోయినపల్లె గ్రామం నందు ప్రత్యేక 7 రోజుల శీతాకాల శిబిరంను ఏర్పాటు చేయడమైనది. దీనిలో భాగంగా రెండవ రోజు వాలంటీర్లు ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రపరుచుట మరియు సీజనల్ వ్యాధులు గురించి అవగాహన కార్యక్రమంను చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం నందు మాజీ ఎంపీపీ వెంకటన్న గారు, పంచాయతీ కార్యదర్శి రవీందర్ రెడ్డి గారు, %వీుఖ్యూ% పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయ ప్రకాష్ గారు,గ్రామ పెద్దలు,ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీలక్ష్మి మరియు మెంబర్ సోనీ గారు పాల్గొన్నారు.

## మద్యం త్రాగి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష

**వెల్దండ అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి)** మద్యం త్రాగి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష పడిన సంఘటన చోటుచేసుకుంది వివరాల్లోకెళ్తే వెల్దండ పోలీస్ ఎన్ఫోర్స్మెంట్ విధులలో భాగంగా మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నేషనల్ హైవే పై వాహనాలు తనిఖీ చేయుచుండగా, జడ్చర్ల మండలం పెద్ద ఆదిరాల చిన్న ఆదిరాల గ్రామానికి చెందిన చింతకింది నరసింహ అను వ్యక్తి మద్యం సేవించి వాహనము నడుపుతూ రాగా అతనిని వెల్దండ పోలీసు వారు ఆపి టెస్ట్ చేయగా, అతను డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో దొరికినాడు, అనంతరం వ్యక్తిని కల్వకుర్తి కోర్టు నందు ప్రవేశపెట్టగా జడ్జి జాడ కావ్య అతనికి 2రోజులు సాధారణ జైలు శిక్ష మరియు 600 రూపాయలు జరిమానా విధించి నట్లు వెల్దండ ఎస్ఐ కురుమూర్తి తెలిపారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి

### మండల పశువైద్యాధికారి శ్యాంసుందర్



**వెల్దండ అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి)** మండల పరిధిలోని కుప్పగండ్ల మరియు బైరాపూర్ గ్రామల లోపశువులకు గాలికుంటు వ్యాధి రోగ నివారణ టీకాలు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పశువైద్యాధికారి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో రైతులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా ఇప్పించాలని పలు సూచనలు సలహాలు అందించారు,పశువైద్య సిబ్బంది నరేష్ రెడ్డి, నరసింహ, ఫణిందర్ రెడ్డి, శ్రీను, తిరుపతయ్య, గోపాలమిత్రలు బాలు, మొగులయ్య, సాయిబాబా, విజేందర్ రైతులు విష్ణు,భరత్, చెన్నయ్య గౌడ్, రవి, రవీందర్ రెడ్డి, నారయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

### తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ మెంబర్ సెక్రెటరీ (జడ్జి) చిలుకమారి పంచాక్షరీ



**జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి):** పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి అని తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ మెంబర్ సెక్రెటరీ (జడ్జి) చిలుకమారి పంచాక్షరీ అన్నారు బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని ఎం. జె. పి స్కూల్ అలాగే కస్తూర్బా స్కూల్, గ్రామపంచాయతీ భవనంలో ఏర్పాటు చేసిన విలేజ్ లీగల్ కేర్ అండ్ సపోర్ట్ సెంటర్ను తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ మెంబర్ సెక్రెటరీ (జడ్జి) చిలుకమారి పంచాక్షరీ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలల ప్రిన్సిపాల్స్ తో కలిసి వంటగదులను, డైనింగ్ హాల్స్, టాయిలెట్స్ మరియు తరగతి గదులను జడ్జి పరిశీలించారు. అనంతరం పంచాక్షరి జడ్జి మాట్లాడుతూ పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మంచి నాణ్యతమైన భోజనం అందించాలని మంచి చదువు బోధించాలని, స్కూల్ ప్రిన్సిపాల్ లకు సూచించారు. అలాగే విద్యార్థులతో మాట్లాడుతూ భవిష్యత్తులో మీరు ఏ లక్ష్యం కోసం చూస్తున్నారో ఆ లక్ష్యం అందే వరకు ఉన్నతమైన చదువులు చదివి మీ లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి.ఎల్.వి మంగళపల్లి శ్రీనివాస్, ఎస్ ఐ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తులు సమర్పించిన ఎమ్మెల్యే జారె



**అశ్వరావుపేట అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి):** అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న పేదకుటుంబాలకు ఆర్థిక చేయూత కోసం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక చొరవ కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని తెలంగాణ సచివాలయం (సెక్రటేరియట్) లో ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంర్ఫ్) కోసం స్వీకరించిన 120 దరఖాస్తులను నేడు సంబంధిత అధికారులకు స్వయంగా అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి కుటుంబం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఉపశమనాన్ని పొందేలా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా వైద్య చికిత్స అవసరమున్న ప్రతి అర్హత కలిగిన కుటుంబం తమ వివరాలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి అందజేయాలని వారికి ప్రభుత్వ నుంచి ఉచితంగా వైద్య సహాయం అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు.

# కొత్తగూడెంలో తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ

**ఖమ్మం వుదయం ప్రతినిధి అక్టోబర్ 22** సిఎస్ఆర్ సమీకరణకు మంత్రి తుమ్మల కృషి దేశంలోనే తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని కొత్తగూడెంలో అత్యాధునిక వసతులతో నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ఠమైన ప్రణాళికను సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం సెక్రటేరియట్‌లో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్, విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణాతో సమావేశమయ్యారు. యూనివర్సిటీ నిర్మాణ ప్రగతిపై చర్చించి, అవసరమైన సూచనలు చేశారు. ప్రపంచంలో రెండో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కొత్తగూడెంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ కొత్తగూడంలోని



మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్స్ యూనివర్సిటీగా మార్చుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశ విద్యా చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఇది భారతదేశంలో తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కాగా, ప్రపంచంలో రెండోది మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. ప్రతిష్ఠాత్మక ఈ విద్యాసంస్థకు మాజీ ప్రధాని, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు ఇవ్వడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం గౌరవప్రదమైన నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. ఆధునిక సదుపాయాలు కలిగిన క్యాంపస్ కావాలి" మంత్రి తుమ్మల యూనివర్సిటీని అన్ని రకాల ఆధునిక మౌళిక సదుపాయాలతో, భవిష్యత్ తరాలకు అనుగుణంగా రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. విద్యార్థులు, అధ్యాపకులు సౌకర్యవంతమైన వాతావరణంలో నేర్చుకునేలా తరగతి గదులు, హాస్టళ్లు, గ్రంథాలయాలు,ప్రయోగశాలలు నిర్మించాలన్నారు. యూనివర్సిటీ భవన నిర్మాణ రూపకల్పనను దేశంలోని అగ్రశ్రేణి ఆర్కిటెక్ట్‌ల ద్వారా రూపొందించి, అంతర్జాతీయ ప్రమాణాలకు తగిన మోడల్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. పి హెచ్ డి కోర్సులు వచ్చే ఏడాది నుంచే ప్రస్తుతం ఉన్న మైనింగ్ యూనివర్సిటీలో అండర్ గ్రాడ్యుయేట్ (యు జి) మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) వచ్చే విద్యా సంవత్సరం నుంచే . కోర్సులు ప్రారంభించాలనే ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యు జె సి) తో చర్చలు జరిపి అవసరమైన అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు. "ఈ యూనివర్సిటీ నుంచి భవిష్యత్ భూశాస్త్రవేత్తలు, ఖనిజ నిపుణులు, పర్యావరణ శాస్త్రవేత్తలు దేశ నిర్మాణంలో కీలక పాత్ర సి ఎస్ ఆర్ నిధులతో ప్రాజెక్ట్ ముందుకు ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ నిర్మాణానికి అవసరమైన భారీ నిధుల సమీకరణ కోసం ఎన్ ఎం ఎన్ డి సి సింగరేణి, జరుగుతోందన్నారు. వచ్చే వారంలో ముఖ్యమంత్రిని కలిసి యూనివర్సిటీ నిర్మాణ ప్రణాళిక, నిధుల అంశాలపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. అప్పటివరకు ఆర్కిటెక్ట్ డిజైన్‌లు, ఖర్చు అంచనాలు సిద్ధం చేయాలని" అధికారులను ఆదేశించారు. 300 ఎకరాల్లో భవిష్యత్ శాస్త్రవేత్తల కేంద్రం కొత్తగూడంలో 300 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబోయే ఈ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ, విద్యా–ఉపాధి రంగాల్లో నూతన దిశగా మారనుందని తుమ్మల అన్నారు. "ఈ యూనివర్సిటీ తెలంగాణ విద్యా రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తుంది. ఇక్కడి నుంచి వేలాది మంది యువ శాస్త్రవేత్తలు తయారవుతారు. ఇది తెలంగాణకు గర్వకారణం అవుతుంది" అని మంత్రి అభిప్రాయపడ్డారు. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనతో తెలంగాణ విద్యా రంగం కొత్త మైలురాయిని అధిగమిస్తుందని మంత్రి పేర్కొన్నారు."భూశాస్త్రం, పర్యావరణం, ఖనిజ సంపదల వినియోగం, వాతావరణ మార్పులపై పరిశోధనలో ఈ యూనివర్సిటీ ప్రముఖ కేంద్రంగా నిలుస్తుంది. మన భవిష్యత్ తరాలు ప్రకృతి వనరులను సంరక్షించేందుకు శాస్త్రీయ దృష్టికోణాన్ని అలవరుచుకుంటాయని తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.

# టీబీ రహిత సమాజం కోసం చిత్తశుద్ధితో పనిచేయాలి: డాక్టర్ సుబ్బారావు



**మధిర,అక్టోబర్ 22(వుదయం ప్రతినిధి)** మండల పరిధిలో పీహెచ్ సీ దెందుకూరులో బుధవారం నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున జిల్లా క్షయ నివారణ ప్రోగ్రాం అధికారి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలతో క్షయనివారణలో ఉత్తమ వైద్యుడుగా గుర్తింపు పొందిన డాక్టర్ వరికూటి సుబ్బారావు ఆకస్మికంగా పీహెచ్ సీ ని తనిఖీ చేసి సిబ్బంది హాజరు వివరాలు, ఫేస్ అటెండెన్స్ గురించి రికార్డ్స్ పరిశీలించి పారా మెడికల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం టీబీ కేసులు నమోదు తెమడ సేకరణ శాంపిల్,టీబీ ముక్త్ భారత్ పని టార్గెట్ ను సిబ్బందినీ అడిగి తెలుసుకొని టీబీ రహిత సమాజం కోసం ప్రతి పారా మెడికల్ సిబ్బంది సహృదయం తో పని చెయ్యాలి అనిప్రజలకు టీబీ గురించి అవగాహన పరిచి, మందులు సకాలలో పేషెంట్ వేసుకోనే విధంగా డాట్ ప్రొవైడర్ సహకరించాలి అని తెలిపారు. టీబీ చిత్ర పటాల అవగాహన నిమిత్తం డాక్టర్ సుబ్బారావు,పారా మెడికల్ సిబ్బంది చేతులు మీదుగా ఆవిష్కరణ చేసి గ్రామాల్లో ప్రజలను టీబీ పై అప్రమత్తంగా ఉండే విధంగా చూడాలని తెలిపారు. దీర్ఘ కాలంగా అనారోగ్యంతో బాధ పడుతు ఉచిత మందులు వాడుతున్న కొంతమంది పేషెంట్ కార్డులు తనిఖీచేసి ఆరోగ్య సూత్రాలు బోధించినారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ పృథ్వీ రాజ్, డాక్టర్ చెరుకూరి దివ్య శృతి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు, టీబీ యూనిట్ మధిర ట్రీట్మెంట్ సూపర్ వైజర్ సందీఫ్ టీబీ నోడల్ పర్సన్ లంకా కొండయ్య, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసరావు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ సమావేశం జయప్రదం చేయండి వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్



**నర్సంపేట అక్టోబర్ 22 వుదయం ప్రతినిధి** నర్సంపేట పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మెదక్ జిల్లా చేగుంట మండలం కర్ణాలపల్లి రేణుక ఎల్లమ్మ ఆలయం ఆవరణలో ఈ నెల 24న జరిగే గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ సమావేశం జయప్రదం చేయాలని మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ పిలుపునిచ్చారు. జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్ అధ్యక్షతన బుధవారం నిర్వహించినారు. రమేష్ గౌడ్ మాట్లాడుతూ గత రెండేళ్లుగా తాటి చెట్టు పై నుంచి ప్రమాదవశాత్తు కింద పడి తీవ్రంగా గాయపడిన, చనిపోయిన గీత కార్మికులకు ఎక్స్ గ్రేషియా, నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. పెండింగ్ ఎక్స్ గ్రేషియా, పింఛన్లు, కాటమయ్య రక్షణ కవచాలు (కిట్లు )తదితర సమస్యల పరిష్కారం కోసం మహాసభలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సొల్తీ సారయ్య గౌడ్, గోడిశాల సదానందం గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, మచ్చిక రాజు గౌడ్, కోల వెంకటేశ్వర్లు గౌడ్, గిరాగాని కిరణ్ గౌడ్, తాళ్లపెల్లి చంద్రమౌళి గౌడ్, వేముల శ్రీనివాస్ గౌడ్, పోశాల రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పోలీస్ స్టేషన్ విధివిధానాలపై అవగాహన కార్యక్రమం




రామకృష్ణాపూర్ /అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి) పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా బుదవారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై జి రాజశేఖర్ విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఓపెన్ హౌస్ కార్యక్రమానికి పట్టణంలోని తవక్కల్ పాఠశాల విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసులు ఉపయోగిస్తున్న టెక్నాలజీ గురించి, రిసెప్షన్, స్టేషన్ రైటర్, వి హెచ్ ఎఫ్ సెట్, టెలికాన్ఫరెన్స్, ఆన్ లైన్ ఎఫ్ఐఆర్, పార్టు మ్యాప్, ఆయుధాలు భద్రపరచు రూమ్, సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్, మైనర్ డ్రైవింగ్ చేయవద్దని, మోటర్ వాహనాల చట్టాల వివిధ రకాల బందోబస్తు గురించి, విద్యార్థినీ విద్యార్థులకు ఎస్సై అవగాహన కల్పించారు. డయల్ 100, షీ టీం, సైబర్ క్రైమ్, ఆయుధాల పనితీరు పై అవగాహన కల్పించారు. విద్యార్థులు జీవితంలో సాధించాల్సిన అంశాల గురించి, చదువు ప్రాముఖ్యత గురించి ఎస్సై తెలియజేశారు.

# 108 102 అంబులెన్స్ ను తనిఖీ చేసిన నేషనల్ క్వాలిటీ ఆడిటర్ జి వెంకటేశ్వర్లు



గద్వాల అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి): ఐజ ప్రైమరీ హెల్త్ సెంటర్ దగ్గర ఉన్న 108 102 అంబులెన్స్ ను తనిఖీ చేసిన నేషనల్ క్వాలిటీ ఆడిటర్ జి వెంకటేశ్వర్లు ఈరోజు ఐజ 108 &102 అంబులెన్స్ లోని రికార్డులు వైద్య పరికరాలు పరిశీలించడం జరిగింది. ఆక్సిజన్ మెడికల్ ఎక్విప్మెంట్ మెడిసిన్స్ అట్రోఫీన్ ఆక్సిటోసిన్ ఎమర్జెన్సీ డ్రగ్స్ తనిఖీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఐజ మండల ప్రజలందరూ అందుబాటులో ఉండాలని అవసరమైన ప్రజలకు ప్రథమ చికిత్స చేయాలని తక్షణమే స్పందించే తత్వం ఉండాలని ఉద్యోగులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది జిల్లా కోఆర్డినేటర్ డి రత్నమయ్య మాట్లాడుతూ అంబులెన్సులు 24 గంటలు అందుబాటులో ఉంటావని తెలపడం జరిగింది 108 కి కాల్ చేసిన ప్రతి ఒక్కరికి తక్షణమే స్పందించి క్షతగాత్రులను దగ్గరలో ఉన్న గవర్నమెంట్ హాస్పిటల్ కు చేరవేయబడుతుంది ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నర్సింలు మరియు పైలెట్ ఈదన్న కెప్టెన్ భార్గవ్ హైమద్ పాల్గొనడం జరిగింది

# జిల్లాలోని రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం

♦ జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్



గద్వాల అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బుధవారం రోజు కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత పౌరసరఫరాల అధికారులు, జిల్లాలోని రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైస్ మిల్లులకు కేటాయించిన సిఎంఆర్ లక్ష్యాలను పూర్తిచేసే విధంగా ఆయా రైస్ మిల్లర్ల నిర్వాహకులు కృషి చేయాలని కోరారు. ఖరీఫ్ 2025-26 సంవత్సరానికి సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నవంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభించడం జరుగుతుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మిల్లర్లు సహకరించాలని అన్నారు. మిల్లర్లకు అసౌకర్యం కలగకుండా అవసరమైన గన్ని బ్యాగులు ప్యాడి క్లీనర్లు, రవాణా, గోదాముల ఏర్పాట్లు చేయాలని సంబంధిత పౌరసరఫరాల అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ ఏడాది జిల్లాలో 2.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతుల నుంచి వచ్చే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నట్లు చెప్పారు. గత సీజన్లో వచ్చిన సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఈ ఖరీఫ్ లో ఎలాంటి సమస్యలు రాకుండ ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. రైస్ మిల్లుల వారిగా పిపి సెంటర్లను ట్యాగ్ చేసి ధాన్యాన్ని తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విమల, రైస్ మిల్లర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు రామలింగేశ్వర కామ్లే, కార్యదర్శి సుదర్శన్, మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు

# ఎంజెపి కళాశాల విద్యార్థులకు రక్త పరీక్షలు

- నిర్వహించిన వైద్యులు



గద్వాల అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి): ధరూర్‌లోని పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆయేషా నేతృత్వంలోని ఇంటర్న్‌లు ఆశాలతో కూడిన వైద్య బృందం 2025 అక్టోబర్ 22న ధరూర్‌లోని ఎంజెపిటిబిసిడబ్ల్యుఆర్డిసిడబ్ల్యులో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించింది. విద్యార్థులకు రక్త (హెచ్‌బి) పరీక్షలు నిర్వహించగా వైద్యులు విశ్లేషించి యువ బాలికలకు సాధారణ హెచ్‌బి స్థాయిల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ బృందం ఆరోగ్యకరమైన హెచ్‌బి స్థాయిలు, సాధారణ అయోడిన్ స్థాయిలు మొత్తం ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరచాలి నిర్వహించాలి అనే అంశంపై ఒక సెషన్ నిర్వహించింది. ఎంజెపి కళాశాల అందించిన డైట్ మెనూను వారు అభినందించారు అందించిన ఆహారాన్ని వృధా చేయకుండా విద్యార్థులు బాగా పోషకాహారం తీసుకోవాలని చెప్పారు ప్రోబయోటిక్ తీసుకోవడం నీరు తీసుకోవడం పరిశుభ్రత రోజువారీ స్నానం, బట్టలు ఎండలో ఆరబెట్టడం, జుట్టు శుభ్రపరచడం, గోర్లు కత్తిరించడం, సమతుల్య ఆహారం మొదలైన వాటిపై వారు నొక్కి చెప్పారు ఈ సందర్భంగాగా ప్రిన్సిపాల్ హుస్సేనప్ప గమెడికల్ ఆఫీసర్ వారి బృందానికి అభినందనలు తెలియజేసారు

# శ్రీ పాగుంట లక్ష్మీ వెంకన్న స్వామి వారి రథోత్సవం

-రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



గద్వాల అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి): గద్వాల నియోజకవర్గం కె టి దొడ్డి మండలం పాగుంట శ్రీ స్వయంబు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం అంగరంగ వైభోగంగా జరిగింది ఈ రథోస్సవాన్ని తిలకించిడానికి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్,కర్ణాటక, మహారాష్ట్ర ల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారి మొక్కులు తీర్చుకుంటారని బుధవారం ఒక్క రోజే దాధాపు ఇరవై అయిదు వేల మంది దర్శించుకున్నారని ఆలయ ఈ ఒ పురేందర్ చెప్పడం జరిగింది శ్రీ శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు జాతర సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి దేవాలయంలో స్వామి వారికి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం రథోత్సవాన్ని పూజలు నిర్వహించి . స్వయంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా రథోత్సవం లాగారు రథోత్సవాన్ని ప్రారంభించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ జాతర సందడి మొదలైంది. జోగుళాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనాయి. నేటి నుంచి తెలంగాణలో జాతర్ల సందడి మొదలైతాయని అన్నారు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో రైతులందరూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో పాడి పంటల తో కళకళాలడాలని నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా దేవున్ని ప్రార్థిస్తున్నాను. అని అన్నారు జాతరకు వచ్చే భక్తులకు అన్ని వసతులను కల్పించే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ ఆలయం కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీ సర్పంచ్ ఆంజనేయులు నాయకులు ఉరుకుందు, నవీన్ రెడ్డి, యుగంధర్ గౌడ్, శేఖర్ రెడ్డి,రాజేష్, చంద్రశేఖర్, తిమ్మారెడ్డి , గోపాల్ రెడ్డి, అమరేష్, గోపి, శేఖర్ రెడ్డి, పవన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి లో ఘనంగా అశ్వకుల్లాఖాన్ జయంతి వేడుకలు



మందమర్రి, అక్టోబర్ 22(వుదయం విలేకరి): మందమర్రి ప్రముఖ స్వతంత్ర సమరయోధులు అశ్వకుల్లా ఖాన్ జయంతి వేడుకలు మాజీ ఆర్మీ జవాన్ రాజేష్ కుమార్ పులిహార విహాల్ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు పట్టణంలోని సింగరేణి హైస్కూల్లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అశ్వకుల్లా ఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్లోని షాజహాన్ పూర్ ముస్లిం కుటుంబంలో జన్మించి చిన్న వయసులోనే దేశభక్తి బావానని పెంపొందించుకొని స్వాతంత్ర పోరాటంలో ఆసక్తిని పెంచుకొని గాంధీజీ సహాయాన్ని నిరాకరణ ఉద్యమంతో స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నాడన్నారు. చిన్నతనం నుండి దేశ స్వతంత్రం కోసం వీరోచితంగా పోరాడి దేశ స్వతంత్రం కోసం వీర మరణం పొందారని ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి దేశభక్తిని పెంపొందించుకోవడంతోపాటు స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు అనంతరం రాజేష్ విహారు మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తి భావాన్ని పెంపొందించే లక్ష్యంతో పాఠశాలలో స్వాతంత్ర సమరయోధుల మహనీయుల జయంతి వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బైక్ అదుపుతప్పి మహిళ అక్కడికక్కడే మృతి



ధర్మపురి అక్టోబర్ 22(వుదయం విలేకరి): బైక్ అదుపుతప్పి మహిళ అక్కడికక్కడే మృతి చెందిన ఘటన బుధవారం నెరేళ్ల వద్ద చోటుచేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం మండలంలోని నెరేళ్ల గ్రామానికి చెందిన వేముల. పుష్పలత (50) సాయంత్రం వ్యవసాయ పని నిమిత్తం వెళ్లి పత్తి బస్తాను బైక్ పై తీసుకుని తిరిగి ఇంటికి వస్తుండగా గేద హఠాత్తుగా రొడ్డుపైకి అడ్డుగా రావడంతో బైక్ పై నుండి ఆమె ఎగిరి రోడ్డు పైన పడింది.తలకు తీవ్రమైన గాయమై తీవ్ర రక్తస్రావం జరిగి పుష్పాలత అక్కడికక్కడే మృతి చెందింది.బైక్ పై ఉన్న మరో ఇరువురు కసారపు. సంతోష్,మేడి.గౌరవ్వ లకు స్వల్ప గాయాలయ్యాయి.వారిని మెరుగైన వైద్యచికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.మృతురాలికి భర్త వేముల చంద్రయ్య ,ఈమెకు ముగ్గురు కుమారులు ఉన్నారు.పోలిసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

# మండల బీజేవైఎం అధ్యక్షుని ఎన్నిక



జన్నారం, అక్టోబర్ 22(వుదయం విలేకరి) జన్నారం మండల నూతన బిజెవైఎం అధ్యక్షులుగా కందుల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ ఆధ్వర్యంలో రమేష్ ను నియమించారు.దేవునిగూడ గ్రామ స్థాయిలో పార్టీ తరపున ఆయన చేసిన సేవలను, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పార్టీ కోసం నా వంతు కృషి చేస్తానన్నారు. బీజెవైఎం మండల అధ్యక్షులుగా నియమించినందుకు రితేష్ రాథోడ్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

# కార్యాలయం ఆఫీస్ బోర్డు కు నల్ల రంగు పూయించిన ఆర్టిఏ అధికారులు




గద్వాల అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని మానవపాడు మండలం...జల్లాపూర్ స్టేజి సమీపంలో జాతీయ రహదారి పై ఏర్పాటు చేసిన బార్డర్ చెక్ పోస్ట్ ను రాష్ట ప్రభుత్వ నిర్ణయం మేరకు మూసి వేసిన అధికారులు.

# మిత్ర ఇండస్ట్రీస్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నారాయణపేట అక్టోబర్ 22(వుదయం ప్రతినిధి): నారాయణపేట జిల్లా కోటకొండ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మిత్ర ఇండస్ట్రీస్ 4 టన్ రైస్ మిల్ ను ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని స్థానిక యువతకు ఉపాధి దొరకడమే కాకుండా ఆర్థికాభివృద్ధికి దోహదం అవుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాల సాయంతో చిన్న మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బండి వేణుగోపాల్,శివన్న సైన్యం యూత్ కుర్వ మనోజ్, మసి పవన్, బండి ఆనంద్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్




నారాయణపేట టౌన్ అక్టోబర్ 22(వుదయం ప్రతినిధి): ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం త్వరగా అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో షెడ్యూల్ కులాలు తెగల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసులను పోలీసు అధికారులు సీరియస్ గా తీసుకుని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. సమావేశంలో డిఎస్పి నల్లపు లింగయ్య 2023 లో 31, 2024 లో 34, 2025 లో ఇప్పటిదాకా 13 ఎస్సీ ఎస్టీ కేసులు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల లో నమోదు అయ్యాయని, వాటిలో 13 కేసులకు గాను 3 కేసులు చార్జిషీట్ కు రెడీగా ఉన్నాయని, మిగతావి విచారణ దశలో ఉన్నాయనీ, మరి కొన్ని కేసులకు సంబంధించి డాక్యుమెంట్స్ రావాల్సి ఉందని తెలిపారు. ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించి బాధితులకు నష్టపరిహారం అందించడంలో బడ్జెట్ కారణంగా ఆలస్యం జరుగుతుందని సి సెక్షన్ అధికారిని రాణి దేవి జిల్లా కలెక్టర్ కి తెలిపారు. బడ్జెట్ వచ్చిన వెంటనే రెండు వారాలకోసారి నష్టపరిహారం చెల్లించే విధంగా చూస్తామని ఆమె చెప్పారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీకి తమ పోలీసు శాఖ పరంగా పూర్తి స్థాయి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, షెడ్యూల్ కులాలు తెగల అభివృద్ధి అధికారి అబ్దుల్ ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్రా యాత్రికులను సన్మానించిన పేట ఎమ్మెల్యే



నారాయణపేట అక్టోబర్ 22(వుదయం ప్రతినిధి) : నారాయణపేట పట్టణానికి చెందిన పలువురు ముస్లిం సోదరులు పవిత్ర ఉమ్రా(మక్కా) యాత్రకు వెళ్తున్న సందర్బంగా వారిని బుధవారం ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం. పర్ణిక రెడ్డి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర మక్కా యాత్ర సఫలం కావాలని,నారాయణపేట నియోజకవర్గం అభివృద్ధి కోసం,మరియు ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ ప్రార్థించాలని యత్రికులను కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి. సలీం, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మహిమోద్ ఖురేషి, యూత్ అధ్యక్షులు యూసుఫ్ తాజ్, పోర్ల మైనొద్దీన్, మున్వర్, అహ్మద్ లాటి,కుత్బుద్దీన్,షా నావజ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# 17 రకాల వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటు చేయాలి సిఐటియు డిమాండ్




గద్వాల అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి): కేరళ తరహాలో కేంద్ర ప్రభుత్వం దేశావ్యాప్తంగా 17 రకాల వెల్ఫేర్ బోర్డులు వెంటనే ఏర్పాటు చేయాలని ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు డిమాండ్ చేశారు. బుధవారం రోజు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వాల్మీకి కమ్యూనిటీ హాల్లో జరిగిన హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ మూడవ జిల్లా మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో కార్మికుల సంక్షేమం కోసం అక్కడి ప్రభుత్వం 17 రకాల వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటు చేసిందని,కేంద్ర ప్రభుత్వం కూడా ఆ విదంగా కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కేరళ రాష్ట్రంలో హమాలీ కార్మికుడు చనిపోతే అక్కడి ప్రభుత్వం 16 లక్షలు పరిహారాన్ని చెల్లిస్తుందని,ప్రమాదం జరిగి గాయపడితే 7 లక్షల రూపాయలు అందిస్తున్నదని, విద్యా,గృహ అవసరాల కోసం రుణాలను అందిస్తుందని, 60 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పింఛన్ అందిస్తుందని తెలిపారు.దేశవ్యాప్తంగా ఎగుమతి దిగుమతుల రంగంలో, వస్తు సేవలను అందించడంలో దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న హమాలీలకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ప్రశ్నించారు. ఐఎల్ ఓ నిబంధనల ప్రకారం కార్మికుడి చేత 50 కేజీ ల కంటే ఎక్కువ బరువు చేయించకూడదని,కానీ హమాలీ కార్మికులతో క్వింటల్ కంటే ఎక్కువ బరువు పని చేయిస్తూ కార్మికుల అనారోగ్యాలకు కారణం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ రంగ కార్మికులకు పని ప్రదేశాలలో హమాలీ అడ్డాలను ఏర్పాటు చేయకపోవడం వల్ల ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేస్తామని,హమాలీ కాలనీలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు.ప్రభుత్వ భూములను,10 శాతం స్థలాలను కబ్జాదారులు ఆక్రమించుకుంటూ ఉంటే చూస్తూ ఊరుకున్న ప్రభుత్వం,అధికార యంత్రాంగం సంపద సృష్టికి మూలమైన కార్మిక వర్గానికి స్థలాలు కేటాయించడానికి మాత్రం ఆసక్తి చూపడం లేదన్నారు.అడ్డా మీది హమాలీలకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడం వల్ల కొన్ని సందర్భాలలో కూలీ పని దొరకక కుటుంబంతో పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.లక్షల కోట్ల ప్రజాధనాన్ని వృధా చేస్తున్న ప్రభుత్వము కార్మిక వర్గ ఉపాధికి ఎందుకు గ్యారెంటీ ఇవ్వటం లేదని ప్రశ్నించారు.నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న నేటి తరుణంలో హమాలీ కార్మికులు తమ పిల్లలకు నాణ్యమైన విద్య, వైద్యాన్ని అందించడం అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పని ప్రదేశాలలో ప్రమాదవశాత్తు జరిగే ప్రమాదాలకు యాజమాన్యాలు బాధ్యత వహించకపోవడం వల్ల,ఇటు ప్రభుత్వం నుండి సహకారం అందించకపోవడం వల్ల గాయపడిన కార్మికుడు ఇంటి దగ్గరే ఉండాల్సి వస్తుందని, దీని వల్ల కుటుంబం మొత్తం పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలీలకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేయకపోవడం వల్ల సంక్షేమ పథకాల అమలులో వెనుకబడి ఉన్నారని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యత హమాలీ రంగ కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కుటుంబ సభ్యుల విద్య, వైద్యం, గృహ అవసరాల కోసం ప్రభుత్వమే రుణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.అంతకుముందు మహాసభలకు ప్రారంభ సూచికగా హమాలీ సంఘం సీనియర్ నాయకులు బీముడు సీఐటీయు జెండాను ఎగరవేశారు.అనంతరం ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ నూతన జిల్లా కమిటీని 21 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా గౌరవ అధ్యక్షులుగా వివి నరసింహ,జిల్లా అధ్యక్షులుగా బి. ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి గా నరేష్ ఉపాధ్యక్షులుగా బీమన్న, అంజి, గంగన్న కార్యదర్శులుగా బి. నర్సింహా, కుమార్, కోశాధికారిగా వీరేష్ కమిటీ సభ్యులుగా రఫీ,శ్రీను,నగేష్, ఈరన్న, నర్సింహా, మౌలాలి,పల్లెన్న,యాదన్న, కృష్ణ, సురేష్, నర్సింహా లను ఎన్నుకున్నారు. మహాసభలకు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ వెంకటస్వామి,వివి నరసింహ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేటు రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎం. వెంకటేశ్వర్లు, హమాలీ కార్మికులు నర్సింహా, బాలకృష్ణ,రఘు,రంగన్న,కృష్ణ,మల్లేష్, రాజన్న,రఫీ,వివిధ మండలాల నుండి వచ్చిన హమాలీ కార్మికులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

డిమాండ్

1. భవన నిర్మాణ కార్మికుల తరహాలో హమాలీ కార్మికుల కు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.
2. హమాలీ కార్మికులకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి, గుర్తింపు కార్డులు ఇవ్వాలి.
3. హమాలీ కార్మికులకు ప్రత్యేక అడ్డా స్థలాలు కేటాయించి, షెడ్లు నిర్మాణం చేసి ఇవ్వాలి.
4. హమాలీ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యం ఇవ్వాలి.
5. కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా పోరాడాలి.
6. గద్వాల దాన ఫ్యాక్టరీ లో ఉత్పత్తిని నిరంతరం కొనసాగించి, కార్మికులకు ఉపాధి కల్పించాలి

# 24 న బీసీ లు చలో హైదరాబాద్



జన్నారం,అక్టోబర్ 22(వుదయం విలేకరి) 42 శాతం బీ సీ రిజర్వేషన్ల సాధనకై హైదరాబాదు లో నిర్వహించనున్న మహా ధర్నాకు జిల్లా నుండి బీసీ సంఘాల నాయకులు హాజరుకావాలని బీ సీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కాసెట్టి లక్ష్మణ్ కోరారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ బీ సీ రిజర్వేషన్ల బిల్లును 9 వ షెడ్యూల్ లో చేర్చాలనే డిమాండ్ తో 24న శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకు హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద బీపీ మహా ధర్నా నిర్వహించబోతున్నారనీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీఐఎఫ్ మేధావుల ఫోరం చైర్మన్ మాజీ ఐఏఎస్ అధికారి టీ. చిరంజీవులు, హైకోర్టు మాజీ న్యాయమూర్తి ఈశ్వరయ్య, విశారథన్ మహారాజు పాల్గొంటున్నరన్నారు. ఈ మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి మన తెలంగాణ రాష్ట్రంలోని ముప్పై మూడు జిల్లాల నుంచి బీ సీ కులాలకు చెందిన అన్ని వర్గాల వారూ హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య, కో కన్వీనర్ కడార్ల నరసయ్య, మూల భాస్కర్ గౌడ్, మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ, ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆంధ్ర పురుషోత్తం, మండల బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్, మహేంద్ర సంఘం నాయకుడు కోడి జుట్టు రాజయ్య, పిల్లి మల్లయ్య, జన్నారం మండల పూసల సంఘం మాజీ అధ్యక్షుడు గుడ్ల రాజన్న , కానుగంటి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# కోహెడ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ నిర్వహణ



హుస్నాబాద్,అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి): కోహెడ పోలీస్ స్టేషన్‌లో బుధవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డే కార్యక్రమం భాగంగా ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోహెడ ప్రభుత్వ హై స్కూల్‌కు చెందిన సుమారు 100 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై పి. అభిలాష్ మాట్లాడుతూ... పోలీస్ శాఖ నిర్వహణ విధానం, చట్టాల అమలు, కేసుల నమోదు, నేరస్తుల పట్టివేత, ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణలో పోలీసుల పాత్ర గురించి వివరించారు. అలాగే మహిళలు, పిల్లల రక్షణకు సంబంధించిన చట్టాలు, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల ముప్పు, సైబర్ నేరాల అవగాహనపై విద్యార్థులకు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌లోని వివిధ గదులు, సీసీ కెమెరాల పని తీరు, డయల్ 100 ప్రాముఖ్యత, బ్లూ కోర్స్, పెట్రో కార్ విధులు, పోలీసుల ప్రధాన బాధ్యతలు గురించి కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదనంగా, పోలీసులు ఉపయోగిస్తున్న నూతన సాంకేతిక పద్ధతులు, సీఈఆర్ ద్వారా మొబైల్ ఫోన్ల రికవరీ, కమ్యూనికేషన్ విహెచ్‌ఎఫ్ సెట్ వినియోగం వంటి అంశాలపై ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేరస్తురాలు తహేరను అరెస్ట్ చేసిన పోలీసులు



కొండపాక,అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి): కుకునూరుపల్లి మండల పరిధిలోని కొడకండ్ల గ్రామంలో ఈనెల 16వ తారీఖున జరిగిన చోరీ కేసు వివరాలను బుధవారం రోజు కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు గజ్వేల్ ఏసిపి నరసింహులు. వివరాల్లోకి వెళితే కొడకండ్ల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివసిస్తున్న జూపల్లి లక్ష్మి రోజులాగే కూలీ పనులకు వెళ్ళేందుకు ఇంటికి తాళం వేసి వెళ్లి తిరిగి సాయంత్రం వచ్చి చూసె సరికి ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లోకి వెళ్లిన దొంగలు బీరువాలో దాచిపెట్టుకున్న ఐదు గ్రాముల బంగారు కమ్మలు, రెండు గ్రాముల బంగారు మాటీలు, 25 తులాల పెద్ద పట్టగొలుసులు, 14 తులాల చిన్నపట్టగొలుసులు ఎత్తుకుపోయారని కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని, ఈ చోరీ కేసులో భాగంగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు జూపల్లి లక్ష్మి ఇంటి పరిసరాల్లో ఉన్న సీసీ కెమెరాలు తో పాటు, టెక్నాలజీ ఉపయోగించి నింధితులను పట్టుకునే క్రమంలో అదే గ్రామానికి చెందిన మహమ్మద్ తహేర భర్త అబ్దుల్ 40 సంవత్సరాలు గల ఆవిడ పై అనుమానం తో కుకునూరుపల్లి నుండి సిద్దిపేటకు వెళ్లే క్రమంలో బస్సు కోసం ఎదురుచూస్తున్న సమయంలో అరెస్టు చేసి విచారించి ఆమె దగ్గర ఉన్న వస్తువులను స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించి నిందితురాలను పట్టుకున్నందుకు కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ తో పాటు పోలీస్ సిబ్బంది రమేష్ లను అభినందిస్తూ వీరికి రివార్డు అందజేయడం కోసంగాను సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ కు విన్నవించామని తెలిపారు.

# మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలి



బెల్లంపల్లి, అక్టోబర్22 (వుదయం ప్రతినిధి) జి ఓ నెం51 ని సవరించి మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని సిఐటియు జిల్లా జిల్లా సహాయ కార్యదర్శి దాగం రాజారాం డిమాండ్ చేశారు. బుధవారం తాండూర్ మండల కేంద్రంలోని ఐబీలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో పోస్టర్స్‌ను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. ఈనెల 24,25వ తేదీల్లో మహబూబాబాద్ జిల్లాలో జరుగనున్న రాష్ట్ర 5వ మహాసభలను విజయవంతం చేయాలని రాజారాం పిలుపునిచ్చారు. ఈ మహాసభకు సీఐటీయూ అఖిలభారత కోశాధికారి సాయిబాబు, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపాలడుగు భాస్కర్ హాజరవుతారని అన్నారు. గ్రామాల పరిశుభ్రతలో ముందు వరుసలో ఉండే పంచాయతీ కార్మికుల సమస్యల గురించి ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సకాలంలో వేతనాలు అందించక ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. మరోవైపు అధికారులు అధిక పని భారం మోపుతూ తొలగిస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతుండడం శోచనీయమని అన్నారు. మహాసభల్లో గతంలో చేసిన పోరాటాలను సమీక్షించుకొని, భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేస్తూ తీర్మానిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అకలా అలీ, బాబా అక్బర్ అలీ, జంగపల్లి హంసరాజు, ఇప్ప రాజయ్య ,కార్మికులు పాల్గొన్నారు.

# కార్తీకమాసంలో గోదావరి నదికి విశేష పూజలు,హారతి



ధర్మపురి అక్టోబర్ 22(వుదయం విలేకరి): కార్తీకమాసం పురస్కరించుకుని ధర్మపురిలో గోదావరి మాత కు మొదటిరోజు స్థానిక శారదా మహిళా మండలి సభ్యులు , వాసవి మహిళా మండలి సభ్యులు తిరుమల సేవా గ్రూప్ కరీంనగర్ సభ్యులు , శ్రీవల్లి సేవ గ్రూప్ పెద్దపెల్లి ,దేవస్థానం అర్చకులు సిబ్బంది భక్తులు శ్రీలక్ష్మి నరసింహస్వామి వారి ఆలయం నుండి మేళతాళాలతో,హరినామ సంకీర్తనలతో గోదావరి నదివరకు వచ్చి విశేష పూజలు,హారతి అనంతరం గోదావరి నదికి దీపాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసా చార్యులు, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్,ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు,అర్చకులు నంబి నరసింహమూర్తి, చిలకముక్కు అశ్విన్ కుమార్ , నంబి అరుణ్ కుమార్,అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్,సంపత్ కుమార్, రాజగోపాల్,అర్చకులు, సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

# కొమరం భీం కు ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



జన్నారం, అక్టోబర్ 22(వుదయం విలేకరి) జల్ జంగిల్, జమీన్ నినాదంతో అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధీరుడు. ఆదివాసుల ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పిన యోధుడు స్వేచ్ఛ సమానత్వం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయుడు కొమురం బీం అని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం రోజున ఇందనపల్లి చౌరస్తా వద్ద గల కొమరం భీం విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు ముజఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం,ఏఎంసీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్, మామిడిపల్లి ఇందయ్య, కంటెం శంకర్, అజ్మీరా నందు నాయక్, ముత్యం సతీష్, రియాసత్ అలీ, బాదావత్ సుధాకర్ నాయక్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మార్కవుట్



నిజాంసాగర్, అక్టోబర్ 22(వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో రెండు గృహాలు లబ్దిదారులకు మంజూరు కాగా ప్రజాప్రతినిదులు, అధికారులు అట్టి ఇండ్లకు ముగ్గు పోసి భూమిపూజ చేశారు. ఇండ్లను త్వరగా నిర్మించుకున్న వారికి బిల్లులు త్వరగా వస్తాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో సునీత రెడ్డి గ్రామపంచాయతీ గ్రామపంచాయతీ కార్యదర్శిబి భారతి మరియు గ్రామ పెద్దలు గుర్రపు శ్రీనివాస్ పటేల్ గుర్రపు వెంకటేశం పెద్దల సాయిలు గుర్రపు జయరామ్ రాజం గంగారం చిన్నోల జగన్ కురుమ సాయిలు కమ్మరకత్త అంజయ్య రాజం సాయిలు దుర్గ కాశీరాం తదితరులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు




నిజాంసాగర్, అక్టోబర్ 22(వుదయం ప్రతినిధి): మండలంలోని మగ్దూంపూర్ గ్రామంలో పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మగ్దూంపూర్ గ్రామంలో పేకాట ఆడుతున్నరన్న సమాచారం తో రెండు ప్రదేశాలలో రైడ్ చేసి, ఒక దగ్గర ముగ్గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి 3220 రూపాయల నగదు, 52 పేక ముక్కలు, 3 సెల్ ఫోన్స్, స్వాధీన పరచుకొని మరొ పేకాట స్థావరం వద్ద 6 గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి 2080 రూపాయలు, 5 సెల్ ఫోన్లు స్వాధీన పరచుకొని వారి పై రెండు వేరు వేరు కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెళ్ళడిరచారు.

# ఉరి వేసుకుని వ్యక్తి మృతి



కొండపాక,అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి): మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మార్వాడి దేవానందం తండ్రి యాదయ్య వయస్సు 45 సంవత్సరాలు గల వ్యక్తి డిసిఎం డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తుండేవాడు. బుధవారం ఉదయం తన సొంత వ్యవసాయ భూమిలో చెట్టుకు ఉరి వేసుకుని చనిపోయాడని మృతుని భార్య మార్వాడి మమత ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కుక్కునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు

# పొలంబాట రోడ్లకు శంకుస్థాపన నిర్వహించిన సిర్పూర్ శాసనసభ్యులు

**డా. పాల్వాయి హరీష్ బాబు**



సిర్పూర్(టి) అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండలంలోని పారిగాం గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి గంగ వరకు మరియు లోనవెల్లి గ్రామంలో బారేవాడ నుండి వార్ధా నది వరకు జాతీయ ఉపాధి హామీ పథకం కింద రెండు రోడ్లు కలిపి రూ.30 లక్షల అంచనాతో మంజూరైన పొలంబాట రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమైన జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేలకు, పొలాలకు గ్రావెల్ రోడ్లు వేస్తున్నామని, ప్రతి గ్రామంలో 2 కిలోమీటర్లకు తక్కువ కాకుండా రోడ్లు నిర్మించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు లావణ్య, మాజీ జడ్పీటీసీ సత్యనారాయణ, ఎల్ములే మల్లయ్య, నేరెళ్ళ అశోక్, శ్రీనివాస్ గౌడ్, చాప్లే సుధాకర్, బాలాజీ, అభినయ్ కమలాకర్, రమేష్, సంతోష్, ఉద్ధవ్, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలి

♦ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



బెల్లంపల్లి, అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నెన్నెల మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని తెలిపారు. మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వ్యక్తిగత పరిశుభ్రత ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యాలయం పరిధిలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థినులకు ఫిజిక్స్ సబ్జెక్టులో పలు అంశాలను బోధించి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. తహసిల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి హైలతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించారు. అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, మండల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మొక్కలు నాటేందుకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన పురోగతిని పరిశీలించి రికార్డులను సరి చూసి, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ రకాల ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. పాఠశాలలో చేపట్టిన మూత్రశాలల నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని, ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం నాణ్యత, నిత్యవసర సరుకులు నిల్వ చేసే గదిని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వంట సమయంలో పారిశుద్ధ్య నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మపూర్ గ్రామానికి వైకుంఠ రథం వితరణ

**–హైకోర్టు న్యాయమూర్తి జువ్వాడి. శ్రీదేవి**



ధర్మపురి అక్టోబర్22 (వుదయం విలేఖరి):పుట్టిన వాడికి మరణం తప్పదు అనే గీతా సారాంశం ప్రకారం మానవ జన్మ లో చివరి దశ అనంతరం మనిషి శివైక్యం చెందుతాడు. భౌతిక దేహానికి అంత్య సంస్కారాలను సమస్యలు లేకుండా నిర్వహించాలనే ఉద్దేశ్యం తో మండలంలోని తిమ్మపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జువ్వాడి. శ్రీదేవి శ్రీహరిరావు దంపతులు తన తండ్రి కీర్తి శేషులు జువ్వాడి. సూర్యారావు జ్ఞాపకార్థం 3 లక్షల విలువగల వైకుంఠ రథాన్ని తిమ్మపూర్ గ్రామ ప్రజల అవసరాల కోసం గ్రామపం చాయతీ కార్యాలయానికి వితర ణ గావించి, వారి ద్వారానే సేవలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ మనిషి అంత్య దశ అనంతరం అంతిమ సంస్కారాల కు సమస్యలు ఎదురుకాకుండా రథాన్ని తిమ్మపూర్ కు వితరణ ఇస్తున్నట్లు తెలిపారు. గ్రామానికి వైకుంఠారథాన్ని వితరణ ఇచ్చిన జువ్వాడి.శ్రీదేవి కుటుంబాన్ని గ్రామ ప్రజలు అభినందించారు. వారి వెంట జువ్వాడి. నరసింహారావు, జువ్వాడి.కృష్ణా రావు,వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

♦ రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ సంఘం మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్,అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి):హుస్నాబాద్, జనత న్యూస్:రైతుల ఆర్థికాభివృద్ధి, వ్యవసాయ రంగం పురోగతి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నదని, రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంగా ముందుకెళుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని కొండాపూర్ సమీప గోమాత పత్తి మిల్లులో సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి తో కలిసి బుధవారం ఆయన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. పత్తి తేమ శాతం, కొనుగోలు విధానాన్ని స్వయంగా పరిశీలించారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ...కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో కపాస్ కిసాన్ మొబైల్ యాప్ ద్వారా పత్తి కొనుగోలను ప్రారంభించిందన్నారు . ఆ విధంగా తెలంగాణలో తొలి పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఈరోజు హుస్నాబాద్‌లో ప్రారంభించామని తెలిపారు. ప్రతి క్వింటాల్‌కు రూ. 8,100 మద్దతు ధరగా నిర్ణయించినట్లు పేర్కొన్న ఆయన ఈసారి భారీ వర్షాల కారణంగా పత్తి తేమ శాతం ఎక్కువగా ఉన్నా, రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కొనసాగుతుందన్నారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా ఆన్లైన్‌లో స్లాట్ బుక్ చేసుకుని పత్తిని విక్రయించవచ్చని వివరించారు. అనంతరం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ...సిఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. రైతుల ఆదాయాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు కొత్త కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి వివరించారు. సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామని... వడ్లు కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయన్నారు. అక్కన్నపేటలో సన్‌ఫ్లవర్ విత్తనాల పంపిణీ జరిగిందని, నర్మేటలో ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ట్రయల్ రన్ పూర్తిచేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. రైతుల ఉత్పాదకత పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ మంత్రి అన్నారు. హార్టికల్చర్, సెరికల్చర్, ఆయిల్ ఫామ్ వంటి రంగాల్లో రైతులకు శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతు బంధు, రైతు బీమా పథకాలతో రైతులను బలోపేతం చేస్తున్నామని అన్నారు. త్వరలోనే గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి రైతుల పంట పొలాలకు నీరు అందించనున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



సిర్పూర్(టి): అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి ): కొమరం భీ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో బుధవారం రోజు 32 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులు వెంటనే ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టాలని, 45 రోజుల్లోపు బేస్మెంట్ పూర్తి చేయని పక్షంలో వారి మంజూరు పత్రాన్ని క్యాన్సల్ చేసి ఇంకో లబ్ధిదారునికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కొన్ని చోట్ల ఫారెస్ట్ అధికారులు ఇండ్ల నిర్మాణానికి అడ్డు వస్తున్నారని, గ్రామ పంచాయతీ తీర్మానంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ, హౌసింగ్ ఏఈ సాజుద్దిన్, మండల అధ్యక్షురాలు లావణ్య, సత్యనారాయణ, అశోక్, శంకర్, శ్యామ్రావు, మారుతి, విలాస్, శ్రీనివాస్ గౌడ్, అశోక్ ఆర్య, అభినయ్, రాజశేఖర్, మహేష్, రంగన్న, రమేష్, బాబు, సంతోష్, ప్రశాంత్, సాయి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## ఫ్లాట్‌గా ముగిసిన ముహురత్ ట్రేడింగ్



దీపావళి పండుగ సందర్భంగా స్టాక్ మార్కెట్లలో మంగళవారం జరిగిన ప్రత్యేక సెషన్ 'ముహురత్ ట్రేడింగ్' ఫ్లాట్‌గా సాగింది. దీంతో కొత్త సంవత్-2082 సానుకూలంగా ప్రారంభమైందని చెప్పవచ్చు. దీపావళి పండుగకు ఏదైనా పని మొదలుపెడితే విజయం దక్కుతుందని పెట్టుబడిదారులు నమ్ముతారు. ఈ పర్వదినం రోజు ట్రేడింగ్ చేస్తే, వచ్చే ఏడాది దీపావళి కల్లా లాభాల పంట పండుతుందని విశ్వసిస్తారు. ఈకారణంగానే చాలామంది ట్రేడర్లు, ఇన్వెస్టర్లు ముహురత్ ట్రేడింగ్‌లో పాల్గొంటారు. గంటపాటు జరిగిన ఈ ట్రేడింగ్‌లో భారీ ర్యాలీ లేక పోయినప్పటికీ, సూచీలు స్వల్ప లాభాలను సాధించాయి. దీంతో సెన్సెక్స్ 62 పాయింట్లు పెరిగి 84,426 వద్ద, నిఫ్టీ 25 పాయింట్లు లాభపడి 25,868 వద్ద ముగిశాయి. ట్రేడర్స్, ఇన్వెస్టర్స్ కొత్త అకౌంట్ ఏడాది ప్రారంభానికి గుర్తుగా మధ్యాహ్నం 1.45 గంటలకు మొదలైన ముహురత్ ట్రేడింగ్‌లో మొదట సెన్సెక్స్ 270 పాయింట్ల కంటే ఎక్కువగా ర్యాలీ చేసింది. నిఫ్టీ 25,900కి పైగా ఎగసింది. అయితే, కొద్దిసేపటి తర్వాత మార్కెట్లలో జోరు తగ్గింది. ఆఖర్లో ఒత్తిడి కారణంగా లాభాలు తగ్గాయి. కీలక బజాజ్‌ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, యాక్సిస్‌బ్యాంక్, మహీంద్రా, టాటామోటార్స్ వంటి స్టాక్ రాణించాయి. కోటక్‌మహీంద్రా బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్, భారతీ ఎయిర్‌టెల్, మారుతీ సుజుకీ, టీసీఎస్ షేర్లు బలహీనపడ్డాయి. కాగా, దీపావళి బలిప్రతిపద కారణంగా బుధవారం స్టాక్ మార్కెట్లు పనిచేయవు. తిరిగి గురువారమే మార్కెట్లు తెరుచుకుంటాయి.

## బంగారం కొనుగోలుదారులకు భారీ ఊరట

బులియన్ మార్కెట్‌లో బంగారం కొనుగోలుదారులకు ఇవాళ (అక్టోబర్ 22, 2025) ఊరట లభించింది. పసిడి, వెండి ధరలు దేశీయ మార్కెట్‌లో భారీగా పతనమయ్యాయి. ముఖ్యంగా హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో ధరలు గణనీయంగా తగ్గడం గమనార్హం.అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి ధరలు తగ్గడమే ఈ పతనానికి ప్రధాన కారణమని ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల బంగారం ధర ఏకంగా రూ.3,380 తగ్గి, ప్రస్తుతం రూ.1,27,200కు చేరింది. అదేవిధంగా, ఆభరణాల తయారీకి ఉపయోగించే 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధరపై కూడా రూ.3,100 భారీగా తగ్గింది. ఈ తగ్గుదలతో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,16,600 వద్ద ట్రేడ్ అవుతోంది. సాధారణంగా తెలుగు రాష్ట్రాల్లో దాదాపుగా ఇవే ధరలు కొనసాగుతాయి.అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ (31.10 గ్రాములు) బంగారం ధర ఏకంగా %వి%245 మేర పతనమవడంతో, దేశీయ మార్కెట్‌లో ఈ ప్రభావం స్పష్టంగా కనిపించింది. పసిడితో పాటు వెండి ధరలు కూడా తగ్గాయి. కిలో వెండి ధరపై రూ.2,000 తగ్గడంతో, ప్రస్తుత ధర రూ.1,80,000గా ఉంది.



బంగారం, వెండి ధరల్లో వచ్చిన ఈ పతనం కొనుగోలుదారులకు శుభవార్తగా మారింది. ఈ ధరల తగ్గుదల వినియోగదారులను, పెట్టుబడిదారులను ఆకర్షించే అవకాశం ఉంది. వివాహాల సీజన్ లేదా ఇతర శుభకార్యాల కోసం బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి ఈ తగ్గుదల మంచి అవకాశంగా మారుతుందని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే, అంతర్జాతీయ పరిణామాల కారణంగా ధరలు మళ్లీ పెరిగే అవకాశం కూడా లేకపోలేదు కాబట్టి, కొనుగోలుదారులు మార్కెట్‌ను నిశితంగా గమనించాలని సూచిస్తున్నారు.

## రూ. 6 లక్షల కోట్లు దాటిన దీపావళి అమ్మకాలు

దేశవ్యాప్తంగా ఈ ఏడాది పండుగ సీజన్‌కు భారీగా రిటైల్ వ్యాపారం జరిగింది. ఒక్క దీపావళి సందర్భంగా దేశంలో రికార్డు స్థాయి రూ. 6.05 లక్షల కోట్ల విలువ అమ్మకాలు జరిగాయని వ్యాపారుల సమాఖ్య కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్(సీఏఐటీ) మంగళవారం ప్రకటనలో తెలిపింది. ఇందులో రూ.5.40 లక్షల కోట్లు వస్తువుల అమ్మకాల ద్వారా, రూ. 65,000 కోట్లు సేవల ద్వారా వచ్చాయని పేర్కొంది. ఇటీవలి జీఎస్టీ సంస్కరణలు, బలమైన వినియోగదారుల సెంటిమెంట్ కారణంగా ఈ స్థాయి వ్యాపారం చూశామని సీఏఐటీ అభిప్రాయపడింది. దేశవ్యాప్తంగా 60 ప్రధాన పంపిణీ కేంద్రాల నుంచి సేకరించిన వివరాల



ఆధారంగా సీఏఐటీ ఈ లెక్కలను వెల్లడించింది. గతేడాది దీపావళి వేళ రూ. 4.25 లక్షల కోట్ల అమ్మకాలు జరిగాయని సీఏఐటీ వెల్లడించింది. మొత్తం విక్రయాల్లో కిరాణా, ఎఫ్ఎంసీజీ 12 శాతం, బంగారం, ఆభరణాలు 10 శాతం, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ వస్తువులు 8 శాతం, కన్స్యూమర్ డ్యూరబుల్స్ 7 శాతం, రెడీమేడ్ దుస్తులు 7 శాతం, గిఫ్ట్ ఐటమ్స్ 7శాతం, హెూమ్ డెకార్ 5 శాతం, ఫర్నిషింగ్ అండ్ ఫర్నిచర్ 5 శాతం, స్వీట్స్ అండ్ నమ్కీన్ 5 శాతం, టెక్స్‌టైల్స్, ఫ్యాబ్రిక్స్ 4 శాతం, పూజా వస్తువులు 3 శాతం, పండ్లు, డ్రై ఫ్రూట్స్ 3 శాతం ఉన్నాయి. ప్యాకేజింగ్, హాస్పిటాలిటీ, క్యాబ్ సర్వీసెస్, ట్రావెల్, ఈవెంట్ మేనేజ్‌మెంట్, టెంట్ అండ్ డెకరేషన్, మ్యాన్‌పవర్, డెలివరీ వంటి రంగాల నుంచి సేవల రంగం అమ్మకాలకు రూ.65,000 కోట్లు వచ్చాయని సీఏఐటీ జాతీయ అధ్యక్షుడు బీ సీ భార్టియా అన్నారు. 72 శాతం మంది వ్యాపారులు రోజువారీ వినియోగ వస్తువులు, పాదరక్షలు, దుస్తులు, మిఠాయి, గృహాలంకరణ, కన్స్యూమర్ డ్యూరబుల్స్‌పై జీఎస్టీ రేట్లు తగ్గించడం వల్లే అమ్మకాల రికార్డు స్థాయిలో పెరిగాయని చెప్పారు. సీఏఐటీ ప్రకారం, ఈ ఏడాది దీపావళికి వాణిజ్యం లాజిస్టిక్స్, ప్యాకేజింగ్, రవాణా, రిటైల్ రంగాల్లో 50 లక్షల తాత్కాలిక ఉద్యోగాల సృష్టి జరిగింది. అలాగే, గ్రామీణ, సెమీ-అర్బన్ ప్రాంతాలు మొత్తం వాణిజ్యంలో 28 శాతం వాటా కలిగి ఉండటంతో, ఇవి మెట్రోల కంటే ఎక్కువ ఆర్థిక భాగస్వామ్యాన్ని అందించాయని సీఏఐటీ పేర్కొంది

## కీలక రంగాల మందగింపు మూడు నెలల కనిష్టానికి పతనం

దేశ ఆర్థిక వ్యవస్థకు అత్యంత ముఖ్యమైన ఎనిమిది కీలక రంగాల ఉత్పత్తి భారీగా పడిపోయింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఈ రంగాల ఉత్పత్తి ఏకంగా 3 శాతానికి పతనమయ్యింది. బొగ్గు, చమురు, సహజ వాయువు, రిఫైనరీ రంగాలు పేలవ ప్రదర్శనను కనబర్చాయని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ మంగళవారం ఓ రిపోర్ట్‌లో తెలిపింది. ఇంతక్రితం ఆగస్టులో 6.5 శాతం వృద్ధి చోటు చేసుకుంది. గతేడాది ఇదే సెప్టెంబర్‌లో బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, సిమెంట్, విద్యుత్ తదితర ఎనిమిది రంగాల ఉత్పత్తి 6.3 శాతంగా నమోదయ్యింది. మొత్తం పారిశ్రామిక ఉత్పత్తిలో వీటి వాటా 42 శాతం పైగా ఉంటుంది. గడిచిన సెప్టెంబర్‌లో బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు వృద్ధిలో క్షీణతను చవి చూశాయి. ఎరువులు, సిమెంట్, విద్యుత్ ఉత్పత్తి మందగించింది. ఉక్కు మాత్రమే మెరుగైన పనితీరును కన బర్చింది. సెప్టెం బర్‌లో బొగ్గు ఉత్పత్తి 1.2 శాతా నికి పడిపోయిం ది. ఆగస్టు లో ఇది 11.4 శాతంగా ఉంది. దీంతో పోల్చితే భారీగా తగ్గింది. ఇదే నెలలో ముడి చమురు ఉత్పత్తి 2.4 శాతంగా ఉండగా.. గడిచిన సెప్టెంబర్‌లో 1.3 శాతానికి పతనమ య్యింది. సహజ వాయువు ఉత్పత్తి 3.8 శాతానికి తగ్గింది. రిఫైనరీ ఉత్పత్తులు సెప్టెంబర్‌లో 3.7 శాతానికి పడిపోయాయి. ట్రంప్ టారిఫ్‌లతో దేశంలో ఇటీవల పారిశ్రామిక కార్యకలాపాలు ఒత్తిడిని ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే.



## టెక్ దిగ్గజం అమెజాన్ కీలక నిర్ణయం

ప్రస్తుతం టెక్ ప్రపంచాన్ని ఏఐ శాసిస్తున్న సంగతి తెలిసిందే. ఏ పనిచేసేందుకు అయినా ఏఐని వినియోగిస్తున్నారు. అంతేకాకుండా కొన్ని పనులకు ఏఐ ఆధారంగా పనిచేసే రోబోటిక్స్ వినియోగిస్తున్నారు. దీంతో ఇప్పటికే లక్షల్లో ఉద్యోగాలను ఏఐ భర్తీ చేసేసింది. ఇక టెక్ దిగ్గజం అమెజాన్ తమ కంపెనీలో ఏకంగా 6లక్షల కార్మిక ఉద్యోగాల్లో రోబోటిక్స్‌నే నియమించు కోవాలని నిర్ణయం తీసుకుందట. ఈ మేరకు అంతర్జాతీయ మీడియాలో అనేక కథనాలు వస్తున్నాయి. వాటి ప్రకారం, అమెజాన్ 2033 నాటికి అమెరికాలో 6లక్షల కంటే ఎక్కువ ఉద్యోగాలను రోబోలతోనే భర్తీ చేయాలని ఆలోచిస్తుంది. తమ కంపెనీ కార్యకలాపాల్లో 75శాతం ఉద్యోగాలను 2027 నాటికి ఆటోమేషన్ ద్వారానే భర్తీ చేయాలని నిర్ణయం తీసుకుంది. అమెజాన్ గోదాంలు, షిప్పింగ్ కేంద్రాలలో రోబోలను తీసుకురావడం ద్వారా 2025 నుండి 2027 వరకు దాదాపు 12.6 బిలియన్లను ఆదా చేసుకోవచ్చని భావిస్తోంది. ఇప్పటికే అమెజాన్‌లో భారీగా లే ఆఫ్స్ జరిగిన సంగతి తెలిసిందే. సంస్థ తీసుకున్న ఈ నిర్ణయంతో భవిష్యత్‌లో భారీగా ఉద్యోగాల కోత తప్పదని నిపుణులు చెబుతున్నారు.




## భారత్ విజయ పరంపర కొనసాగుతుందా?



ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో ఓటమి పాలైన టీమ్ఇండియాకు రేపటి రెండో వన్డే 'డూ ఆర్ డై'గా మారింది. అడిలైడ్ ఓవల్ వేదికగా జరగనున్న ఈ మ్యాచ్‌లో గెలిస్తేనే సిరీస్‌పై భారత్‌కు ఆశలు నిలిచే అవకాశం ఉంది. పటిష్టమైన ఆసీస్‌ను వారి సొంతగడ్డపై ఓడించడం అంత సులభం కాదు. అయితే, టీమ్ఇండియా అడిలైడ్‌లో ఉన్న అద్భుతమైన రికార్డు.. ఇక్కడ భారత్‌కు సానుకూల అంశం. అడిలైడ్ ఓవల్ మైదానం టీమ్ఇండియాకు ఒక అభేద్యమైన కోటలాంటిది. ఇక్కడ భారత్ గత 17 ఏళ్లుగా ఒక్క వన్డే మ్యాచ్ కూడా ఓడిపోలేదు. ఇప్పటివరకు ఈ మైదానంలో ఆడిన 15 మ్యాచ్‌లలో 9 విజయాలను భారత్ నమోదు చేసింది. ఈ అద్భుతమైన రికార్డు భారత్ ఆత్మవిశ్వాసాన్ని పెంచే అవకాశం ఉంది. గత ఓటమిని మర్చి, కొత్త ఉత్సాహంతో బరిలోకి దిగనున్న రోహిత్ సేన, తమ విజయ పరంపరను కొనసాగించాలని పట్టుదలతో ఉంది. అయితే, తమ సొంత మైదానంలో టీమ్ఇండియా రికార్డును బ్రేక్ చేసి సిరీస్‌ను కైవసం చేసుకోవాలని ఆస్ట్రేలియా పక్కా ప్లాన్‌తో సిద్ధమైంది. తొలి వన్డేలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి స్టార్ ఆటగాళ్లు పెద్దగా రాణించలేకపోయారు. అడిలైడ్‌లో భారత జట్టు రికార్డును మరింత పటిష్టం చేయాలంటే.. ముఖ్యంగా వీరే ముందంజలో ఉండాలి. పరుగుల యంత్రం విరాట్ కోహ్లీకి ఈ మైదానం బాగా అచ్చొచ్చిన గ్రౌండ్. ఇక్కడ గతంలో శతకాలు నమోదు చేసిన రికార్డు కోహ్లీకి ఉంది. వీరిద్దరూ రేపటి మ్యాచ్‌లో ఫామ్‌లోకి వస్తే, ఆస్ట్రేలియా బౌలర్లకు తిరుగుండదు. టాప్ ఆర్డర్ రాణిస్తేనే టీమ్ఇండియా విజయం సాధించే అవకాశాలు మెరుగవుతాయి. సిరీస్ సమం చేయాలని టీమ్ఇండియా పట్టుదలతో ఉండగా, సొంతగడ్డపై సిరీస్‌ను గెలవాలని ఆస్ట్రేలియా తహతహలాడుతోంది. అడిలైడ్ మైదానంలో భారత్ గత 17 ఏళ్ల రికార్డును కాపాడుకుంటుందా? లేక ఆస్ట్రేలియా ఆ రికార్డుకు బ్రేక్ వేసి సిరీస్‌ను సొంతం చేసుకుంటుందా? అనేది రేపటి మ్యాచ్‌తో తేలిపోతుంది. రెండు జట్ల మధ్య జరిగే ఈ ఉత్కంఠభరిత పోరు క్రికెట్ అభిమానులకు మంచి వినోదాన్ని అందిస్తుందనడంలో సందేహం లేదు.

## పాకిస్తాన్‌పై వన్ మ్యాన్ షో 7 వికెట్లు పడగొట్టిన కేశవ్ మహారాజ్

పాకిస్తాన్‌తో జరుగుతున్న రెండో టెస్టులో సౌతాఫ్రికా స్పిన్నర్ కేశవ్ మహారాజ్ వన్ మ్యాన్ షోతో అదరగొట్టాడు. రావల్పిండి వేదికగా జరుగుతున్న ఈ టెస్టులో పాకిస్తాన్ బ్యాటర్లు విజృంభించడంతో ఆ జట్టు భారీ స్కోర్ చేసింది. స్పిన్‌కు అనుకూలించిన ఈ పిచ్‌పై కేశవ్ మహారాజ్ ఏడు వికెట్లు తీసి ఆకట్టుకున్నాడు. మొదటి టెస్టుకు దూరమైన కేశవ్.. రెండో టెస్టులో మాత్రం తన సత్తా చాటుకున్నాడు. రావల్పిండి క్రికెట్ స్టేడియం వేదికగా జరుగుతున్న ఈ టెస్టులో టాస్ గెలిచిన పాకిస్తాన్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. మొదటి ఇన్నింగ్స్‌లో ఏకంగా తొమ్మిది వికెట్లు స్పిన్నర్లే పడగొట్టడం విశేషం. మార్కో యాన్సన్ ఒక్క వికెట్ కూడా తీసుకోలేకపోతే.. రబడా మాత్రం ఒకవికెట్ దక్కించుకున్నాడు. హార్మర్ రెండు వికెట్లు తీసుకోగా.. కేశవ్ మహారాజ్ ఏడు వికెట్లు పడగొట్టాడు.తొలి ఇన్నింగ్స్‌లో 42.4 ఓవర్లు బౌలింగ్ చేసిన కేశవ్ మహా రాజ్ 102 పరుగులు ఇచ్చి ఏడు వికెట్లు తీసుకున్నాడు. ఓపెనర్ల వికెట్ల హార్మర్ తీయగా.. మిడిలార్డర్ రిజ్వాన్‌ను రబడా ఎల్‌బీడబ్ల్యూ చేశాడు. ఇక మిగతా బ్యాటర్లంతా కేశవ్ మహారాజ్‌కి వికెట్లు సమర్పించుకున్నారు. మ్యాచ్ విషయానికి వస్తే తొలి టెస్టులో విజయం సాధించి, మంచి జోష్ మీద ఉన్న పాకిస్తాన్ జట్టు రెండో టెస్టులోనూ అదే హవా కొనసాగించింది. ఓపెనర్ షఫీక్, కెప్టెన్ షాన్ మసూద్ శుభారంభం అందించడంతో భారీ స్కోర్ చేసింది. రెండో రోజు మొదటి సెషన్ సమయానికి పాకిస్తాన్ 333 పరుగులు చేసి ఆలౌట్ అయింది. షఫీక్ 57, ఇమామ్ ఉల్ హక్ 17, కెప్టెన్ షాన్ మసూద్ 87, బాబర్ ఆజామ్ 16, సౌద్ షకీల్ 66, రిజ్వాన్ 19, సల్మాన్ అలీ అఘా 45 పరుగులు చేశారు. సౌతాఫ్రికా సిరీస్‌తో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 ప్రారంభించిన పాకిస్తాన్ జట్టు ఇప్పుడు టాప్ ప్లేస్ కోసం చూస్తోంది.



## శ్రీలంక విజయం

2025 మహిళల వన్డే ప్రపంచకప్‌లో కీలక మ్యాచ్‌లో శ్రీలంక 7 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌ను ఓడించింది. ఈ విజయంతో లంక సెమీఫైనల్ ఆశలను కొనసాగించగలిగింది. మరోవైపు, టోర్నీ నుంచి తొలి సారిగా నిష్క్రమించిన జట్టుగా బంగ్లాదేశ్ నిలిచింది.ఈ మ్యాచ్‌లకు ముందు ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్ ఇప్పటికే సెమీఫైనల్‌కు అర్హత సాధించారు. ఇప్పుడు నాలుగో స్థానాన్ని కోసం భారత్, న్యూజిలాండ్, శ్రీలంక, పాకిస్తాన్ జట్లు పోటీ పడుతున్నాయి. లీగ్ దశలో కేవలం ఏడు మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి, కాబట్టి త్వరలో నాలుగో స్థానంపై స్పష్టత రానుంది. భారత్ ఐదు మ్యాచ్‌లలో నాలుగు పాయింట్లు సంపాదించి, పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఉంది. టీమిండియా నెట్ రన్ రేట్ 0.526గా ఉంది. హర్మన్‌ప్రీత్ సేన వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓడిపోడం సెమీస్ అవకాశాలను సంక్లిష్టం చేసింది.మిగిలిన రెండు మ్యాచ్‌లలో గెలిస్తేనే సెమీఫైనల్‌లో స్థానం ఖాయం అవుతుంది. గురువారం న్యూజిలాండ్‌తో జరగనున్న మ్యాచ్ టీమిండియాకు డూ-ఆర్-డై సందర్భంలా ఉంది. ఒకవేళ భారత్ ఓడిపోతే, ఇంగ్లాండ్ చేతిలో న్యూజిలాండ్ ఓడాలి. తర్వాత టీమిండియా చివరి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను ఓడించాల్సి ఉంటుంది.వర్షం కారణంగా భారత్-న్యూజిలాండ్ మ్యాచ్ రద్దయితే, టీమిండియా బంగ్లాదేశ్‌ను ఓడించాలి. అదే సమయంలో, శ్రీలంక లేదా పాకిస్తాన్ ఆరు పాయింట్లు సాధించకపోతే, భారత్ నాలుగో స్థానానికి అర్హత పొందుతుంది. చివరి రెండు మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దయితే, నెట్ రన్ రేట్ ఆధారంగా భారత జట్టు సెమీఫైనల్‌కు చేరుతుంది. కానీ, ఇంగ్లాండ్ న్యూజిలాండ్‌ను ఓడించాలి.న్యూజిలాండ్ ఐదు మ్యాచ్‌లలో నాలుగు పాయింట్లతో ఉన్నప్పటికీ, నెట్ రన్ రేట్ -0.245, కాబట్టి పాయింట్ల పట్టికలో ఐదవ స్థానంలో ఉంది. కివీస్ మిగిలిన రెండు మ్యాచ్‌లు గెలిస్తే ఎనిమిది పాయింట్లతో సెమీఫైనల్‌లో చేరుతుంది. ఈ నేపథ్యంలో, భారత్‌తో జరిగే వారి మ్యాచ్ డూ-ఆర్-డైగా మారింది. భారత్ ఓడితే, ఇంగ్లాండ్ చేతిలో కివీస్ ఓడాలి, తర్వాతే టీమిండియా బంగ్లాదేశ్‌ను ఓడించాలి.పాకిస్తాన్, శ్రీలంకకు కూడా అవకాశాలు ఉన్నప్పటికీ, సాధ్యంకాని పరిస్థితి కాస్త ఎక్కువ. పందుగల రేసులో ఏ జట్టు చివరికి సెమీఫైనల్‌కి చేరుతుంది అనేది చూడాల్సి ఉంది..



# ఆట

## వన్డే క్రికెట్ చరిత్రలో వెస్టిండీస్ అరుదైన రికార్డు

అంతర్జాతీయ వన్డే క్రికెట్ చరిత్రలో వెస్టిండీస్ జట్టు ఒక అరుదైన ప్రపంచ రికార్డును నెలకొల్పింది. మంగళవారం బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఏకంగా 50 ఓవర్ల పాటు కేవలం స్పిన్నర్లతోనే బౌలింగ్‌చేసి చరిత్ర సృష్టించింది. వన్డే ఫార్మాట్‌లో ఒక పూర్తిస్థాయి సభ్యదేశం ఇలా చేయడం ఇదే తొలిసారి. ఢాకాలోని షేర్ బంగ్లా నేషనల్ స్టేడియం ఈచరిత్రాత్మక ఘట్టానికి వేదికగా నిలిచింది.ఈ మ్యాచ్‌కు ఉపయోగించిన పిచ్ పూర్తిగా పొడిగా, పగుళ్లతో స్పిన్‌కు అనుకూలంగా ఉండటంతో విండీస్ కెప్టెన్ ఈ సాహసోపేత నిర్ణయం తీసుకున్నాడు. జట్టులోని ఐదుగురు స్పిన్నర్లు అకీల్ హెూసేన్, రోస్టన్ ఛేజ్, ఖారీ పియర్, గుడకేశ్ మోటీ, అలిక్ అథనేజ్ తమ 10 ఓవర్ల కోటాను పూర్తి చేశారు. వీరి స్పిన్ దాటికి బంగ్లా బ్యాటర్లు పరుగులు చేయడానికి తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోతూ 46 ఓవర్లకు 163/7 స్కోరుతో కష్టాల్లో పడింది.ఈ దశలో క్రీజులోకి వచ్చిన స్పిన్ ఆల్‌రౌండర్ రిషద్ హెుస్సేన్ తన మెరుపు బ్యాటింగ్‌తో ఇన్నింగ్స్ స్వరూపాన్నే మార్చేశాడు. కేవలం 14 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 39 పరుగులు బాదాడు. అతని విధ్వంసం కారణంగా చివరి నాలుగు ఓవర్లలో బంగ్లాదేశ్ ఏకంగా 50 పరుగులు రాబట్టింది. దీంతో నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 213 పరుగుల గౌరవప్రదమైన స్కోరు చేయగలిగింది. బంగ్లా ఇన్నింగ్స్‌లో సౌమ్య సర్కార్ 89 బంతుల్లో 45 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు.



## షార్ట్ టర్మ్ గోల్స్ పెట్టుకొంటేనే ఉత్తమం




విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కేవలం వన్డేల్లోనే కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. అయితే, ఆసీస్‌తో తొలి వన్డేలో రాణించలేకపోయారు. వారిని ఆడించడంపై పలువురు విమర్శలు చేస్తుండగా.. మరికొందరు మాత్రం కాస్త సమయం ఇవ్వాలని చెబుతున్నారు. క్రికెట్‌లో అన్నీ సాధించారు ఇంకెంతకాలం ఆడతారనే వ్యాఖ్యలూ వినిపించాయి. ఈ క్రమంలో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ స్పందించాడు. ఎవరినుంచైనా తనకు ఇలాంటి మాటలు వినడం అస్సలు నచ్చదని వ్యాఖ్యానించాడు. "నాకు ఇలాంటివి వినడం నచ్చదు. క్రికెట్ లేదా ఇతర గేముల్లో అంతా సాధించాం అని ఎవరినోటా వినిపించకూడదు. ఎందుకంటే ఆడేటప్పుడు చేయగలిగినవి చాలా ఉంటాయి. అందుకోసం షార్ట్ టర్మ్ గోల్స్‌ను నిర్దేశించుకోవాలి. అలాకాకుండా వచ్చే వన్డే ప్రపంచకప్‌లోనే ఆడతానని భావించకూడదు. ఒక్కో అడుగు ముందుకేస్తూ సాగాలి. ఈ విషయంలో విరాట్ కోహ్లీ ప్రేరణ పొందే ప్లేయర్. తప్పకుండా అతడు ప్రశాంతంగా కూర్చొని... ఆస్ట్రేలియా సిరీస్‌లో తాను సాధించాల్సిన స్వల్పకాలిక లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. అలా చేస్తాడని భావిస్తున్నా.

# చక్కని ఆరోగ్యం

## మానసిక సమస్యలకు వ్యాయామంతో చెక్

జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం వల్ల మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందనే ఆందోళన చాలామందిలో ఉంది. అయితే, రన్నింగ్ వంటి కార్డియో వ్యాయామాలు చేయడం ద్వారా ఈ దుష్ప్రభావాలను చాలా వరకు తగ్గించుకోవచ్చని ఓ తాజా అధ్యయనం తేల్చిచెప్పింది. జంక్ ఫుడ్ తినే అలవాటు ఉన్నప్పటికీ, క్రమం తప్పని శారీరక శ్రమ మానసిక ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని ఈ పరిశోధన స్పష్టం చేస్తోంది. ఐర్లాండ్‌లోని యూనివర్సిటీ కాలేజ్ కార్క్ పరిశోధకులు జరిపిన ఈ అధ్యయన వివరాలను మంగళవారం 'బ్రెయిన్ మెడిసిన్' అనే జర్నల్‌లో ప్రచురించారు. ఈ పరిశోధన కోసం కొన్ని ఎలుకలను ఎంపిక చేసి, వాటిని రెండు గ్రూపులుగా విభజించారు. ఒక గ్రూపునకు సాధారణ ఆహారం, మరో గ్రూపునకు కొవ్వు, చక్కెర అధికంగా ఉండే జంక్ ఫుడ్ అందించారు. ఏడున్నర వారాల పాటు సాగిన ఈ పరిశోధనలో, రెండు గ్రూపుల్లోని సగం ఎలుకలకు రన్నింగ్ వీల్స్ అందుబాటులో ఉంచారు. జంక్ ఫుడ్ తిన్నప్పటికీ, క్రమం తప్పకుండా రన్నింగ్ చేసిన ఎలుకలలో డిప్రెషన్ వంటి ప్రవర్తనా లక్షణాలు గణనీయంగా తగ్గినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. వ్యాయామం చేయడం వల్ల శరీరంలోని హార్మోన్లు, పేగుల్లో జరిగే జీవక్రియల ప్రక్రియపై సానుకూల ప్రభావం పడుతుందని వారు కనుగొన్నారు. ముఖ్యంగా, జంక్ ఫుడ్ కారణంగా తగ్గిపోయే అన్సెరిన్, ఇండోల్-3-కార్బాక్సిలేట్, డియోక్సినోసిన్ వంటి మూడు కీలకమైన జీవక్రియలువ్యాయామం వల్ల తిరిగి పాక్షికంగా పునరుద్ధరించబడినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా వర్సిటీకి చెందిన ప్రొఫెసర్ యవొన్నె నోలన్ మాట్లాడుతూ, "అధికంగా ప్రాసెస్ చేసిన ఆహారం వినియోగం పెరిగిన ఈ రోజుల్లో, జీవనశైలిలో మార్పుల ద్వారా మానసిక ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవచ్చో అర్థం చేసుకోవడానికి ఈ ఫలితాలు ఎంతగానో ఉపయోగపడతాయి" అని తెలిపారు. ఆహారంతో సంబంధం లేకుండా వ్యాయామం ఆందోళనను తగ్గించడంలో సహాయపడుతుందని కూడా ఈ అధ్యయనంలో తేలింది. అయితే, మెదడు పూర్తిస్థాయిలో ప్రయోజనం పొందాలంటే మంచి



## జామాకులతో టీ తాగితే కొలెస్ట్రాల్ తగ్గుతుంది

హైపర్ కొలెస్టెరోలేమియా అని పిలిచే హై కొలెస్ట్రాల్ రక్తంలో అధిక స్థాయిలో కొలెస్ట్రాల్‌ని సూచిస్తుంది. ఇది ధమనుల్లో ఫలకం ఏర్పడేలా చేస్తుంది. దీంతో ధమనుల్లో రక్త ప్రవాహం అడ్డు కుంటుంది. గుండెపోటు, స్ట్రోక్, ఇతర గుండె సమ స్యలు హై కొలెస్ట్రాల్ కారణమవుతుంది. దీంతోపాటు హై బ్లడ్ షుగర్, హైపర్‌గ్లైసీమియా రక్తంలో ఎక్కువ గ్లూకోజ్ ఉండడం వల్ల వచ్చే సమస్య. ఇది తరచుగా ఇన్సులిన్ తగినంతగా లేకపోవడం వల్ల వస్తుంది. దీని కారణంగా దాహం పెరగడం, ఎక్కువగా మూత్ర విసర్జన, అలసట, చికిత్స చేయకపోతే, గుండె, కిడ్నీలపై ఎఫెక్ట్ పడుతుంది. అయితే, ఇన్ని ప్రమాదాలకి కారణమయ్యే హై కొలెస్ట్రాల్, బ్లడ్ షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేసేందుకు జామాకులు బాగా హెల్ప్ చేస్తాయి. ఈ సమస్యలనన్నింటినీ దూరం చేసేందుకు జామాకుల్ని ఎలా వాడాలో తెలుసుకోండి. జామాకులు సాంప్రదాయ వైద్యంలో ఎన్నో విధాలుగా ఉపయోగడపతాయి. రక్తంలో షుగర్ లెవల్స్ సపోర్ట్ చేయడం దగ్గర్నుంచీ జీర్ణక్రియ మెరుగ్గా మారడం వరకూ ఇలా ఎన్నో లాభాలు ఉన్నాయి. వీటిని మనం టీలా చేసి తీసుకోవచ్చు. నేరుగా నమిలి తినొచ్చు. ఇందులో విటమిన్ సి, పాలీఫెనాల్స్, యాంటీ ఆక్సిడెంట్స్, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవన్నీ మన శరీరానికి ఎంతగానో మేలు చేస్తాయి. వీటిని మనం టీలా చేసుకుని తాగడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి. వీటితో టీని ఎలా చేయాలి. దానికి కావాల్సిన పదార్థాలు ఏంటో తెలుసుకోండి. ముందుగా జామాకుల్ని శుభ్రంగా కడగాలి. ఓ గ్లాసు నీటిలో జామాకుల్ని వేయండి. కనీసం 10 నిమిషాల పాటు మరిగించండి. ఇది మంచి డీకాషన్‌లా తయారవుతుంది. ఇది చల్లారక అందులో మీకు నచ్చితే కొద్దిగా తేనె, నిమ్మరసం కలిపి ఉదయాన్నే పరగడపున తాగాలి. దీని వల్ల చాలా ఎన్నో సమస్యల్ని దూరం చేయొచ్చు. ఉదయాన్నే టీ, కాఫీలు తాగే వారు వాటి బదులు ఇలాంటి ఓ హెర్బల్ టీతో తయారుచేసి తాగితే ఎన్నో మరెన్నో లాభాలుంటాయి. జామాకులు హై కొలెస్ట్రాల్ తగ్గడానికి హెల్ప్ చేస్తాయి. దీనికి కారణం జామాకుల్లోని సోల్యూబుల్ ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్స్, క్వార్సెటిన్ వంటి గుణాలు. జామాకుల్ని తీసుకుంటే చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. అంతేకాకుండా, దీనిని తీసుకోవడం వల్ల హైబీపి కూడా తగ్గుతుంది. ఈ రెండు అతి పెద్ద సమస్యలు దూరం కావడడంతో వీటి కారణంగా వచ్చే మరెన్నో హెల్త్ ప్రాబ్లమ్స్ కూడా దూరమవుతాయి. జామాకుల్లో తాగడం వల్ల హై బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్ అవ్వడానికి హెల్ప్ అవుతాయి.



దీనికోసం జామాకుల్లోని ఫ్లేవనాయిడ్స్, టానిన్స్ వంటివి ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచి ఆహారం తిన్న తర్వాత షుగర్ అబ్జార్బ్ కాకుండా చేస్తాయి. దీనిని టీలా చేసుకుని తాగితే మంచి హెర్బల్ టీలా పనిచేసి బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గడానికి హెల్ప్ చేస్తాయి. అంతేకాకుండా ఇందులో విటమిన్ ఎ ఉంటుంది. దీని వల్ల స్కిన్ హెల్త్ బాగుంటుంది. ఇమ్యూనిటీ పెరుగుతుంది. జామాకుల్లో ఫ్లేవనాయిడ్స్, టాన్నిన్స్ కారణంగా రెటీనా హెల్త్ బాగుంటుంది. ఇందులోని కెరోటినాయిడ్స్ కంటి ఆరోగ్యం మెరుగవుతుంది. ఆక్సిడేటివ్ స్ట్రెస్ తగ్గుతుంది. దీనికి కారణం ఇందులోని ఫ్లేవనాయిడ్స్, టాన్నిన్స్ ఫ్రీ రాడికల్స్‌ని వల్ల వచ్చే సమస్యల్ని దూరం చేస్తాయి. వీటితో పాటు కళ్ళు డ్రైగా, వయసు తాలుకూ వచ్చే కంటి దృష్టి సమస్యలు తగ్గుతాయి. అలానే కాకుండా లేత జామాకుల్ని నమిలితే చిగుళ్ల వాపు, పంటి నొప్పి, దుర్వాసనలు తగ్గుతాయి.

అంతేకాకుండా జీర్ణక్రియ మెరు గవుతుంది. జామాకుల్ని పేస్టులా చేసి మనం ప్యాక్ వేసినప్పుడు గాలు తగ్గుతాయి. చర్మ సమస్యలు తగ్గుతాయి. జామాకుల్ని తీసుకోవడం వల్ల ఈ లాభాలే కాకుండా అలర్జీలు తగ్గుతాయి. దగ్గు నుండి రిలాక్స్ అవుతారు. వాతావరణంలో తేమ పెరగడం వల్ల వచ్చే జలుబు, దగ్గు వంటి సమస్యల్ని కూడా ఈ జామాకుల టీ దూరం చేస్తుంది.

## ఆరోగ్యానికి ఆరెంజ్.. ఇంకా అనేక ప్రయోజనాలు..!



ఆరెంజ్ – విటమిన్-సి శక్తి కేంద్రం రుచికరమైన ఆరెంజ్‌లు కేవలం తీపిదనం కోసం మాత్రమే కాదు, అవి అపారమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న పోషకాల నిధి. ఈ సిట్రస్ పండులో ముఖ్యంగా విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది, ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని గణనీయంగా పెంచడానికి తోడ్పడుతుంది. కొల్లాజెన్ అనేది చర్మానికి దృఢత్వాన్ని, స్థితిస్థాపకతను ఇచ్చే ముఖ్యమైన ప్రోటీన్. ఆరెంజ్‌లను క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా చర్మాన్ని మరింత ఆరోగ్యంగా, కాంతివంతంగా, యవ్వనంగా ఉంచుకోవచ్చు. చర్మ సమస్యలకు సహజ పరిష్కారం విటమిన్-సి కొల్లాజెన్‌కు సహాయం చేయడమే కాకుండా, ఆరెంజ్‌లలోని సహజమైన యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మానికి మేలు చేస్తాయి. ఈ గుణాలు మొటిమలు, మంట వంటి చర్మ సమస్యలను తగ్గించడంలో సమర్థవంతంగా పని చేస్తాయి. ఇది కాకుండా, ఒక అధ్యయనం ప్రకారం రోజుకు ఒక ఆరెంజ్ తినడం వల్ల ఒత్తిడి స్థాయిలు 20% వరకు తగ్గుతాయని తేలింది. తద్వారా మానసిక ప్రశాంతతకు, చర్మంపై ఒత్తిడి ప్రభావం తగ్గడానికి కూడా దోహదపడుతుంది. గర్భిణులు, జీర్ణక్రియకు మేలు ఆరెంజ్‌లు గర్భిణులకు చాలా అవసరమైన పోషకాలను అందిస్తాయి, ముఖ్యంగా ఫోలేట్ వంటివి. ఫోలేట్ గర్భంలో ఉన్న శిశువు యొక్క సరైన అభివృద్ధికి చాలా కీలకం. అంతేకాకుండా, ఈ పండులో అధికంగా ఉండే ఫైబర్ కంటెంట్ జీర్ణవ్యవస్థకు చాలా మేలు చేస్తుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ మెరుగైన మొత్తం ఆరోగ్యానికి పునాది వేస్తుంది. చక్కెర, కొలెస్ట్రాల్ నియంత్రణలో ఆరెంజ్ పాత్ర ఆరెంజ్‌లలో ఉండే ఫైబర్ (పీచుపదార్థం) కేవలం మలబద్ధకానికే కాక, రక్తంలో చక్కెర స్థాయిలను, చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఫైబర్ చక్కెర శోషణను నెమ్మదిస్తుంది, ఇది డయాబెటిస్ ఉన్నవారికి లేదా రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవాలనుకునే వారికి మంచిది. అలాగే, కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా ఆరెంజ్‌లు ముఖ్యపాత్ర పోషిస్తాయి. ఈ అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాల కోసం రోజువారీ ఆహారంలో ఆరెంజ్‌లను భాగం చేసుకోవడం మంచిది.


## రోజూ అంజీర తింటే శరీరంలో జరిగే పరిణామాలు

రెగ్యులర్‌గా పండ్లు తింటే ఆరోగ్యానికి చాలా మంచిది. ఒక్కో పండుతో ఒక్కో ప్రయోజనం ఉంటుంది. అందుకే అన్ని రకాల ఫ్రూట్స్ తప్పనిసరిగా తినాలని సూచిస్తుంటారు వైద్యులు. అందులో ఎక్కువ మంది సూచించేది అంజీర. దీన్ని ఇంగ్లీష్ లో ఫిగ్ అని పిలుస్తారు. చూడడానికి చాలా చిన్నగా కనిపించే ఈ పండు ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది. నిజానికి ఎన్నో ఏళ్లుగా పవర్ ఫుల్ డైట్ ఫాలో అవుతున్న వారి ఛార్ట్‌లో తప్పకుండా ఉండి తీరుతుంది ఈ అంజీర. పచ్చిగా తిన్నా, ఎండిన తరవాత తిన్నా సరే అందు లోని పోషకాలు సరైన విధంగా శరీరానికి అందుతాయి. రోజువారీ డైట్‌లో అంజీరని యాడ్ చేసుకుంటే ఆరోగ్యపరంగా ఎన్నో లాభాలు పొందవచ్చు. మరి అంజీర వల్ల ఎలాంటి ప్రయోజనాలు అందుతాయి. సాధారణంగా ఫైబర్ అధికంగా ఉండే ఫుడ్స్ తీసుకున్నప్పుడు జీర్ణం త్వరగా అవుతుంది. డైజేషన్ సిస్టమ్ బాగుంటుంది. ఈ విష యంలో అంజీర ఎంతో ఉపయోగపడుతుంది. ఎందుకంటే అంజీరలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ ఫైబర్ కారణంగా మోషన్ ఫ్రీగా అవడంతో పాటు మలబద్ధకం తగ్గిపోతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యకరంగా ఉండడంలో ఇది ఎంతగానో తోడ్పడుతుంది. రెగ్యులర్‌గా అంజీర తినడం వల్ల బాడీ డిటాక్స్ అవడంతో పాటు గట్ హెల్త్ కూడా మెరుగవు తుంది. అంజీరలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. వీటితో పాటు పొటాషియం ఉంటుంది. ఈ పొటా షియం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది.



ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. అదే సమయంలో బ్లడ్ ప్రెజర్ కూడా కంట్రోల్ అవుతుంది. ఫలితంగా హార్ట్ అటాక్, స్ట్రోక్ లాంటి సమస్యలు తలెత్తకుండా ఉంటాయి. అంజీరలో ఫినా లిక్ కంపౌండ్స్ ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు రక్త సరఫరాని మెరుగ్గా ఉంచుతాయి. చాలా మంది బరువు తగ్గడానికి రకరకాల డైట్ ఫాలో అవుతుంటారు. ఎలాంటి డైట్ ఫాలో అయినా సరే అందు లో తప్పనిసరిగా అంజీర ఉండేలా చూసుకోవడం చాలా మంచిది. వెయిట్ మేనేజ్‌మెంట్‌లో ఇది ఎంతో బాగా తోడ్పడుతుంది. ఎందుకంటే ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ ఎక్కు వగా ఉండడం వల్ల చాలా త్వరగా కడుపు నిండినట్టు అవుతుంది. ఫలితంగా అనారోగ్యకరమైన ఆకలి తగ్గుతుంది. ఇదే బరువు తగ్గడానికి సహకరిస్తుంది. అయితే ఇక్కడ కచ్చితంగా గమనించాల్సిన విషయం ఏంటంటే...అంజీర ఆరోగ్యానికి మంచిదే అయినా మోతాదు ఎంత తీసుకుంటున్నారు అనేది చాలా ముఖ్యం. మరీ అతిగా వీటిని తినకూడదు. ఎండు అంజీర పండ్లు తినడం వల్ల వెయిట్ మేనేజ్ మెంట్ సరైన విధంగా ఉంటుంది. ముఖ్యంగా మెటబాలిజం మెరుగవడంలో సహకరిస్తుంది. ఎముకల బలానికి కూడా అంజీర ఎంతో ఉపయోగపడుతుంది. ఇందులో క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియం అధికంగా ఉంటాయి. ఎముకలు ఆరోగ్యంగా ఉండడానికి ఈ మూడు మినరల్స్ చాలా అవస రం. రోజూ అంజీర తినడం వల్ల బోన్ డెన్సిటీ పెరుగుతుంది. అంతే కాదు. ఎముకలకు సంబం ధించిన వ్యాధులు, సమస్యలు రాకుం డా ఉంటాయి. స్కెలిటల్ స్ట్రక్చర్ మెరుగ్గా ఉంటుంది. పైగా మరో ముఖ్యమైన విషయం ఏంటంటే.. అంజీరకి గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువ. అంటే..వీటిని తిన్నప్పుడు రక్తంలో షుగర్ ఎక్కువ మొత్తంలో విడుదల కాదు. అంటే బ్లడ్ షుగర్ లెవెల్స్ అమాంతం పెరగవు. పైగా ఫైబర్ కూడా ఉండడం వల్ల చాలా నెమ్మదిగా షుగర్ విడుదలవుతుంది. అంతే కాదు. కొన్ని అధ్యయనాల ప్రకారం అంజీర ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది. అందుకే డయాబెటిస్ ఉన్న వారు రెగ్యులర్‌గా అంజీర తీసుకుంటే బెటర్. కాకపోతే మోతాదు విష యంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలి. చాలా మంది సంతాన సమస్యలతో ఇబ్బందులు పడుతుంటారు. అలాంటి వారు రెగ్యులర్ గా అంజీర తీసుకుంటే ఈ సమస్యలు తగ్గిపోతాయి. అందుకు కారణం ఏంటంటే.. అంజీరలో జింక్, మెగ్నీషియం, ఐరన్ అధికంగా ఉంటా యి. ఇవి హార్మోన్ ఉత్పత్తికి సహకరిస్తాయి. అంతేకాకుండా పునరుత్పత్తి వ్యవస్థను మెరుగుపరుస్తాయి. కేవలం మహిళ ల్లోనే కాదు. పురుషుల్లోనూ ఫర్టిలిటీ సమస్యలను తగ్గించడంలో ఇది ఉపయోగపడుతుంది. ఇక ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్ ఎ, ఇ, సి అధికంగా ఉంటాయి. ఇవన్నీ ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి కాపాడతాయి. రెగ్యులర్‌గా అంజీర తీసుకుంటే చర్మం ఆరోగ్యకరంగా మారుతుంది. మొటిమలు, పిగ్మంటేషన్ లాంటివీ తగ్గుతాయి. ఎలాంటి ఇన్ఫెక్షన్స్ నుంచి అయినా వీటిలోని పోషకాలు కాపాడతాయి. అందులో యాంటీ మైక్రోబయల్, యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలుంటాయి. ఒకటి లేదా రెండు ఎండు అంజీరాలు తీసుకోవాలి. వాటిని నీటిలో నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం పరగడుపున వాటిని తీసుకోవాలి. వీటిని నేరుగా కూడా తినవచ్చు. లేదా సలాడ్స్‌లో కలిపి తినాలి. మరో రకంగా కూడా వీటిని తీసుకోవచ్చు. పాలల్లో అంజీర

## ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌ను ఇలా గుర్తించాలి



ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ అంటే ఊపిరి తిత్తులు వాపుకు గురవడం లేదా బ్యాక్టీరియా, వైరస్ లేదా ఫంగస్ వంటి సూక్ష్మజీవులు కారణంగా ఇన్ఫెక్షన్ కలిగిన పరిస్థితి. వైద్య నిపుణులు చెబు తున్నట్లు, ఈ ఇన్ఫెక్షన్ ఊపిరితిత్తుల సక్రమ పని తీరును ప్రభావితం చేస్తుంది. అలాగే శ్వాస సమస్యలు, అలసట, తేలికపాటి నుండి తీవ్రమైన జ్వరం వంటి లక్షణా లను కలిగిస్తుంది. వృద్ధులు, చిన్నపిల్లలు, మధుమేహం లేదా ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు ఎక్కువగా ప్రభావితుల వుతారు. ధూమపానం చేసే వారు, కలుషిత గాలిలో ఎక్కువగా ఉండే వారు, జలుబు లేదా ఫ్లూ వచ్చిన వ్యక్తులు కూడా ఈ ఇన్ఫెక్షన్‌కి ఎక్కువగా బాధపడతారు. అసలు కారణాలు ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు రావడానికి అనేక కారణాలు ఉన్నాయి. జలుబు, ఫ్లూ లేదా ఇతర శ్వాసకోశ సమస్యల సమయంలో ఊపిరి తిత్తులకు చేరే బ్యాక్టీరియా, వైరస్‌లు ప్రధాన కారణాలు. బలహీనమైన రోగనిరోధక శక్తి, ధూమపానం, దీర్ఘకాలిక దగ్గు, గొంతు సమస్యలు ఉన్నవారికి ఇన్ఫెక్షన్‌కి ప్రమాదం ఎక్కువ. మధుమేహం, గుండె జబ్బులు, ఉబ్బసం వంటి వ్యాధులున్న వారిలో ఇన్ఫెక్షన్ తీవ్రంగా వస్తుంది. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు.

# సినిమా

## సైయారా భామ నుంచి ఇంకో సెన్సేషన్



సైయారా.. ఈ ఏడాది ఈ బాలీవుడ్ సినిమా రేపిన సంచలనం అంతా ఇంతా కాదు. ఒక కొత్త హీరో.. ఒక కొత్త హీరోయిన్ కలిసి చేసిన సినిమా రూ.600 కోట్ల వసూళ్లు సాధించడం అంటే ఆషామాషీ విషయమా? ఈ చిత్రం అంత పెద్ద హిట్టవడానికి హృద్యమైన కథ కథనాలకు తోడు లీడ్ రోల్స్ చేసిన ఇద్దరూ అద్భుతంగా పెర్ఫామ్ చేయడం ముఖ్య కారణం. ఇటు అహాన్ పాండే, అటు అనీత్ పడ్డా.. ఇద్దరూ తమ పాత్రల్లో ఒదిగిపోయారు. అనీత్‌కు కుర్రాళ్లయితే తమ గుండెల్లో గుడి కట్టేశారు. తన అందం, అభినయంతో ఆమె అంతగా ఆకట్టుకుంది. 'సైయారా' విడుదలకు ముందే అనీత్‌తో యశ్ రాజ్ ఫిలిమ్స్ వాళ్లు ఇంకో మూడు చిత్రాలకు అగ్రిమెంట్ చేసుకున్నట్లు వార్తలు రావడం విశేషం. వేరే ప్రొడక్షన్ హౌస్‌ల నుంచి కూడా ఆమెకు అవకాశాలు వెల్లువెత్తాయి. ప్రస్తుతం బాలీవుడ్ మోస్ట్ హ్యాపెనింగ్ బేనర్లలో ఒకటైన మ్యాడ్ డాక్ ఫిలిమ్స్ సైతం అనీత్‌తో ఒక క్రేజీ మూవీ తీయడానికి ప్లాన్ చేసింది. మ్యాడ్ రాక్ హార్రర్ కామెడీ యూనివర్స్‌లో భాగంగా 'థామా' చిత్రాన్ని అందించిన మ్యాడ్ డాక్ సంస్థ.. సినిమా చివర్లో ఈ ఫ్రాంఛైజీలో కొత్త సినిమా విశేషాలను పంచుకుంది. 'శక్తి షాలిని' పేరుతో తెరకెక్కుతున్న ఆ చిత్రం.. అనీత్ పడ్డా లీడ్ రోల్ చేయనుంది. 'థామా' హిందీ వెర్షన్‌లో ఈ సినిమా గురించి అనౌన్స్‌మెంట్ ఇవ్వడంతో ప్రేక్షకులకు క్రేజీగా ఫీలవుతున్నారు. 'సైయారా'లో చాలా డెలికేట్‌గా కనిపించిన అనీత్.. హార్రర్ కామెడీలో దయ్యం పాత్ర చేయనుండడం షాకింగే. ఆమె నుంచి తర్వాత ఇలాంటి పాత్రను ఎవ్వరూ ఊహించరు. మ్యాడ్ డాక్ వాళ్ల హార్రర్ కామెడీలంటే ముందే బ్లాక్ బస్టర్ అని ఫిక్సయిపోతున్నారు నార్త్ ఆడియన్స్. 'థామా' సైతం పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. 'శక్తి షాలిని' అనౌన్స్‌మెంట్లోనే రిలీజ్ డేట్ కూడా ఖరారు చేసింది చిత్ర బృందం. వచ్చే ఏడాది క్రిస్మస్ కానుకగా డిసెంబరు 24న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

## కీలక ప్రకటన విడుదల చేసిన డైరెక్టర్ సుజీత్

డైరెక్టర్ సుజీత్ ఇటీవల 'ఓజీ' సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన ఈ చిత్రాన్ని డీవీవీ దానయ్య నిర్మించగా.. భారీ అంచనాల మధ్య సెప్టెంబర్ 25న వరల్డ్ వైడ్‌గా విడుదలై బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. అంతేకాకుండా వరల్డ్ వైడ్ రూ. 300 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ రాబట్టి బాక్సాఫీసు వద్ద సంచలనం సృష్టించింది. ప్రస్తుతం సుజీత్, నిర్మాత దానయ్య మరో భారీ ప్రాజెక్ట్‌తో రాబోతున్నారు. ఇందులో నాని హీరోగా నటిస్తుండగా.. ఇటీవల పూజా కార్యక్రమాలు కూడా పూర్తి చేసుకుంది. ఈ క్రమంలో.. నిర్మాత దానయ్య, సుజీత్ మధ్య గొడవలు తలెత్తడంతో.. నాని ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు పలు పుకార్లు షికారు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో.. తాజాగా, సుజీత్ ట్విట్టర్ ద్వారా ఓ కీలక ప్రకటన విడుదల చేశాడు. "సోషల్ మీడియాలో చాలా చాలా చెబుతున్నారు. కానీ ఈ సినిమాను స్టార్టింగ్ నుండి ఫినిష్ చేసే వరకు తీసుకెళ్లడానికి ఏమి అవసరమో చాలా తక్కువ మంది మాత్రమే అర్థం చేసుకుంటారు. ఓజీ కోసం నా నిర్మాత, నా టీమ్ ఇచ్చిన సపోర్ట్ నమ్మకాన్ని నేను మాటల్లో చెప్పలేను. 'ఓజీ' మూవీ పట్ల పవన్ కళ్యాణ్‌తో పాటు ఆయన అభిమానులు చూపించిన అమితమైన ప్రేమ వర్ణించలేనిది. మా మధ్య ఎలాంటి గొడవలు జరగలేదు. దయచేసి తప్పుడు వార్తలు నమ్మకండి. దానయ్య నాకు ఇచ్చిన సపోర్ట్, నమ్మకానికి ఆయనకు నా ప్రేమ, గౌరవం, కృతజ్ఞతతో సుజీత్" అని రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌తో పుకార్లకు చెక్ పడినట్లు అయింది.



## కంగారెత్తిస్తున్న కొత్త కుర్రాడి స్టార్‌డమ్

దర్శకుడిగా రెండు సినిమాలు.. హీరోగా రెండు సినిమాలు.. ఇంతలోనే ప్రదీప్ రంగనాథన్ అనే కుర్రాడు తెచ్చుకున్న ఫాలోయింగ్, మార్కెట్ చూసి ఇప్పుడు సౌత్ ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీ షాకైపోతోంది. తన సినిమాకు పాజిటివ్ టాక్ వస్తే వంద కోట్ల వసూళ్లు ఈజీగా వచ్చేసే పరిస్థితి కనిపిస్తోంది. ప్రదీప్ కొత్త చిత్రం 'డ్యూడ్'కు ఎబోవ్ యావరేజ్ టాక్ వచ్చింది. అయినా ఈ సినిమా ఇప్పటిదాకా వరల్డ్ వైడ్ రూ.80 కోట్ల మేర గ్రాస్ కలెక్షన్లు రాబట్టింది. అటు తమిళంలోనే కాదు.. ఇటు తెలుగులోనూ ఆ చిత్రం దీపావళి హైయెస్ట్ గ్రాసర్‌గా నిలిచే సంకేతాలు కనిపిస్తున్నాయి. 'డ్యూడ్'కు వచ్చిన ఓపెనింగ్ కోలీవుడ్‌కు పెద్ద షాక్. తొలి రోజు ఏకంగా 22 కోట్లు రాబట్టింది. మిడ్ రేంజ్ స్టార్లకు కూడా సాధ్యం కాని ఓపెనింగ్ ఇది. హీరోగా కేవలం రెండు సినిమాల అనుభవంతో ప్రదీప్ ఇలాంటి ఓపెనింగ్ రాబట్టడం ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. ప్రదీప్ ముందు దర్శకుడిగా కోలీవుడ్లోకి అడుగుపెట్టాడు.జయం రవి హీరోగా 'కోమాలి' సినిమా తీశాడు. అది ఓ మోస్తరుగా ఆడింది. తర్వాత అవకాశాలు రాలేదు. గ్యాప్ వచ్చింది. దీంతో తనే హీరోగా అరంగేట్రం చేస్తూ 'లవ్ టుడే' సినిమా తీయడానికి రంగం సిద్ధం చేసుకున్నాడు. పెద్ద ప్రొడక్షన్ హౌస్ సపోర్ట్ దొరికింది. ఆ సినిమా అటు తమిళంలో, ఇటు తెలుగులో సెన్సేషన్ క్రియేట్ చేసింది. తర్వాత హీరోగా చేసిన 'డ్రాగన్' ఏకంగా రూ.140 కోట్ల మేర వసూళ్లు రాబట్టి ఔరా అనిపించింది. లుక్స్ పరంగా చాలా మామూలుగా అనిపించినా.. తన పెర్ఫామెన్స్, స్టైల్‌తో ప్రదీప్ యువతను కట్టిపడేస్తున్నాడు. 'డ్యూడ్' అంత గొప్ప సినిమా కాకపోయినా ఆడుతోందంటే.. ప్రదీప్ పెర్ఫామెన్స్ ముఖ్య కారణం.



## లోక తెలుగులో తీస్తే డిజాస్టర్!

మలయాళంలో బాక్సాఫీస్ రికార్డులన్నీ కొల్లగొడుతూ రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించి సంచలనం రేపింది లోక-చాప్టర్ 1 సినిమా. ఇది లేడీ ఓరియెంటెడ్ మూవీ కావడం విశేషం. సౌత్ ఇండియాలో వచ్చిన ఫస్ట్ లేడీ ఓరియెంటెడ్ సూపర్ హీరో మూవీ ఇది. ఈ చిత్రాన్ని తెలుగులో కొత్త లోక-చాప్టర్ 1 పేరుతో రిలీజ్ చేసి మంచి ఫలితాన్నందుకున్నాడు ప్రముఖ నిర్మాత సూర్య దేవర నాగవంశీ. ఐతే మలయాళం మూవీ కాబట్టి ఈ సినిమాను ఆదరించారు కానీ.. నేరుగా తెలుగులో తీసి రిలీజ్ చేసి ఉంటే అది డిజా స్టర్ అయ్యేది అంటున్నాడు నాగవంశీ. తన బేనర్ నుంచి రాబోతున్న కొత్త చిత్రం మాస్ జాతర ప్రమోషన్లలో భాగంగా నాగవంశీ.. హీరో రవితేజతో కలిసి ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఈ ఇంటర్వ్యూ చేసింది మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాల దర్శకుడు కళ్యాణ్ శంకర్ కావడం విశేషం. ఈ ముగ్గురూ కలిసి తెలుగు ప్రేక్షకుల సినీ అభిరుచి గురించి.. సోషల్ మీడియాలో సినిమా చర్చలు పెట్టే వాళ్ల గురించి మాట్లాడారు. ఈ క్రమంలోనే నాగవంశీ.. లోక మూవీ గురించి మాట్లాడాడు. ఆ సినిమాను తెలుగులో తీస్తే లాజిక్కుల గురించి మాట్లాడి, ఇదేం సినిమా అని ఫ్లాప్ చేసే వాళ్లని అన్నాడు. మన ఆడియన్స్ ఎప్పుడు ఏ సినిమాను ఆదరిస్తారో చెప్పలేమని అతనన్నాడు. లిటిల్ హార్ట్స్ అనే సినిమాలో హీరో హీరోయిన్లు, దర్శకుడు ఎవరో తెలియదని.. అయినా దానికి ప్రిమియర్స్ వేస్తే అడ్వాన్స్ బుకింగ్స్ గట్టిగా జరిగాయని.. సినిమాఎవ్వరూ ఊహించనంత పెద్ద హిట్ అయిందని నాగవంశీ అన్నాడు. సంక్రాంతి, దసరా, దీపావళి లాంటి పండుగలకు మాస్ సినిమాలు తీస్తే ఆహా ఓహో అంటారని.. మిగతా టైంలో మాస్ సినిమాలు వస్తే రొటీన్ అని ముద్ర వేసేస్తారని, నాగవంశీతో పాటు రవితేజ కామెంట్ చేశాడు. కరోనా తర్వాత ఓటీటీలో సినిమాలు చూసేవాళ్లు పెరిగిపోయారని.. వాళ్లు థియేటర్లకు వచ్చి సినిమాలు చూడరని.. కానీ మాస్ సినిమాల గురించి మాత్రం తేలిగ్గా కామెంట్ చేస్తారని రవితేజ అన్నాడు.



## 'కే-ర్యాంప్' బ్లాక్ బస్టర్ టూర్ వివరాలు



జైన్స్ నాని దర్శకత్వంలో టాలీవుడ్ యువ నటుడు కిరణ్ అబ్బావరం ప్రధాన పాత్రలో నటించిన 'కె-ర్యాంప్' అక్టోబర్ 18న గ్రాండ్ దీపావళి సందర్భంగా విడుదల అయ్యింది. ఈ సినిమా విడుదలైన అన్ని చోట్ల మిక్స్ రివ్యూస్ ని అందుకుంటుంది. తాజాగా ఇప్పుడు మూవీ మేకర్స్, ఈ రోమ్-కామ్ ఎంటర్‌టైనర్ యొక్క బ్లాక్ బస్టర్ టూర్ వివరాలని వెల్లడించారు. అక్టోబర్ 22న నెల్లూరు మరియు కడపలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేసేందుకు ప్రొడక్షన్ హౌస్ సోషల్ మీడియాలో సరికొత్త పోస్టర్ ని విడుదల చేసింది. ఈ చిత్రంలో యుక్తి థారెజా మహిళా ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో సాయి కుమార్, నరేష్ విజయకృష్ణ, కమ్నా జెత్మలానీ, మురళీధర్ గౌడ్, వెన్నెలా కిషోర్, సీత మరియు ఇతరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి సంగీతాన్ని చైతన్ భర్ద్వాజ్ స్వరపరిచారు. హస్యా సినిమాలు మరియు రుద్రాన్ష్ సెల్యులాయిడ్ కింద రాజేష్ దండా మరియు శివ బొమ్మక్కు ఈ సినిమాని నిర్మిస్తున్నారు.

## సంక్రాంతికి వినోదాల విందు

తనదైన కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న హీరో నవీన్ పొలిశెట్టి మరో ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'అనగనగా ఒక రాజు'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు.తాజాగా ఈ చిత్రం నుండి దీపావళి ప్రత్యేక ప్రోమో విడుదలైంది. నవ్వుల టపాసులను తలపిస్తున్న ఈ ప్రోమో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.2026 సంక్రాంతికి ప్రేక్షకులకు నవ్వులతో నిండిన అసలైన పండుగకు హామీ ఇచ్చేలా ఈ ప్రోమో ఉండటం విశేషం.రెండు నిమిషాల ఇరవై ఎనిమిది సెకన్ల నిడివితో రూపొందిన ఈ దీపావళి ప్రోమో సినిమాపై అంచనాలను అమాంతం




పెంచేసింది. అతి కొద్దిమంది మాత్రమే నిమిషంలో ఇంతటి వినోదాన్ని పంచగలరు. అభిమానులు దీనిని 'ఒక నవ్వుల అల్లరి', 'వినోదాల విందు', 'అసలైన పండుగ సినిమా' అని పిలుస్తున్నారు.హాస్యం తాజాదనంతో ఉండి ప్రేక్షకులను మెప్పించే కథలను ఎంచుకోవడంలో నవీన్ మరోసారి తన నైపుణ్యాన్ని నిరూపించుకున్నారు. ప్రేక్షకుల ఉత్సాహాన్ని మరింత పెంచుతూ.. ఈ భారీ అంచనాలున్న చిత్రం నుండి మొదటి గీతం త్వరలో విడుదల కానుంది అని చిత్ర యూనిట్ తెలిపింది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్ట్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో మారి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సంక్రాంతి కానుకగా 2026 జనవరి 14న విడుదల కానున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా విడుదలైన దీపావళి ప్రోమో ఆ అంచనాలను రెట్టింపు చేసి, అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లలో ఒకటిగా ఈ చిత్రాన్ని నిలిపింది.

## 'నాగబంధం' విడుదల ఎప్పుడంటే...!



అభిషేక్ నామా నాగబంధం-ది సీక్రెట్ ట్రెజర్ అనే పాన్‌ఇండియా పౌరాణిక సాహసం ప్రాజెక్ట్‌ని ప్రకటించారు. విరాట్ కర్ణా ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రం పురాతన ఇతిహాసాలు మరియు ఆధ్యాత్మిక రహస్యాలలో పాతుకుపోయిన గ్రిప్పింగ్ ప్రయాణంలో ప్రేక్షకులను తీసుకుం టుంది. తాజాగా ఇప్పుడు లేటెస్ట్ రిపోర్ట్స్ ప్రకారం, ఈ సినిమాని మార్చి 19న ఉగాది సందర్భంగా విడుదల చేయటానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. నభా నటేష్ మరియు ఈశ్వర్య మీనన్ ఈ సినిమాలో మహిళా ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రంలో జగపతిబాబు, జయ ప్రకాష్, మురళీ శర్మ, మరియు దీ.నా. అవినాష్ కీలక పాత్రలో నటిస్తున్నారు. అభిషేక్ పిక్చర్స్ సహకారంతో నిక్ స్టూడియో కింద కిషోర్ అన్నపు రెడ్డి ఈ చిత్రాన్ని గొప్ప స్థాయిలో నిర్మించారు. సౌందర్ రాజన్ ఎస్ సినిమాటోగ్రఫీ, అభే సంగీతం, కళ్యాణ్ చక్రవర్తి డైలాగ్స్, సంతోష్ కామిరెడ్డి ఎడిటింగ్. అశోక్ కుమార్ ప్రొడక్షన్ డిజైన్ చేస్తున్నారు.

# కడప జిల్లా పోలీసుల సూచనలు

● యర్రగుంట్ల సీఐ విశ్వనాథ్ రెడ్డి



యర్రగుంట్ల, అక్టోబర్ 22, (వుదయం ప్రతినిధి) భారీ వర్షాలు, నదీ ప్రవాహం పరిస్థితుల దృష్ట్యా ప్రజలకు కడప జిల్లా పోలీసుల సూచనలు తెలియజేస్తూ గత రెండు రోజులుగా కడప జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కొంతమంది ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండి పాటించాలని కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికెట్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు యర్రగుంట్ల సీఐ విశ్వనాథ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండాభారీ వర్షాల తీసుకోవలసిన జాగ్రత్తగా ఉండాలని అత్యవసర పరిస్థితులు అయితే తప్ప, బయటకు వెళ్లవద్దని నీటితో నిండిన రహదారులు, వంతెనలు దాటేందుకు ప్రయత్నించవద్దనివిద్యుత్ తీగలు, ఫోల్ లు తాకకూడదని వాటికి దగ్గరకి కూడా వెళ్ళవద్దని ఇళ్ల చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజ్ సదుపాయాలను శుభ్రం చేసుకొండని తెలిపారు. అంతేకాకుండా చిన్న పిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లకుండా జాగ్రత్తపడండి అంటూ వాతావరణ శాఖ హెచ్చరికలను గమనించి వాటిని పాటించాలని నదీ పరివాహక ప్రాంత ప్రజలకు సూచనలు తెలియజేశారు.నదులు, వాగులు పొంగిపొర్లే అవకాశం ఉన్నందున తీర ప్రాంతాల వద్దకు వెళ్ళవద్దని స్థానిక అధికారుల హెచ్చరికలు, సూచనలను పాటించాలని ఆయన అన్నారు.

# ఆధార్ స్పెషల్ క్యాంప్స్ సద్వినియోగం చేసుకోండి

■ పురపాలక కమిషనర్ రాముడు



పులివెందుల, అక్టోబర్ 22(వుదయం ప్రతినిధి)పులివెందుల పురపాలక సంఘ పరిధిలోని నిర్దేశించిన ప్రాంతాలలో ఆధార్ స్పెషల్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పులివెందుల పురపాలక కమిషనర్ రాముడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్రికాముఖంగా తెలియజేస్తూ భారత దేశంలో ఆధార్ ఒక విశిష్ట గుర్తింపు కార్డుగా ఉన్నది. ఈ ఆధార్ కార్డుతో ప్రజలు అనేక రకాలైన ప్రభుత్వ పథకాలు పొందుచున్నారు. ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న ఆధార్ కార్డులు ఇంకా చాలా వరకు బయోమెట్రిక్ అప్డేషన్ మరియు డాక్యుమెంట్స్ అప్డేషన్ పెండింగ్ ఉన్నందున ప్రభుత్వం వారి ఉత్తర్వుల ప్రకారం ఆధార్ స్పెషల్ క్యాంప్స్ టైం షెడ్యూల్ ను 23.10.2025 నుండి 30.10.2025 వరకు పులివెందుల పురపాలక సంఘ పరిధిలోని నిర్దేశించిన విద్యా సంస్థల నందు నిర్వహించడం జరుగును. 23.10.2025 నుండి 27.10.2025 వరకు నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మరియు న్యూ వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు, 28.10.2025 నుండి 30.10.2025 వరకు లయోలా డిగ్రీ కాలేజి మరియు ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ నందు ఆధార్ నమోదు కేంద్రములు నిర్వహించబడును. కావున సదరు ఆధార్ నమోదు కేంద్రాల నందు ఆధార్ సంబంధిత సేవలను విద్యార్థులు వినియోగించు కొనవలసినదిగా కోరడమైనదని తెలిపారు.

# ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

♦ నవంబర్ 3నుంచి నిరుద్యోగ మహిళలకు బ్యూటీషియన్, స్త్రీ, పురుషులకు డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులలో ఉచిత శిక్షణా తరగతుల ప్రారంభం



అవనిగడ్డ అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి): నిరుద్యోగ యువతకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. బుధవారం ఈ మేరకు అవనిగడ్డలోని తమ కార్యాలయంలో పోస్టర్లు ఆవిష్కరించారు. అవనిగడ్డలోని ప్రభుత్వ డీగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన 'స్కిల్ హబ్'లో నవంబర్ 3వ తేదీ సోమవారం నుంచి నిరుద్యోగ మహిళలకు బ్యూటీషియన్, డేటా ఎంట్రీ ఆపరేటర్ (స్త్రీ, పురుషులు)కోర్సులు ఉచిత శిక్షణా తరగతులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. 18 నుండి 45 సంవత్సరాల్లోపు వయస్సు గల మహిళలు ఈ శిక్షణ పొందవచ్చని తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని మహిళలు స్త్రీ శక్తి పథకము ద్వారా ప్రభుత్వం కల్పించిన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యమును ఉపయోగించుకుని ఈ శిక్షణ పొంది, ఆర్థికంగా ఎదగాలని కోరారు. మూడు నెలల శిక్షణా కాలంలో బ్యూటీషియన్ కోర్సుతో పాటు అదనంగా డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులో శిక్షణ తీసుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో స్కిల్ హబ్ కో-ఆర్డినేటర్ జి.పృథ్వీజ పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 79955 34572 నెంబరుకు సంప్రదించగలరని పృథ్వీజ కోరారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం - గాలిలో మంటలు



ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని - గ్రామస్తుల ఆగ్రహంబ్రహ్మంగారిమఠం, అక్టోబర్ 22, (వుదయం ప్రతినిధి) బ్రహ్మంగారిమఠం మండలంలోని కొత్త బస్వాపురం గ్రామంలో విద్యుత్ తీగల పై చెట్ల కొమ్మలు ఉండడంతో గాలి, వర్షాలకు రాత్రి సమయాలలో విద్యుత్ కు అంతరాయం కలుగుతుంది. విద్యుత్ తీగలపై ఉన్న కొమ్మలు పడి తీగలు ఎప్పుడు తెగి ఎవరి మీద పడతాయో అని అక్కడ ఉన్న ప్రజలు భయం భయంగ ఉన్నారు. ఇప్పటికి అయినా అధికారులు నిర్లక్ష్యం వీడి పలుచోట విద్యుత్ తీగలపై ఉన్న కొమ్మలను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# గుజ్జుల ఈశ్వరయ్య ఎన్నిక పట్ల హర్షం

సిపిఐ మండల కార్యదర్శి ఏ రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

కర్నూలు అక్టోబర్ 22 వుదయం న్యూస్ బ్యూరో :ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య విద్యార్థి దశ నుండే ఏఐఎస్ఎఫ్ నాయకుడిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న సమయంలో అప్పుడు టిడిపి ప్రభుత్వం బీకాం చదివే విద్యార్థులకు బి.ఎడ్ చేసే అర్హత లేకుండా జీవో తీసుకువస్తే దానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేయడమే కాకుండా చలో అసెంబ్లీకి పిలుపునిచ్చి ఆ జీవోను రద్దు చేయించిన ఘనత కామ్రేడ్ ఈశ్వరయ్య దక్కుతుందని ఆయన పేర్కొన్నారు విద్యారంగ సమస్యలే కాకుండా ఏఐవైఎఫ్ రాష్ట్ర ఏఐవైఎఫ్ ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శిగా జాతీయ కార్యదర్శిగా పనిచేసే నిరుద్యోగుల సమస్యల పైన నిరంతరం గళం విప్పి ప్రభుత్వాలపై ఉద్యమం కొనసాగించాడని అలాంటి వ్యక్తి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక కావడం ఎంతోమంది విద్యార్థులకు యువకులకు ఉత్సాహాన్ని ఇచ్చే కామ్రేడ్ ఈశ్వరయ్య ప్రజల పక్షాన మరిన్ని ఉద్యమాలకు శ్రీకారం చుట్టి ప్రజా ఉద్యమాలను విజయ బావుటలో నడిపిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నామని వారు తెలిపారు.

# మార్కెట్ కూడలిలో సమస్య ఎమ్మెల్యే చొరవతో పరిష్కారం



మైదుకూరు అక్టోబర్ 22, (వుదయం ప్రతినిధి) మైదుకూరు ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ చొరవతో మార్కెట్ కూడలిలో నెలలుగా ఉన్న అడ్డంకి తొలగింది.ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల మధ్య కూడా ప్రస్తుతం నీరు నిలవని విధంగా ఏర్పాట్లు చేయడం స్థానిక ప్రజలను సంతోషపరుస్తోంది.గతంలో కొద్దిపాటి వర్షానికే జలమయం అయ్యే పరిస్థితి నెలకొనేది. అయితే, తాజాగా చేపట్టిన మరమ్మతులతో మార్కెట్ కూడలి ప్రాంతంలో నీరు నిలిచే సమస్య పూర్తిగా తొలగిపోయిందని వాహనదారులు చెబుతున్నారు. అయితే, మునిసిపల్ అధికారులు నాలుగు రోడ్ల కూడలిలో రోడ్డు మీద ఏర్పడిన గుంతలను పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు. కడప రోడ్డులో ఒక గుంత మాత్రమే పూడ్చి మిగతావి వదిలేయడం గమనార్హమని వారు అంటున్నారు. అదే యంత్రంతో మిగతా గుంతలను కూడా పూడ్చి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. ఇటీవల పోలీసులు మట్టితో పూడ్చించిన గుంతలు వర్షాల కారణంగా మళ్లీ తెరుచుకున్నాయి. ఈసారి సిమెంట్ కాంక్రీట్‌తో శాశ్వత పరిష్కారం చేపట్టాలని ప్రజలు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

# కొట్లాది రూపాయల అభివృద్ధి ప్రచారానికే పరిమితమా



అవనిగడ్డ అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి):నియోజకవర్గపరిధిలో అభివృద్ధి కి కోట్లాది రూపాయల నిధులు వ్యయం చేసామని ఆర్భాట%శీ% గా చెప్పుకునే నేతలు నియోజకవర్గ అభివృద్ధి పై మరోసారి పునః పరిశీలించుకోవాలని అవనిగడ్డ నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు. నియోజకవర్గ ప్రధాన కేంద్రం అవనిగడ్డ లోనే ప్రధాన వ్యాపార కూడలి గా ఉన్న స్టేట్ బ్యాంక్ రోడ్డు మొదలు ఇదే నియోజకవర్గ పరిధిలో ని చాలా ప్రాంతాల్లో రహదారులు మరమత్తులు లేక ప్రయాణికులు విల విల్లాడుతున్నారు. వాహన దారుల కష్టాలు వర్ణనాతీతం. ద్విచక్ర వాహన దారులే కాక ప్రయాణికులను రవాణా చేసే ఆటో యజమానులు సైతం వాహన సామర్థ్యం దెబ్బ తిని తరుచూ రిపేర్లతో ఆదాయానికి గండి పడుతున్నదనే ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఉన్నతాధికారులు నియోజకవర్గ అగ్ర ప్రజా ప్రతినిధులు కొలువై యున్న అవనిగడ్డలో సైతం అస్తవ్యస్థ అంతర్గత రహదారుల సమస్య, పారిశుధ్య లేమి, ప్రధాన రహదారుల ఆక్రమణ, డ్రైనేజి సమస్యలతో కూడిన ప్రధాన సమస్యలు పాలకుల నిర్లక్ష్యంకు నిదర్శనం గా మారాయి.అవనిగడ్డ అభివృద్ధి కి ఎంతో కృషి చేసామని,,, చేస్తామని ప్రచార ఆర్భాటా లతో ప్రకటనలు గుప్పించుకునే నేతలు ప్రార%శీ%బోత్సవాలు, శత జయంతోత్సవాలతో కూడిన నిత్య ప్రచారాలకే పరిమితం కాకుండా అవనిగడ్డ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి చిత్త శుద్ధి తో కృషి చేయాల్సి ఉందని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

# పెండ్లిమర్రి మండలంలో నకిలీ విలేఖరి ఆగడాలు



పెండ్లిమర్రి, అక్టోబర్ 22,(వుదయం ప్రతినిధి) పెండ్లిమర్రి మండలంలో ఒక నకిలీ విలేఖరి, తాను పెద్ద విలేకరిని అంటూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. ఏవేవో పనికిరాని కాగితాలు పట్టుకొని యదేచ్ఛగా భూములను కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఎవరైనా అడ్డు తగిలితే నేను విలేకరిని నన్ను ఏ అధికారి ఏమీ చేయలేడంటూ దౌర్జన్యానికి పాల్పడుతున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. తుమ్మలూరు గ్రామంలో జెసిబి ల ద్వారా యదేచ్ఛగా భూ ఆక్రమణలకు ప్రయత్నించాడు. ఇతను ముఖ్యంగా ప్రభుత్వ సెలవు దినాలలో భూ ఆక్రమణలకు ప్రయత్నిస్తుంటాడు. రెవిన్యూతో పాటు ఇతర శాఖలకు చెందిన కిందిస్థాయి సిబ్బందిని బెదిరిస్తున్నాడని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు ఇతని ఆగడాలపై విచారించి చర్యలు తీసుకోవాలని క్షేత్రస్థాయి సిబ్బంది స్థానికులు కోరుతున్నారు.

# ఆరోగ్యశ్రీ పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి.



ఏఐవైఎఫ్ కర్నూలు అక్టోబర్ 22 వుదయం న్యూస్ బ్యూరో :ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ హాస్పిటల్స్ కి పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ భాస్కర్ రెడ్డి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్న, నగర సహాయ కార్యదర్శి చంటి లు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రవేట్ హాస్పిటల్స్ కి ఆరోగ్యశ్రీ నిధులు 2700 కోట్లు బకాయిలు ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించే వరకు ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తున్నట్టు ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యాలు అక్టోబర్ నెల 10వ తేదీ నుండి ఆరోగ్యశ్రీ వైద్య సేవలు నిలిపివేశారని దీనివల్ల పేద మధ్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులు పడతా ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ గురించి నిత్యం గొప్పలు చెప్పుకుంటూ కాలయాపన చేస్తుంది తప్ప ఆరోగ్యశ్రీని పగడ్బందీగా అమలు చేయడంలో చిత్తశుద్ధి లోపించడం వల్లనే రాష్ట్ర ప్రజలకి ఆరోగ్యశ్రీ కింద వైద్యం అందని ద్రాక్షగా మారిపోయిందని వారి మండిపడ్డారు ప్రైవేట్ హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ సేవలు బందు కావడంతో సామాన్య మధ్య తరగతి ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో వైద్యం కోసం వారికి జీవనోపాధి జీవనోపాధి అయినా పంట పొలాలను పాడి పరిశ్రమను అమ్ముకొని వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి దాపరించిందని వారు మండిపడ్డారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ వైద్య సేవల పట్ల నిర్లక్ష్యం వీడనాడి పెండింగ్ బకాయిలు చెల్లించి ఆరోగ్యశ్రీ సేవలు ప్రజలకు అందుబాటులోకి తేవాలని వారి డిమాండ్ అలా కాకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వస్తే అత్యవసర సమయంలో వైద్యం అందక ఏ ఒక్క ప్రాణం పోయినా అది ప్రభుత్వ హత్యగానే భావించవలసి వస్తుందని వారు హెచ్చరించారు కావున కూటమి నాయకులు ఆరోగ్యశ్రీ పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో ఏఐవైఎఫ్ గా పేద ప్రజలను కలుపుకొని ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

## కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కు సెలవులు మంజూరు



కడప, అక్టోబర్ 22, (వుదయం ప్రతినిధి) కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఈనెల 21వ తేదీ నుండి 29వ తేదీ వరకు సెలవులపై వెళ్ళనున్నారు. కాగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గా అతిధిసింగ్ బాధ్యతలు తీసుకోనున్నారు.అయితే జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కు సెలవులు మంజూరు చేస్తూ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తిరిగి 29వ తేదీలో విధుల్లో చేరనున్నానని ఒక ప్రకటనలో తెలిపారు.

# పట్టుబడ్డ బ్యాటరీల దొంగ



యర్రగుంట్ల, అక్టోబర్ 22, (వుదయం ప్రతినిధి)కడప జిల్లా యర్రగుంట్లలో గత కొన్ని రోజులుగా వాహనాలకు సంబంధించిన బ్యాటరీలను దొంగలిస్తున్న దొంగను మంగళవారం రాత్రి స్థానికులు గుర్తించి పట్టుకున్నారు. యర్రగుంట్లలోని ప్రొద్దుటూరు రహదారిలో మంగళవారం రాత్రి నిలిచి ఉన్న వాహనాల దగ్గరికి వెళ్లి బ్యాటరీలను దొంగలిస్తున్న వ్యక్తిని గమనించి స్థానికులు పట్టుకొని యర్రగుంట్ల పోలీసులకు అప్పగించారు. గతకొన్ని రోజులుగా యర్రగుంట్లలో బ్యాటరీల దొంగతనానికి ఇతనే కారణమని పోలీసులు భావిస్తున్నారు.

## మైదుకూరు పట్టణ ప్రజలకు పోలీస్ వారి విజ్ఞప్తి

అర్బన్ సీఐ కె. రమణారెడ్డి



మైదుకూరు, అక్టోబర్ 22, (వుదయం ప్రతినిధి) గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పాత ఇళ్ళు, మట్టి మిద్దెలు కూలడానికి పడిపోవడానికి అవకాశమున్నందున అందువల్ల ఏమైనా జరగడానికి అవకాశం ఉన్నందున అలాంటి ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు అక్కడ ఖాళీ చేసి మీకు దగ్గరలోని సురక్షితమైన ప్రదేశంలో ఇళ్లలో ఉండాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ఇళ్ల దగ్గర కానీ, పొలాల దగ్గర కానీ తడి చేతులతో లేక తడి బట్టలతో కరెంటు ఆన్ చేయడం ప్రమాదకరం అని తెలియజేస్తూ ఎక్కడైనా వంకలు వాగులు దాటేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు.ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని విజ్ఞప్తి చేశారు. పోలీసుల సహాయం కొరకు 9121100618, 9121100619, 112, 100 నంబర్లకు కాల్ చేయగలరని ఒక ప్రకటనలో తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వం కు మచ్చలా పంచాయితీ కార్యదర్శుల పనితీరు

■ అందకారంలో పల్లెలు - వీధులు బురద మయం - వీధులలో రోడ్ల పై అలుముకున్న ముళ్ల పొదలు

■ పంచాయితీ నిధులు ఫుల్ - ప్రజల అత్యవసరాలు తీర్చడంలో నిల్




బ్రహ్మంగారిమఠం, అక్టోబర్ 22,(వుదయం ప్రతినిధి) బ్రహ్మంగారిమఠం మండలంలోని గ్రామాలలో సమస్యలు తిష్ట వేసి కూర్చున్నాయి. పట్టించుకోవలసిన పంచాయితీ కార్యదర్శులు కార్యాలయాలకే పరిమితం అవుతున్నారు.వార్డ్ నెంబర్ లు తమ పరిధిలో ఉన్న సమస్యలు చెప్పిన వినని అధికారులు. మూడు నెలలకు ఒక్కసారి వార్డ్ నెంబర్ ల సమావేశం నిర్వహించాల్సి ఉన్నా కొన్ని పంచాయితీలలో ఆ ఊసే లేదు అంటూ ఇక ప్రజా సమస్యలు ఎలా తీరుస్తారు అని అక్కడ ఉన్న ప్రజలు వాపోతున్నారు. ఇంత అద్వానంగా అధికారుల పనితీరు ఉంది అని ప్రజలు చర్చించికుంటున్నారు.పంచాయితీలలో నిధులు ఏమైవుతున్నాయి అని అక్కడ ఉన్న ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

వుదయం
గురువారం, అక్టోబర్ 23, 2025

# అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

- 23 నుంచి 25 వరకు భారీ నుండి అతి భారీ వర్షాలు
- మత్స్యకారులు వేటకు వెళ్లరాదు
- 24 గంటలు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- జిల్లా కలెక్టరేట్ కార్యాలయం కంట్రోలు రూం నెంబర్లు : 0861 2331261, 7995576699
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల




నెల్లూరు, ,అక్టోబర్ 22(వుదయం ప్రతినిధి): తుఫాను కారణంగా జిల్లాలో విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ నిరంతరం పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పేర్కొన్నారు. ఈనెల 23 నుంచి 25 వరకు భారీ నుండి అతి భారీ వర్షాల ప్రభావం అధికంగా ఉ ఒడనున్న నేపథ్యంలో అధికారులను, ప్రజలను అప్రమత్తం చేస్తూ, ప్రజలు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై బుధవారం జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు. వర్షాల కారణంగా ప్రాణ నష్టం, పశు నష్టం జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించాలని, టామ్ టామ్ లేదా మైకుల ద్వారా ప్రజలను అప్రమత్తం చేయాలని ఆర్డీవోలు, తహశీల్దార్లను ఆదేశించారు. అనుకోని అత్యవసర పరిస్థితులు ఏర్పడితే ముందు జాగ్రత్తగా అనువైన ఆశ్రయ కేంద్రాలను గుర్తించి తరలించాలన్నారు. అన్ని శాఖల అధికారులు ముఖ్యంగా మున్సిపల్, వైద్య, ఆరోగ్యం, విద్యుత్, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ , విపత్తు నిర్వహణ (అగ్నిమాపక) తదితర శాఖల అధికారులు, వారి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అలాగే అధికారులు అందరూ జిల్లా కేంద్రం / వారు పనిచేసే స్థానంలోనే అందుబాటులో ఉండాలన్నారు. వర్షాలు ఆగిపోయే వరకు సెలవులు మంజూరు చేయమన్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 24/7 పనిచేసే విధంగా కంట్రోల్ రూమును ఏర్పాటు చేసి అందులో షిఫ్ట్ సిస్టం లో పని చేసే విధంగా సిబ్బందిని నియమించామన్నారు. ప్రజల నుండి కంట్రోల్ రూమ్ కి కాల్స్ వచ్చిన వెంటనే తగు సహాయం అందించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఎక్కడైన వాటర్ లాగింగ్ ఉంటే వెంటనే ఆ నీటిని క్లియర్ చేయాలన్నారు. నిరంతర విద్యుత్తు సరఫరా ఉండాలన్నారు. చెరువులు, కాల్వలు, ప్రాజెక్టుల వద్ద సిబ్బందిని ఉంచి ఎప్పటికప్పుడు సమాచారాన్ని తనకు తెలియచేయాలన్నారు. కంట్రోల్ రూమ్ నెంబర్లు:

జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, నెల్లూరు కంట్రోల్ రూమ్ : 0861 2331261, 7995576699భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రజలకు చేసిన సూచనలు : భారీ వర్షాలు కురిసేటప్పుడు అత్యవసరమైతేనే ప్రజలు బయటికి రావాలి, నదులు, వంకలు పరివాహ ప్రాంతాలు, అన్ని లోతట్టు ప్రాంతాల్లో ని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. భారీవర్షాలతో పొంగిపొర్లే వాగులు, కాలువలు, రోడ్లు ,కల్వర్టులు, మ్యాన్ హెూల్స్ కు దూరంగా ఉండాలి, భారీవర్షం పడేప్పుడు బయట ఉన్నట్లయితే ఒరిగిన విద్యుత్ స్థంబాలు, తీగలు, చెట్లు, హెూర్డింగ్స్ క్రింద ఉండరాదు,వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉన్నందున పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు, పశు–గొర్రెల కాపరులు చెట్లు క్రింద, పోల్స్, టవర్స్ క్రింద ఉ ఒడరాదు,నదులు, వంకలు పరివాహ ప్రాంతాలు, అన్ని లోతట్టు ప్రాంతాల్లో ని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. భారీ వర్షాల వల్ల చెరువులు, కాలువలకు గండ్లు పడే అవకాశం ఉండొచ్చు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన ఇసుక బ్యాగ్స్ ను సిద్ధంగా ఉ ంచుకోవాలని అధికారులకు ఆదేశం. పూరి గుడిసెలు, పాత మిద్దెలు, మట్టితో కట్టిన ఇళ్ళల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే పైన తెలిపిన కంట్రోల్ రూమ్ నంబరుకు ఫోన్ చేయండి, వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదు, తడిసిన చేతులతో స్టార్టర్లు కానీ మోటార్లు కానీ ముట్టుకోరాదు, విద్యుత్ లైన్ కు తగులుతున్న చెట్లను ముట్టుకోరాదు, విద్యుత్ లైన్ కు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలియచేయవలెను, పార్కులలో గాని స్టేడియంలో గాని విద్యుత్ స్తంభాలు ముట్టుకోరాదు, ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డు లను తడి చేతులతో ముట్టుకోరాదు, బయట పెట్టిన లైట్లు నీటితో తడవకుండా చూసుకోవాలి, కరెంటు కు సంబంధించిన వస్తువులు తడి చేతులతో ముట్టుకోరాదు, చిన్న పిల్లలను కరెంటు వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాలి, ఉతికిన బట్టలు ఇనువ తీగలపై వేయకూడదు, గాలి,దుమారం,వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదు, ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ యొక్క స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టవలెను, ఉరుములు మెరుపులతో వర్షం పడేటప్పుడు డిష్ కనెక్షన్ తీసివేయవలెను, వర్షం పడుతున్నప్పుడు టీవీ,ఫ్రిడ్జ్ మరియు కంప్యూటర్ ల యొక్క స్విచ్ లను ఆఫ్ చేయవలెను, లేనిచో వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుంది, కరెంటు లైన్ క్రింద సెల్ ఫోన్ మాట్లాడకూడదు, ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైన డ్యామేజ్ అయినచో సంబంధించిన అధికారి ఎల్ ఎల్ ఎం, జేఎల్ఎం, ఏఎల్ఎం, లేదా ఏఈ దృష్టికి తీసుకు పోవాలని కలెక్టర్ పై సూచనలు చేశారు.

# మాస్టర్ ప్లాన్ ప్రకారం నర్రవాడ వెంగమాంబ ఆలయ అభివృద్ధి

- ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా గొప్ప క్షేత్రంగా ఆలయాన్ని తీర్చిదిద్దుతాం
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి





నెల్లూరు (నర్రవాడ), ,అక్టోబర్ 22(వుదయం ప్రతినిధి): నెల్లూరు జిల్లా లోనీ నర్రవాడ శ్రీ వెంగమాంబ పెరంటాళ్లు అమ్మవారి ఆలయాన్ని ఒక మాస్టర్ ప్లాన్ ప్రకారం ఆధాత్మికంగా, పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. బుధవారం దుత్తలూరు మండలం నర్రవాడలోని శ్రీ వెంగమాంబ అమ్మవారి ఆలయాన్ని స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలిసి మంత్రి ఆనం దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ పురాతన చరిత్ర గల నర్రవాడ వెంగమాంబ ఆలయ అభివృద్ధికి దాతలు, ప్రభుత్వ సహకారంతో కృషి చేస్తున్నామన్నారు. ఆలయ ప్రాంగణం, ఆలయ శాశ్వత కట్టడాలు, రాజగోపురాల ఏర్పాటు మొదల్కెన నిర్మాణాలకు దేవాదాయశాఖ ఇంజనీర్లు, స్తపథులు సుమారు 10 కోట్లతో అంచనాలను తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఆలయ పరిసరాల్లో రెవెన్యూ భూములను సర్వే చేయించి సర్వేమ్యాప్‌లను కూడా తయారు చేసి, ఆ మేరకు ఆలయ పరిసరాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి పెద్దపీట:రాష్ట్రంలో సీఎం చంద్రబాబునాయుడు సూచనల మేరకు ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు మంత్రి ఆనం పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5,523 ఆలయాలకు ధూపదీప నైవేద్యాల కోసం ప్రతి ఆలయానికి రూ. 10వేలు అందిస్తున్నట్లు చెప్పారు. కామన్‌గుడ్ ఫండ్ ద్వారా 1037 ఆలయాల పునర్నిర్మాణ పనులు మంజూరు కాగా 529 పనులు పూర్తయినట్లు చెప్పారు. మిగిలిన పనులను కూడా వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఇప్పటికే 826 కోట్లు పునర్నిర్మాణ పనులకు నిధులు మంజూరుచేసినట్లు మంత్రి చెప్పారు. టిటిడి శ్రీవాణి నిధులతో గ్రామాల్లో నూతన ఆలయాల నిర్మాణాలు చేపడుతున్నట్లు చెప్పారు. సనాతన ధర్మాన్ని కాపాడటానికి, హిందు మత పరిరక్షణకు, ఆధ్యాత్మికత, భగవంతుని ఆశీస్సులు ప్రతి కుటుంబానికి అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు మంత్రి ఆనం స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ఆర్‌జెసి ఆజాద్, అసిస్టెంట్ కమిషనర్ జనార్దన్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కోమరం భీమ్ 124 వ జయంతి




కర్నూలు ,అక్టోబర్ 22(వుదయం ప్రతినిధి): ఆదివాసీల ఆత్మగౌరవ పోరాట యోధుడు కొమరంభీమ్ అని యస్సీ యస్టీ బిసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. స్థానిక కర్నూలు జిల్లా కార్యాలయంలో కొమరంభీమ్ 124వ జయంతి కార్యక్రమమును మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం.రాజేశ్వరి పాల్గొని కొమరంభీమ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో జన్మించిన కొమరంభీమ్ ఆదివాసీల హక్కుల కోసం ఆత్మగౌరవం కోసం నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన అలుపెరుగని గిరిజన ఉద్యమ నాయకుడు కొమరంభీమ్ అని ఆమె అన్నారు.కొమరంభీమ్ ఆశయాలను ముందుకు తీసుకెళుతూ యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక పనిచేస్తుందని ఆమె తెలిపారు.

# నేడు 'డయల్ యువర్ కమిషనర్' కార్యక్రమం



కర్నూలు ,అక్టోబర్ 22(వుదయం ప్రతినిధి): కర్నూలు నగర పరిధిలో ప్రజల సమస్యలను నేరుగా విని పరిష్కరించేందుకు గురువారం 'డయల్ యువర్ కమిషనర్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 09:00 గంటల నుండి 10:00 గంటల వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, నగర ప్రజలు తమ కాలనీల్లో స్థానిక సమస్యలను ఫోన్ ద్వారా నేరుగా తెలియజేయవచ్చని సూచించారు. తాగునీటి సమస్యలు, వీధి దీపాల మరమ్మతులు, రహదారుల మరమ్మతులు, పారిశుధ్య సమస్యలు, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఫోన్ నెంబర్ 08518%–%221847 కు కాల్ చేసి తమ సమస్యలకు పరిష్కారం పొందవచ్చని, ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# ముఖ్యమంత్రి జిల్లాల్లో ఇచ్చిన హామీలపై చర్యలు తీసుకోండి

## థర్డ్ ఫేస్ రీ సర్వే త్వరగా పూర్తి చేయాలి
## సీసీఎల్ఏ జయలక్ష్మి




కర్నూలు ,అక్టోబర్ 22(వుదయం ప్రతినిధి): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలలో ఇల్లు లేని వారికి ఇంటి సౌకర్యం కల్పించడంపై ఇచ్చిన హామీల పై చర్యలు మరియు 3వ విడత రీ సర్వే ను త్వరగా పూర్తిచేసే చర్యలు తీసుకోవాల్సిందిగా సీసీఎల్ఏ జయలక్ష్మి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం ఉదయం విజయవాడ నుండి సీసీఎల్ఏ జయలక్ష్మి అన్ని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ మరియు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు జారీ చేశారు.

ఈ సందర్భంగా సిసిఎల్ఏ జయలక్ష్మి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన వల ప్రకారం ఇల్లులేని వారికి ఇంటి సౌకర్యం కల్పించే చర్యలు వెంటనే తీసుకోవాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ప్రస్తుతం జరుగుతున్న మూడో విడత రీ సర్వే పెండింగ్ పనులను ను త్వరగా పూర్తి చేయాలని , హౌసింగ్ ఫర్ ఆల్ కు సంబంధించి రివ్యూ చేసి కాలనీలకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్క రించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి మాట్లాడుతూ...ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లాకు వచ్చినప్పుడు ఇచ్చిన వాగ్దానాల పై చర్యలు తీసుకుంటున్నామని వాటిపై నివేదిక సమర్పిస్తామని కలెక్టర్ సీసీఎల్ఏ కి తెలియజేశారు. విజయవాడ నుండి అడిషనల్ సీసీఎల్ఏ వెంకట మురళి కూడా వీడియోకాన్ఫరన్స్ లో పాల్గొన్నారు.

కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ , డిఆర్ఓ వెంకటనారాయణమ్మ , హౌసింగ్ పీడీ చిరంజీవి , అగ్రికల్చర్ జెడి వరలక్ష్మి ,ఆర్డిఓ సందీప్ కుమార్ , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు నాగ ప్రసూన, సునీత బాయి, ఏడి సర్వే ముని కన్నన్ , తాహ సిల్దార్ శ్రీనాథ్ , సూపరింటెంట్ ప్రకాష్ బాబు మొదలగు వారు పాల్గొన్నారు.

# పింఛన్లు మంజూరు చేయండి



కర్నూలు ,అక్టోబర్ 22(వుదయం ప్రతినిధి): నగరంలోని 48వ వార్డులో కొత్తగా దరఖాస్తు చేసుకున్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లు మంజూరు చేయాలని రోజా మహిళా ఐక్య సంఘం అధ్యక్షురాలు మీసాల సుమలత కోరారు. ఈ మేరకు బుధవారం నగరపాలక కార్యాలయంలో మేనేజర్ యస్.చిన్నరాముడు చిన్నరాముడుకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీసమ్మ, లక్ష్మమ్మ, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నగర పాలక సంస్థ అధికారుల సేవలు ప్రశంసనీయం

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా





నెల్లూరు, ,అక్టోబర్ 22(వుదయం ప్రతినిధి): గత నాలుగు రోజులుగా భారీ వర్షాలు నెల్లూరు నగరాన్ని అతలాకుతలం చేస్తున్నప్పటికీ నగర పాలక సంస్థ అధికారులు అన్ని ముందస్తు చర్యలు తీసుకుని ఎటువంటి ఇబ్బందులు లేకుండా నగర ప్రజలకు సేవలు అందిస్తున్నారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా కొనియాడారు.

చిన్న వర్షానికే ఇబ్బందులు పడే నగర ప్రజలకు ఉపశమనం కలిగిస్తూ, నగర పాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ నందన్ ఆధ్వర్యంలో అధికారులు పగలు, రాత్రి లేకుండా కష్టపడి పని చేశారు. పది డివిజన్లలో సిబ్బందిని 3 షిఫ్ట్ లుగా విభజించి మురుగునీరు, పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చర్యలు చేపట్టారు. వర్షపు నీరు నిలిచే ప్రాంతాలైన అభిరామ్ హెూటల్ సెంటర్, వి ఆర్ సి సెంటర్, లీలామహల్ సెంటర్, లక్కీ షాపింగ్ మాల్ సెంటర్, సండే మార్కెట్ తదితర ప్రాంతాల్లో మురుగునీటి కాలువల శాశ్వత నిర్మాణాలను తాత్కాలికంగా తొలగించి డ్రైనేజి సిస్టం ను సరిచేశారు. దాంతో పడిన నీరు పడినట్లుగా కాలువలు ద్వారా వెళ్లాయి. అదేవిధంగా నగరంలోని ఆత్మకూరు బస్టాండ్, విజయమహల్ గేట్, రామలింగాపురం, మాగుంట లే అవుట్ ప్రాంతాల్లోని అండర్ పాస్ ల వద్ద బయటి ప్రాంతాల నీరు చేరకుండా డైవర్షన్ చర్యలు తీసుకున్నారు. దాంతో నగరంలోని తూర్పు, పశ్చిమ ప్రాంతాల ప్రజలు ఎటువంటి ఆటంకం లేకుండా తమ దైనిందిత కార్యకలాపాలు సాగించారు.

అదేవిధంగా నగరం లోని ప్రధాన కాలువల్లో సిల్ట్ తీసివేయడంతో వర్షపు నీరు సాఫీగా సాగింది. గతంలో చిన్నపాటి వర్షానికి ఇబ్బందులు పడే ప్రజలు ప్రస్తుత భారీ వర్షాలకు ఎటువంటి ఇబ్బందులు లేకపోవడం తో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ నందన్ సేవలను స్ఫూర్తి గా తీసుకుని అధికారులందరూ విపత్తు సమయంలో చొరవ తో పనిచేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.